# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,164 | పేజీలు -12 | సోమవారం - 13 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్

# అధికారం ఎవరికీ శాశ్వతం కాదు

- అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారు
- ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెర
- అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలకు అండగా ఉంటాం
- కాంగ్రెస్‌కు వత్తాసు పలికే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు



హైదరాబాద్: తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్... ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నప్పటికీ, అక్రమంగా చైర్మన్ పదవులను దక్కించుకోవాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు సాగలేదని అన్నారు. ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఫార్మా సిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అదే భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క, సీతక్క వంటి నేతలు పాదయాత్రలు చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అదనంగా మరో 16,000 ఎకరాలను సేకరించాలని చూడటం వెనుక రేవంత్ రెడ్డి సోదరులు,

## టీడీపీ కార్యాలయంలో శిక్షణ తరగతులు...

# క్రమం తప్పకుండా హాజరవుతున్న చంద్రబాబు

- చంద్రబాబు పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియకు శ్రీకారం
- గతంలో కంటే టీడీపీ ఓటు బ్యాంకు పెరగాలి,"
- కార్యకర్తల ఆర్థిక బలోపేతంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సీఎం తెలిపారు
- ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి
- 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' కార్యక్రమం చేపడతాం" అని హామీ



అమరావతి: ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, వారిలో నూతనోత్సాహం నింపుతున్నారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులకు ఆయన క్రమం తప్పకుండా హాజరవుతూ పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. అదే సమయంలో, పార్టీ శ్రేణులకు భవిష్యత్ కార్యాచరణపై స్పష్టత ఇస్తున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల ఆర్థిక స్వావలంబన కోసం 'ఈ3' (ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్) అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన ప్రకటించారు. పార్టీ సీనియర్ నేతల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణా శిబిరాల్లో చంద్రబాబు చాలా చురుగ్గా పాల్గొంటున్నారు. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కలిసి కాఫీ తాగుతూ, వారితో నేరుగా సంభాషిస్తున్నారు. ఈ సందర్భంగా రాజకీయ, పరిపాలన అంశాలపై తన సుదీర్ఘ అనుభవాన్ని పంచుకుంటున్నారు. గతానుభవాలు, ప్రస్తుత ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను వారికి వివరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరుపై కార్యకర్తల నుంచి నేరుగా ఫీడ్‌బ్యాక్ స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "క్లీన్ అండ్ గ్రీన్, క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్న మనం, క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం.

## 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...



ఢిల్లీ: ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారత్ ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడును ఎదుర్కొనేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని సమకూర్చుకోవడంపై అమిత ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల

## 200కు పైగా సీట్లు గెలుచుకుంటాం.. సీఎం స్టాలిన్



చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. అన్నాడీఎంకే ఎలాంటి సిద్ధాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారిందని అన్నారు. తమ ఐదేళ్ల ద్రవిడియన్ తరహా పాలనలో లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని,

## పశ్చిమ బెంగాల్‌లో వచ్చే మార్పు ఇదే: ప్రధాని మోదీ



- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు
- పశ్చిమ బెంగాల్‌లో మార్పును తీసుకురావడంలో విఫలమైంది

2

## భోగాపురం పోర్టుకు ముహూర్తం ఫిక్స్..



అమరావతి: ఉత్తరాంధ్రలోని భోగాపురం విమానాశ్రయ నిర్మాణం దాదాపు పూర్తి కావొచ్చింది. ఇంకా కేవలం రెండు శాతమే పనులు మిగిలి ఉండటంతో ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. పెండింగ్ పనులు మరో నెల రోజుల్లో పూర్తి చేసి జులైలో ప్రధాని మోదీ చేతుల మీదుగా విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు ప్రకటించారు. జూలై 5న ప్రధాని పర్యటన ఉంటుందని, ఆ రోజే భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభిస్తారని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయ నిర్మాణం కొలిక్కి రావడంతో ప్రారంభోత్సవంపై ప్రభుత్వం సన్నాహాలు మొదలుపెట్టింది.

## 'తెలంగాణలో రేవంత్ పని అయిపోయింది'



రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీపై సమరశంఖం పూరిస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు

తెలంగాణలో తదుపరి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేని జీవన్‌రెడ్డి ధీమా

' తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలమైంది.

ఈనెల ఏప్రిల్ 20వ తేదీన కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకుంటా.

జగిత్యాల: సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డిలపై కాంగ్రెస్ మాజీ నేత జీవన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఇక రేవంత్ పని అయిపోయిందంటూ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణలో తదుపరి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేని

# బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత

- బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె,
- గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించింది
- కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్
- ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చా



2

హైదరాబాద్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల స్ఫూర్తితో చట్టసభల్లో బీసీ మహిళలకు ఉప కోటా సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పూలే జయంతి వేడుకల సందర్భంగా

## అమరావతి ఖర్చు అసలు లెక్క ఇదీ..!!



### మాజీ సీఎం జగన్ తీసుకొచ్చిన మావీగన్ ప్రతిపాదన పైన రాజకీయంగా విమర్శలు

### రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్ట్‌పై వైసీపీ తప్పుడు ప్రచారం

### మే నెలాఖరు నాటికి 90 శాతం ప్రభుత్వ భవనాలు సిద్ధమవుతాయని వెల్లడి

అమరావతి: అమరావతి కేంద్రంగా కీలక చర్చ సాగుతోంది. అమరావతికి చట్ట బద్దత కల్పిస్తూ పార్లమెంట్ లో ఆమోదించారు. దీంతో, అమరావతి కేంద్రంగా నిర్మాణాలు.. పెట్టబడులు వేగం పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్ తీసుకొచ్చిన మావీగన్ ప్రతిపాదన పైన రాజకీయంగా విమర్శలు వస్తున్నాయి. అమరావతి ఖర్చు పైనా కొత్త చర్చ మొదలైంది. దీంతో, మంత్రి నారాయణ అమరావతిలో చేస్తున్న ఖర్చు గురించి స్పష్టత ఇచ్చారు. అమరావతిలో నిర్మాణాలు.. ఖర్చు గురించి మంత్రి నారాయణ కీలక అంశాలను ప్రస్తావించారు. రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్ట్‌పై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అమరావతిలో పనులు వేగంతో మూడు షిఫ్టుల్లో జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, అధికారుల భవనాలు మే నెలాఖరుకు పూర్తవుతాయని చెప్పారు. మే నెలాఖరు నాటికి 90 శాతం ప్రభుత్వ భవనాలు సిద్ధమవుతాయని వెల్లడించారు.

## మీడియా రంగంలోకి విజయసాయిరెడ్డి..



అమరావతి: రాజకీయ రణక్షేత్రంలో పదునైన వ్యూహాలతో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేసిన చాణక్యుడు.. ఇప్పుడు తన రూటు మార్చారు. మైకు పట్టుకుని విమర్శలు చేయడం కాదు... ఏకంగా మైకులనే శాసించే మీడియా సామ్రాజ్యాన్ని నిర్మించేందుకు విజయసాయిరెడ్డి సిద్ధమయ్యారు. 'నమస్కారం... వార్తలు చదువుతోంది మీ విజయసాయిరెడ్డి' అని ఆయన నేరుగా అనకపోయినా.. తెలుగు మీడియా తెరపై సరికొత్త సంచలనానికి ఆయన తెరలేపారు.

## 'దీదీ'కి మైండ్ బ్లాంక్.. బెంగాల్ బరిలో బీజేపీ బ్రహ్మాస్త్రం



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమరంలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచార హోరును మరింతగా పెంచింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా విడుదల చేసిన 'సంకల్ప్ పత్ర' (మేనిఫెస్టో)ను తృణమూల్ కాంగ్రెస్ ఓటు బ్యాంకుకు గండికొట్టేలా రూపొందించారు. ముఖ్యంగా మహిళలు, యువతను ఆకర్షించడంతో పాటు, బెంగాలీ సంస్కృతిని కాపాడేలా బీజేపీ చేసిన హామీలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా

## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ: జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు

2



## 'దీదీ'కి మైండ్ బ్లాంక్.. బెంగాల్ బరిలో బీజేపీ బ్రహ్మాస్త్రం

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా మహిళలు, యువతను ఆకర్షించడంతో పాటు, బెంగాలీ సంస్కృతిని కాపాడేలా బీజేపీ చేసిన హామీలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారాయి. బీజేపీ మేనిఫెస్టోలోని ఐదు ప్రధాన అంశాలు ఇవే..

చొరబాట్లపై ఉక్కుపాదం

అక్రమ చొరబాట్లను ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేసిన బీజేపీ.. చొరబాటుదారులను గుర్తించి, దేశం నుంచి పంపించే (డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్) విధానాన్ని అమలు చేస్తామని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)ని తీసుకువస్తామని, అలాగే లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్‌లను అరికట్టేందుకు కఠిన చట్టాలు రూపొందిస్తామని హామీ ఇచ్చింది.

మహిళలకు పెద్ద పీట

మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు భారీ నజరానాలు ప్రకటించింది. టీఎంసీ ప్రభుత్వం ఇస్తున్న 'లక్ష్మీర్ భండార్' సాయం కంటే దాదాపు రెట్టింపుగా ప్రతి మహిళకు నెలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగాలు, పోలీసు శాఖలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు, 75 లక్షల మందిని 'లఖ్‌పతి దీదీ'లుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేసింది.

యువతకు ఉపాధి

నిరుద్యోగ సమస్యపై ప్రధానంగా ఫోకస్ పెట్టిన కమలనాథులు.. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 భృతి ఇస్తామని ప్రకటించారు. రాబోయే ఐదేళ్లలో కోటి కొత్త ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు 5 లక్షల మంది యువతకు చెరో రూ.10 లక్షల ఆర్థిక సాయం (సగం గ్రాంట్, సగం వడ్డీ లేని రుణం) అందించనున్నామని తెలిపారు.

బెంగాలీ సంస్కృతి పరిరక్షణ

తమను బయటి వ్యక్తులుగా ముద్రవేస్తున్న టీఎంసీ వాదనను తిప్పికొడుతూ.. బెంగాలీ ఆత్మగౌరవాన్ని కాపాడతామని బీజేపీ స్పష్టం చేసింది. ఇందులో భాగంగా వందేమాతరం మ్యూజియం, ఠాగూర్ కల్చరల్ సెంటర్ల ఏర్పాటుతో పాటు అన్ని శక్తిపీఠాలను కలుపుతూ ప్రత్యేక సర్క్యూట్ అభివృద్ధి చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొంది.

మౌలిక సదుపాయాల అభివృద్ధి

రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ.. తాజ్‌పూర్, కుల్పిలో ఆధునిక డీప్-సీ పోర్టులను నిర్మిస్తామని బీజేపీ తెలిపింది. సుందర్‌బన్స్ నుండి డార్జిలింగ్ వరకు నేరుగా జాతీయ రహదారితో పాటు, ఉత్తర బెంగాల్‌లో నాలుగు కొత్త నగరాల నిర్మాణాన్ని తమ 'సంకల్ప్ పత్ర'లో ప్రముఖంగా పొందుపరిచింది.

## 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...

మొదటి పేజి తరువాయి

ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని సమకూర్చుకోవడంపై అమిత ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం. భారత్... ఆగ్నేయాసియాను బ్రహ్మోస్ క్షిపణికి కీలక మార్కెట్‌గా పరిగణిస్తోంది. శబ్దం కంటే వేగంగా (మాక్ 2.8 నుంచి 3 మధ్య వేగంతో) ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇది నిరూపితమైంది. సుమారు 400 కిలోమీటర్ల పరిధి కలిగిన బ్రహ్మోస్‌ను భూమి, సముద్రం, గాలి, జలాంతర్గాముల వివిధ ఉపరితలాల నుంచి ప్రయోగించవచ్చు. ఈ ప్రత్యేకతల కారణంగా, చైనా నౌకాదళ దూకుడును నిలువరించేందుకు ఇది సరైన ఆయుధమని ఆగ్నేయాసియా దేశాలు భావిస్తున్నాయి. ఈ మేరకు 'ఇండియా నరేటివ్' తన కథనంలో వివరాలను వెల్లడించింది. ఇండియా నరేటివ్ నివేదిక ప్రకారం, దక్షిణ చైనా సముద్ర తీర దేశాలైన వియత్నాం, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా వంటివి తమ నిరోధక సామర్థ్యాలను పెంచుకోవడంపై దృష్టి సారించాయి. చైనా ఇప్పటికే శక్తివంతమైన వ్యవస్థలను అభివృద్ధి చేయగా, బ్రహ్మోస్ వంటి క్షిపణులతో చిన్న దేశాలు కూడా అదే తరహా వ్యూహాన్ని అనుసరించి తమ సముద్ర జలాలను కాపాడుకోగలవని నివేదిక పేర్కొంది. ఇదే సమయంలో, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా తన క్షిపణి, నౌకాదళ వనరులను ఇండో-పసిఫిక్ నుంచి తరలిస్తోంది. దీంతో చైనా దూకుడును ఎదుర్కోవడంలో అమెరికా ఇచ్చే భద్రతా హామీలపై ఆగ్నేయాసియా దేశాల్లో అపనమ్మకం పెరుగుతోంది. అమెరికా 2025 జాతీయ భద్రతా వ్యూహంలో కూడా ఈ ప్రాంతానికి ప్రాధాన్యత తగ్గించడం వారి ఆందోళనలను మరింత పెంచింది. ఈ నేపథ్యంలో, తమ సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో భాగస్వామ్యాలను విస్తరించుకుంటున్నాయి. భారత్ ఇప్పటికే 2024లో ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను అందించింది. ఇప్పుడు ఇండోనేషియాతో ఒప్పందం కుదుర్చుకుంది. వియత్నాంతో దాదాపు 700 మిలియన్ డాలర్ల ఒప్పందానికి కూడా చేరువలో ఉంది. ఈ పరిణామాలు కేవలం ఆయుధ విక్రయాలుగానే కాకుండా, విస్తృత ఇండో-పసిఫిక్ భూ-వ్యూహాత్మక క్షేత్రంలో భారత్ పోషిస్తున్న కీలక పాత్రకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## 200కు పైగా సీట్లు గెలుచుకుంటాం.. సీఎం స్టాలిన్

మొదటి పేజి తరువాయి

ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. అన్నాడీఎంకే ఎలాంటి సిద్ధాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారిందని అన్నారు. తమ ఐదేళ్ల ద్రవిడియన్ తరహా పాలనలో లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని, కలైంజ్ఞర్ మహిళా సాధికారతా పథకం కింద నెలకు రూ.1000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పాఠశాల పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, రెండు లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'ప్రజలకు మా పార్టీ పట్ల అపారమైన ప్రేమ, నమ్మకం ఉన్నాయి. 'సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయెన్స్' 200కు పైగా సీట్లలో గెలిచి ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని స్టాలిన్ తెలిపారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకాల వ్యవహారంలో ఈసారి సంక్షోభం మొదలైందా అడిగినప్పుడు, సీట్ల కేటాయింపు విషయంలో అలాంటిది ఏమీ లేదని, అయితే చర్చలు సుహృద్భావ వాతావరణంలో ముగిసాయని చెప్పారు. కూటమిలోని నేతలు, కార్యకర్తలు సమష్టిగా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని చెప్పారు. 2019 నుంచి తమ కూటమి మరింత బలపడిందని, మరిన్ని పార్టీలు వచ్చి చేరాయని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పుదుచ్చేరిలోనూ తమ కూటమి గెలుపు సాధిస్తుందని చెప్పారు. ఏప్రిల్ 9న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది.

పవర్ సెంటర్ వ్యాఖ్యలపై..

ముఖ్యమంత్రి కుటుంబం పవర్ సెంటర్‌లా వ్యవహరిస్తోందంటూ అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళనిస్వామి ఆరోపణలను స్టాలిన్ కొట్టిపారేశారు. పళనిస్వామి కట్టుకథలు చెప్పడానికి తాను స్పందించాల్సిన పనిలేదని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలపై పళనిస్వామి చేస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, పొల్లాచ్చి లైంగిక దాడుల ఘటన పళనిస్వామి సారథ్యంలోని అన్నాడీఎంకే అవకతవకల పాలనకు ఒక నిదర్శనమని, అప్పటి మహిళా ఐపీఎస్‌పై కూడా లైంగిక వేధింపులు జరిగాయని చెప్పారు. మహిళల భద్రతపై కానీ, శాంతిభద్రతలపై కానీ పళనిస్వామికి మాట్లాడే అర్హత ఎక్కడిది ప్రశ్నించారు. తమిళనాడును గుట్కా గడ్డగా ఆయన మార్చారని, తాము అధికారంలోకి వచ్చాక కఠిన చర్యలు తీసుకుని గుట్కా సహా మాదకద్రవ్యాలను తుడిచిపెట్టామని, కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఉద్యోగాలు చేసే మహిళల భద్రతకు హాస్టళ్ల ఏర్పాటు చేశామని, మహిళలపై నేరాలకు కఠిన చర్యలు అమలయ్యేలా సంబంధిత చట్టాల్లో మార్పులు చేశామని స్టాలిన్ చెప్పారు. తమిళనాడుకు వర్కింగ్ ఉమెన్స్ ఎక్కువని, వారి భద్రతకు తాము భరోసా ఉన్నామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో దేశంలోనే తమిళనాడు నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు.

## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

### జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు

హైదరాబాద్: జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు ఈరోజు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజ్ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పోలిస్తే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డుపై ఈ ప్రమాదం జరిగింది. అతివేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోవడంతో, ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పాతబస్తీకి చెందిన అబ్దుల్ సోహెల్ (20) షేక్ సాహిల్ (17)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్లుగా పనిచేస్తున్నట్లు సమాచారం. పని నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో వచ్చే మార్పు ఇదే: ప్రధాని మోదీ

ముర్షిదాబాద్: పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. అధికార టీఎంసీ కూడా వామపక్ష పాలనా విధానాన్ని అనుకరించిందని, పశ్చిమ బెంగాల్‌లో మార్పును తీసుకురావడంలో విఫలమైందని చెప్పారు. ముర్షిదాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీని ప్రజలు అదే విధంగా ఓడిస్తారని అన్నారు. "స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత.. బెంగాల్‌ను సవాలు చేసిన ప్రతి ఒక్కొక్కరి అహంకారం ఛిద్రమైపోతూ వచ్చింది. మొదట బ్రిటిష్, తరువాత కాంగ్రెస్, చివరికి వామపక్షాలు తమ అహంకారంతో కుప్పకూలిపోయాయి. ఇప్పుడు బెంగాల్ ప్రజలు టీఎంసీ అహంకారాన్ని ఛిద్రం చేస్తారు" అని ప్రధాని చెప్పారు. ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన టీఎంసీ వాగ్దానాలను నెరవేర్చలేకపోయిందని చెప్పారు. అవినీతి వ్యవస్థలను టీఎంసీ ప్రోత్సహించిందని మోదీ ఆరోపించారు. గతంలో ఉన్న ప్రభుత్వాలకు సంబంధించిన వర్గాలు ప్రస్తుత ప్రభుత్వంలో కొనసాగుతున్నాయని అన్నారు. "వామపక్షాలకు చెందిన గూండాలు, సిండికేట్లు అన్నీ తృణమూల్‌లోకి మారాయి. ఆయుధాలు, మాదక ద్రవ్యాలు, పశువుల అక్రమ రవాణా నుంచి కమిషన్ల వరకు అన్నింటిని ఇప్పుడు టీఎంసీ నియంత్రిస్తోంది" అని అన్నారు. దేశ భద్రత తమకు అత్యంత ముఖ్యమైనదని మోదీ చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో యూసీసీ అమలు చేసి, బుజ్జగింపు రాజకీయాలకు ముగింపు పలుకుతామని అన్నారు. టీఎంసీ జంగిల్ రాజ్, సిండికేట్ రాజ్‌కు ముగింపు పలకడమే బీజేపీ లక్ష్యమని తెలిపారు. ఈ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో పరిస్థితి మారుతుందని చెప్పారు. కాగా, ఏప్రిల్ 23, 29 తేదీల్లో పశ్చిమ బెంగాల్‌లో పోలింగ్ జరగనుంది. ఫలితాలు మే 4న ప్రకటిస్తారు.

## టీడీపీ కార్యాలయంలో శిక్షణా తరగతులు...

## క్రమం తప్పకుండా హాజరవుతున్న చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా ప్రతి కార్యకర్త పనిచేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేస్తూ, పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి. గతంలో కంటే టీడీపీ ఓటు బ్యాంకు పెరగాలి," అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. కార్యకర్తల ఆర్థిక బలోపేతంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సీఎం తెలిపారు. "పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఈ3 ప్రోగ్రాం తీసుకొస్తాం. నీతి, నిజాయతీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' కార్యక్రమం చేపడతాం" అని హామీ ఇచ్చారు. "నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచించానో, టీడీపీ కుటుంబం కోసం కూడా అదే విధంగా ఆలోచిస్తున్నాను" అని ఆయన పేర్కొనడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రత్యర్థి పార్టీల తీరును సమర్థంగా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు.

## అమరావతి ఖర్చు అసలు లెక్క ఇదీ..!!

మొదటి పేజి తరువాయి

ట్రంక్ రోడ్లు, లేఅవుట్ పనులు 2027 నాటికి పూర్తి అవుతాయని, ఐకానిక్ టవర్లు సహా ప్రధాన నిర్మాణాలు 2028 ఆగస్టు నాటికి సిద్ధం చేస్తామని మంత్రి వెల్లడించారు. మూడు సంవత్సరాల్లో అమరావతి ఫస్ట్ ఫేజ్ పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. రాజధాని సెల్ఫ్ సస్టైనబుల్ సిటీ కాదన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమన్నారు. 2014లోనే ల్యాండ్ పూలింగ్ ద్వారా స్పష్టమైన ప్రణాళిక రూపొందించామని చెప్పారు.

తొలి విడత నిర్మాణలు వచ్చే ఏడాదికి పూర్తి

కాగా, భవిష్యత్తులో భూముల విలువ పెరుగుదల దృష్ట్యా 5 వేల ఎకరాలు రిజర్వ్ చేసినట్లు తెలిపారు. ఆ భూముల విలువతో తీసుకున్న రుణాలు చెల్లించే విధంగా ప్లాన్ చేశామని వివరించారు. రాజధాని ఖర్చులపై తప్పుదారి పట్టించే ప్రచారం జరుగుతోందని.. స్క్వేర్ ఫీట్ ధరలను వక్రీకరిస్తున్నారని మంత్రి ఆరోపించారు. హైదరాబాద్ సెక్రటేరియట్‌లో స్క్వేర్ ఫీట్‌కు రూ.12 వేలు, ఢిల్లీ సెంట్రల్ విస్టాలో రూ.16 వేలు ఖర్చు అయ్యిందని మంత్రి తెలిపారు. వాటితో పోల్చితే అమరావతి ఖర్చులు సమంజసమేనని స్పష్టం చేశారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆరోపణలను హైకోర్టు ఇప్పటికే కొట్టేసిందని మంత్రి గుర్తు చేశారు. ప్రణాళికలకు అనుగుణంగానే పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ చెప్పుకొచ్చారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు సాఫీగా సాగుతోందని చెప్పారు. ల్యాండ్ అక్విజిషన్ ప్రక్రియ ఈ నెలలో పూర్తవుతుందని.. దీంతో ప్రాజెక్టులకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని చెప్పారు.

## భోగాపురం పోర్టుకు ముహూర్తం ఫిక్స్..

విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేసే కార్యక్రమానికి రావాలంటూ ప్రధాని మోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం విమానాశ్రయ నిర్మాణం పూర్తయిందని కేవలం చిన్నచిన్న తుది మెరుగులు దిద్దాల్సిన పనులు మాత్రమే ఉన్నట్లు చెబుతున్నారు. మరోవైపు విమానాశ్రయానికి జాతీయ రహదారి, బీచ్ రోడ్డుకు కలిపే లింకు రోడ్ల పనులు వేగంగా పూర్తి చేస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే రాష్ట్రంలోనే అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చినట్లు అవుతుందని అంటున్నారు. రాష్ట్ర ఆర్థిక రంగానికి ఛోదక శక్తిలా మారిన విశాఖ నగరం మరింత అభివృద్ధి చెందేలా ఈ విమానాశ్రయం ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అదేవిధంగా విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు కూడా మారనున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు. విమానాశ్రయంలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించినట్లు ప్రభుత్వం చెబుతోంది. దాదాపు 3.8 కి.మీ. రన్ వే నిర్మించారు. ఇది దేశంలోనే అతిపెద్ద రన్ వేగా చెబుతున్నారు అదేవిధంగా 40 చెక్ ఇన్ కౌంటర్లు, 26 ఇమ్మిగ్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. 18 విమానాలను నిలిపే సామర్థ్యంతో ఏప్రాన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర విభజన హామీల్లో ఒకటైన విమానాశ్రయం నిర్మాణం పూర్తికావడం విశేషంగా చెబుతున్నారు. రాష్ట్ర విభజన అనంతరం 2019 ఫిబ్రవరి 14న ముఖ్యమంత్రి చంద్రబాబు తొలిసారిగా పునాది రాయి వేశారు. సుమారు 2,700 ఎకరాల్లో దీనిని నిర్మించాలని అప్పట్లో ప్రణాళిక రూపొందించారు. అయితే అప్పటికే ఎన్నికల సమయం దగ్గరపడటంతో పనులు ముందుకు చేయలేకపోయారు. ఆ తర్వాత కొలువుదీరిన వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సైతం కొన్ని మార్పులతో భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి సిద్ధమయ్యారు. న్యాయపరమైన చిక్కులు, భూసేకరణ సమస్యలు పరిష్కారం అయిన తర్వాత 2023 మే 3న అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జీఎంఆర్ (+వీ=) గ్రూపుతో కలిసి అధికారికంగా పనులకు శ్రీకారం చుట్టారు. ఇలా రెండుసార్లు శంకుస్థాపనలు జరిగిన భోగాపురం విమానాశ్రయం పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరుగులు పెట్టించారు. ఉత్తరాంధ్రకే చెందిన శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌరవిమానయాన మంత్రిగా ఉండటంతో ప్రతివారం పనులు సమీక్షించి విమానాశ్రయం నిర్మాణంలో జాప్యం లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో కేవలం 21 నెలల కాలంలో పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధమైనట్లు ప్రభుత్వ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి.

## మీడియా రంగంలోకి విజయసాయిరెడ్డి..

అమరావతి: రాజకీయ రణక్షేత్రంలో పదునైన వ్యూహాలతో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేసిన చాణక్యుడు.. ఇప్పుడు తన రూటు మార్చారు. మైకు పట్టుకుని విమర్శలు చేయడం కాదు... ఏకంగా మైకులనే శాసించే మీడియా సామ్రాజ్యాన్ని నిర్మించేందుకు విజయసాయిరెడ్డి సిద్ధమయ్యారు. 'నమస్కారం... వార్తలు చదువుతోంది మీ విజయసాయిరెడ్డి' అని ఆయన నేరుగా అనకపోయినా.. తెలుగు మీడియా తెరపై సరికొత్త సంచలనానికి ఆయన తెరలేపారు. రాజకీయాలకు 'గుడ్ బై' చెప్పిన ఈ మాజీ రాజ్యసభ సభ్యుడు, ఇప్పుడు కలం పట్టి సత్తా చాటుతారా? లేక తన మీడియా సంస్థతో రాజకీయ సమీకరణాలను తిరగరాస్తారా? ఇప్పుడున్న కాంపిటీషన్ ను తట్టుకొని నిలబడుతారా? మీడియాను నిలబెడుతాడా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.. ఇప్పుడు ఇదే ఇరు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది! వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ కీలక నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు వి. విజయసాయిరెడ్డి తన జీవితంలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నారు. రాజకీయాలకు అధికారికంగా స్వస్తి పలికిన అనంతరం.. ఆయన ఇప్పుడు మీడియా రంగంపై దృష్టి సారించడం తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనంగా మారింది. తాను త్వరలోనే ఒక అత్యాధునిక డిజిటల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించనున్నట్లు.. అది క్రమంగా పూర్తిస్థాయి శాటిలైట్ న్యూస్ ఛానల్‌గా రూపాంతరం చెందుతుందని ఆయన అధికారికంగా ప్రకటించారు. విజయసాయిరెడ్డి తన మీడియా ప్రస్థానాన్ని వ్యూహాత్మకంగా ప్లాన్ చేసినట్లు కనిపిస్తోంది. నేటి కాలంలో డిజిటల్ మీడియా ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో తొలుత డిజిటల్ వేదికగా వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఈ ప్లాట్‌ఫామ్ స్థిరపడిన తర్వాత దాన్ని విస్తరించి ఒక సమగ్రమైన తెలుగు శాటిలైట్ న్యూస్ ఛానల్‌ను తీసుకురావడమే తన అంతిమ లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఈ సంస్థ కేవలం తెలుగుకే పరిమితం కాకుండా తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మూడు భాషల్లోనూ వార్తలను అందిస్తూ జాతీయ స్థాయి ప్రమాణాలను పాటించబోతోంది. సాధారణంగా రాజకీయ నాయకులు స్థాపించే మీడియా సంస్థలు ఏదో ఒక పార్టీకి కొమ్ముకాస్తాయనే విమర్శ ఉంటుంది. అయితే విజయసాయిరెడ్డి దీనిపై స్పష్టతనిచ్చారు. తన మీడియా సంస్థ ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా ఉండదని ఆయన స్పష్టం చేశారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు , సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే ఈ ఛానల్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. వాస్తవాలను వక్రీకరించకుండా సమతుల్యమైన వాస్తవాధారిత జర్నలిజాన్ని ప్రోత్సహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వాస్తవానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉన్నప్పుడే విజయసాయిరెడ్డి మీడియా రంగంపై ఆసక్తి చూపేవారు. అప్పట్లో కొన్ని ప్రధాన స్రవంతి మీడియా సంస్థల వైఖరిని తప్పుబడుతూ తానే స్వయంగా ఒక మీడియాను స్థాపించి చూపిస్తానని సవాల్ చేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే రాజకీయ బాధ్యతల వల్ల అప్పట్లో అది సాధ్యపడలేదు. ఇప్పుడు రాజకీయాల నుంచి తప్పుకున్నాక తన పాత ఆలోచనకు కార్యరూపం ఇచ్చేందుకు ఆయన రంగం సిద్ధం చేసుకున్నారు. "మీడియా రంగం నిర్వహణ చాలా క్లిష్టమైనది.. కానీ ప్రజా సమస్యలను వినిపించే బలమైన వేదిక అవసరమని నేను నమ్ముతున్నాను." అని విజయసాయిరెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం తెలుగు మీడియా రంగంలో విపరీతమైన పోటీ ఉంది. ఇప్పటికే అనేక స్థిరపడిన ఛానళ్లు ఉండగా కొత్తగా వచ్చి తన ముద్ర వేయడం విజయసాయిరెడ్డికి ఒక పెద్ద సవాలు... అంత ఈజీ కూడా కాదు.. భారీ పెట్టుబడులతో పాటు విశ్వసనీయత కలిగిన జర్నలిస్టులను ఎంచుకోవడం అత్యవసరం. ఇప్పటికే సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో సంప్రదింపులు జరుగుతున్నట్లు సమాచారం. రాజకీయ నేపథ్యం ఉన్న వ్యక్తిగా వార్తల్లో నిష్పక్షపాతాన్ని ఎలా కాపాడతారనేది ప్రేక్షకులు గమనించే అంశం. రాజకీయ చాణక్యుడిగా పేరున్న విజయసాయిరెడ్డి మీడియా రంగంలో తన 'సెకండ్ ఇన్నింగ్స్'ను ఎలా నడిపిస్తారో వేచి చూడాలి. ఈ సరికొత్త ప్రయోగం విజయవంతమైతే తెలుగు మీడియా ముఖచిత్రంలో మరో కీలక మార్పు చోటుచేసుకునే అవకాశం ఉంది.

## 'తెలంగాణలో రేవంత్ పని అయిపోయింది'

మొదటి పేజి తరువాయి

ఇక తాను పీసీసీ ప్రెసిడెంట్ కాకుండా అడ్డుకున్నది జానారెడ్డినే అంటూ మండిపడ్డారు. జగిత్యాల నుంచి మీడియా మాట్లాడిన జీవన్‌రెడ్డి.. ' తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలమైంది. ప్రస్తుతం ఏపీ సీఎంగా ఉన్న చంద్రబాబు.. తెలంగాణ రాష్ట్రానికి షాడో సీఎంగా వ్యవహరిస్తున్నారు.

తెలంగాణ షాడో సీఎం చంద్రబాబు..

కాంగ్రెస్‌లో చేరేటప్పుడు టీడీపీ ఎమ్మెల్సీగా ఉన్న రేవంత్ శాసనమండలి చైర్మన్‌కు రాజీనామా లేఖ పంపకుండా చంద్రబాబుకు పంపినప్పుడే ఆయన విధేయత అర్థమైంది. ఇప్పుడున్నది ఒర్జినల్ కాంగ్రెస్ కాదు. దానికి ప్రధాన కారకుడు సీఎం రేవంత్. మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఏడు శాసనసభ స్థానాల్లో ఎక్కడా గెలిపించుకోలేని రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారు. ముఖ్యమంత్రి అయినాక కూడా మహబూబ్ నగర్ లో వంశీచంద్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకోలేని అసమర్థ నాయకుడు రేవంత్. నేను పార్టీ నుంచి వెళ్లిపోవడానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ని ఓ టూల్‌గా వాడారు. నేను పీసీసీ ప్రెసిడెంట్ కాకుండా అడ్డుకున్నది జానారెడ్డి. ఉప ఎన్నిక నేపథ్యాన్ని ముందుపెట్టి జానారెడ్డి నన్ను అడ్డుకున్న కుట్రదారులు. కేసీఆర్ దగ్గరకు వెళ్లితే ఏమవుతుందో తెలుసానని చాలామంది మాట్లాడుతున్నారు. కడియం శ్రీహరిని డిప్యూటీ సీఎం చేశాడు, తుమ్మలను ఎమ్మెల్సీ చేసి మంత్రిని చేశాడు, కేకేను సెక్రటరీ జనరల్ చేశాడు, ఆయన కూతురికి మేయర్ ఇచ్చాడు. ఇంకేం కావాలి..?, ప్రజల్లో బీఆర్ఎస్ రావాలనే చర్చ ఉధృతంగా జరుగుతోంది

కేసీఆర్ తో దోస్తీ...రేవంత్ తో కటీఫ్.. పొలిటికల్ ఫ్యూచర్‌పై క్లారిటీ..

కాంగ్రెస్‌పై సమరశంఖం పూరిస్తా..

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీపై సమరశంఖం పూరిస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. జీవన్ రెడ్డి ఎవరో సంధించే అస్త్రం కాదు.. జీవన్ రెడ్డే అస్త్రాలు సంధించే నాయకుడన్నారు. ఈనెల ఏప్రిల్ 20వ తేదీన కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకుంటా. భారీ బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడుతారు' అని పేర్కొన్నారు. చిన్నారెడ్డికి టిక్కెట్ ఇస్తానని మొండిచేయి చూపించారని. రాజ్యసభ ఇస్తానని చెప్పి రేవంత్ అనుచరుడికి కట్టబెట్టారన్నారు. ఇవన్నీ కాంగ్రెస్ దృష్టికి తీసుకెళ్లానని, లేఖలు రాశానన్నారు. కాంగ్రెస్ వైఖరితో తీవ్రంగా కలత చెందే రాజీనామా చేశానన్నారు.

## రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

అనుచరుల ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని విమర్శించారు. ఉన్న సిటీలో దోమల నివారణ కూడా చేయలేని ప్రభుత్వం, ఫ్యూచరే లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇక నిషేధిత భూముల జాబితాను అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున సెటిల్మెంట్లు జరుగుతున్నాయని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 16 లక్షల ఎకరాలుగా ఉన్న నిషేధిత భూముల సంఖ్యను ఏకంగా కోటి ఎకరాలకు పెంచి, భూ యజమానులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేస్తూ భూ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరాయని, హోటళ్లు, బార్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలకు అండగా ఉంటామని, నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్‌కు వత్తాసు పలికే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## బీసీ మహిళల ఉప కోటా కోసం

## ఢిల్లీని గడగడలాడిస్తాం: కల్వకుంట్ల కవిత

మొదటి పేజి తరువాయి

బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వకపోవడం అంటే పాలకులకు ఆ వర్గాల పట్ల గౌరవం లేదని అర్థమని, కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు. పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చా సమయంలో తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు. కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పూలే విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తే... ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పి, ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కూడా కవిత ఈ సందర్భంగా గళమెత్తారు. వారి క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనల్లో తమ నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారిపై ప్రభుత్వం చర్యలకు దిగాలని చూడటం సరికాదన్నారు. పూలే చూపిన సామాజిక న్యాయం బాటలో నడుస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## హైవేపై నిలిపిన వాహనాలే టార్గెట్

నల్గొండ,: రోడ్డుపక్కన నిలిపి ఉంచిన వాహనాల్లో డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురు అంతరాష్ట్ర దొంగల ముఠాను నల్గొండ పోలీసులు పట్టుకున్నారు. నిందితులలో ఓ మైనర్ కూడా ఉన్నాడు. ఆ ముఠా నుంచి 1000 లీటర్ల డీజిల్ సహా.. రెండు డీసీఎం వాహనాలు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా డీజిల్ దొంగతనాల కేసులు ఉన్నట్లు జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ వెల్లడించారు. హైవేలపై ఆగి ఉన్న వాహనాలే లక్ష్యంగా అర్ధరాత్రి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా అదనపు ఎస్పీ జి. రమేష్ శనివారం మీడియా సమావేశంలో ఈ ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చాలా కాలంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రహదారుల పక్కన నిలిపి ఉంచిన లారీలు, ఇతర భారీ వాహనాల ట్యాంకుల నుండి డీజిల్ దొంగలిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో నిఘా పెంచిన పోలీసులు ఆరుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరు మైనర్ కావడం గమనార్హం. అదుపులోకి తీసుకున్న నిందితుల వద్ద నుంచి సుమారు రూ. 40 లక్షల విలువైన ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 1000 లీటర్ల డీజిల్, రెండు డీసీఎం వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు, దొంగతనానికి వాడే ఇతర పనిముట్లు ఉన్నాయి. ఈ ముఠా సభ్యులపై గతంలోనే 20కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ ముఠా అర్ధరాత్రి సమయాల్లో హైవేల వెంట ఆగి ఉన్న వాహనాలను గమనించి, డ్రైవర్లు నిద్రపోతున్న తరుణంలో అత్యంత వేగంగా డీజిల్ ట్యాంకుల సీల్ తొలగించి డీజిల్‌ను తమ వాహనాల్లోకి తరలించేవారు. హైవేలపై వాహనాలు నిలిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

ములుగు,ఏప్రిల్11(ఆర్ఎన్ఎ):మేడారం సమ్మక్క- సారక్క అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్దదెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు.శనివారం ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. నాపై తప్పుడు ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు.

ఇష్టానుసారంగా ఆరోపణలు చేసే ప్రతిపక్షాలకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం.. చట్టపరమైన చర్యలు తప్పవు. దమ్ముంటే మీ ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ విసిరారు. ములుగులో పోషణ పక్వాడ సందడి కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల పరిస్థితి అత్యంత దయనీయమన్నారు సీతక్క. కరెంటు లేదు, తాగునీరు లేదు, కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,500 అంగన్‌వాడీలకు భవనాలే లేకపోయినా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్పు మొదలైందదన్నారు. ఇప్పటికే రెండు వేల కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కేవలం పౌష్టికాహారం అందించడమే కాదు.. అంగన్‌వాడీలను సకల సౌకర్యాలతో 'ప్రీ-ప్రైమరీ స్కూల్స్'గా తీర్చిదిద్దుతుంటే.. అది ఓర్వలేక కొన్ని పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు సీతక్క.

ఇక సెల్ ఫోన్ల కొనుగోలుపై క్లారిటీ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఐదుగురు నిపుణులైన అధికారుల కమిటీ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా టెండర్లు నిర్వహించామని స్పష్టం చేశారు. విమర్శలు పక్కన పెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని సీతక్క చెప్పారు.

## కానూరీ వెంకటేశ్వరరావు,

## పైలా వాసుదేవరావుల వర్ధంతి. చిత్ర పటాలకు నివాళి అర్పించారు.

**ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు గుండె శ్రీను,అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ద బోయిన జీవన్ లు మాట్లాడుతూ.... కానూరీ తాత జీవితం మొత్తం విప్లవ కళ రంగానికి అంకితం చేశారన్నారు.**



లోకల్ గైడ్ ప్రతినిధి జిల్లా :మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడ మండలం లో కానూరీ వెంకటేశ్వరరావు, పైలా వాసుదేవరావుల వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజున పాకాల కొత్తగూడ పాలడుగు కృష్ణ స్మారక భవనం లో వర్ధంతి సభ గణశీగా జరిగింది. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు విప్లవ కళ రంగా రథ సారధి అయిన కానూరి తాత, మరియు శ్రీకాకుళం సాయుధ రైతాంగ గిరిజన రైతాంగ పోరాట యోధుడు కా, పైలా వాసుదేవరావు విప్లవ జోహార్లు! సీపీఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కా,, కానూరీ తాత పైలా వాసుదేవరావు చిత్ర పటాలకు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు గుండె శ్రీను,అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ద బోయిన జీవన్ లు మాట్లాడుతూ.... కానూరీ తాత జీవితం మొత్తం విప్లవ కళ రంగానికి అంకితం చేశారన్నారు. ఆయన ఆదర్శ కమ్యూనిస్టు జీవితం గడిపారన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో బుర్ర కథలు చెబుతూ తెలంగాణ పల్లెలను మెల్కొల్పరన్నారు. ఆనాటి గ్రంథాలయ ఉద్యమం నుండి కమ్యూనిస్టు పార్టీ పిలుపుని అందుకొని కా,, కానూరీ తాత విప్లవ రంగంలో ముందుకు సాగారన్నారు. అలాగే ఆయన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగారాన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయనకు నిజమైన నివాళి ఇదేనన్నారు. శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటం లో గర్జించిన మహా యోధుడు పైలా వాసుదేవరావు. ఆయన తుది శ్వాస విడిచే వరకు ప్రతిఘటన పోరాటాలను ఎత్తిపట్టారన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ ప్రజల విముక్తి కోసం దున్నే వానికి భూమి దక్కాలని పోరాడారన్నారు. దోపిడీ లేని, పీడన లేని మనిషిని వేరొక మనిషి దోపిడీ చేయని సమ సమాజాన్ని నిర్మించేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. విప్లవ ఉద్యమం లో ఎదురైన రివిజనిజాన్ని ఈసడించారన్నారు. ఈ దేశానికి దీర్ఘకాలిక ప్రతిఘటన పోరాటాలు, సాయుధ పోరాటాలే శెరణ్యమని ఆయన ఆచరణను పర్శిలిస్తే అర్థమవుతుందన్నారు. ఆయన ఆశయాలను మనం అందరం ముందుకు తీసుకు పోవలసిన అవసరం ఎంతోఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం ఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు , వల్లపు సాంబ రాజు, కాశర్ల లక్ష్మయ్య, గట్టి సాంబయ్య, ఐ త శ్రీరాములు, జిట్ట బోయిన రామ చంద్రు, కోనక టికొమరయ్య, నేతాజీ అంజయ్య, అలుగొజు వెంకన్న, భూక్యా శెంకర్ జోగ రణదిర్, తదితరులు పాల్గొన్నారు. వళ్లపు సాంబ రాజు ప్రగతి శీల యువజన సంఘం జిల్లా నాయకులుపాకాల కొత్త గూడ మండలం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

## శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 12 (లోకల్ గైడ్):ఈరోజు విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో నిర్మల్ జిల్లా 73.43 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో 13వ స్థానంలో నిలిచిందని, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 62.93 శాతం ఉత్తీర్ణతతో 12వ స్థానాన్ని సాధించిందని పేర్కొన్నారు. విద్యార్థులు సాధించిన ఈ విజయంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. అనుత్తీర్ణులైన విద్యార్థులు నిరుత్సాహానికి లోనుకాకుండా, పట్టుదలతో మళ్లీ ప్రయత్నించి విజయాన్ని అందుకోవాలని ప్రోత్సహించారు.విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కలెక్టర్ అభినందించారు. రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించి, జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.

## పాపిరెడ్డి కాలనీ ఫంక్షన్ హాల్ దుస్థితి,

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై రవి యాదవ్ ఆగ్రహం

**-మౌలిక సౌకర్యాలు లేని హాల్‌లో పెళ్లిళ్లు ఎలా?, వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పాపిరెడ్డి కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను ఆదివారం బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్, పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించారు. కేసీఆర్ ప్రభుత్వ కాలంలో నిర్మించిన ఈ హాల్ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాడైపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హాల్‌లో విద్యుత్, నీటి సరఫరా లేకపోవడం, స్విచ్‌బోర్డులు, ఫ్యాన్లు పనిచేయకపోవడం, ఫాల్స్ సీలింగ్ దెబ్బతినడం, కిచెన్ పాడైపోవడం, బాత్‌రూములు అస్వచ్ఛంగా ఉండటం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. కేవలం పైపై శుభ్రత పనులు చేసి ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకుంటోందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితులలో కూడా పెళ్లిళ్లు నిర్వహించవచ్చని స్థానిక ఎమ్మెల్యే చెప్పడం దురదృష్టకరమని, ప్రజలపై అన్యాయం జరుగుతోందని రవి యాదవ్ మండిపడ్డారు. హాల్‌లో వెంటనే విద్యుత్, నీరు, వంటగది పరికరాలు, మరమ్మతులు, పారిశుధ్య చర్యలు, కాపలాదారు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కులను విస్మరిస్తే బీఆర్ఎస్ తరఫున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల కోసం నిర్మించిన హాల్‌డ ప్రజలకే అందుబాటులో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, కె ఎన్ రాములు, వెంకట్ రెడ్డి, ఆర్.అనిత, నాగమణి, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ లో వీకెండ్,

## స్పెషల్ డ్రంక్ & డ్రైవ్..240 మందిపై కేసులు

**-హెల్మెట్ పెట్టుకోకుండా వాహనాలు నడుపుతునవారిపై పై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక దృష్టి**



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి-1 రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 240 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.193 ద్విచక్ర వాహనదారులు,09 ఆటోలు,38 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే-199 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,32 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,09 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత-2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠ శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం(2026 ఏప్రిల్ 06 నుండి 2026 ఏప్రిల్ 11) లో మొత్తం 86 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 02 మందికి జరిమానా, జైలు శిక్ష,01 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 83 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# పారదర్శకత కోసం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సి సి కెమెరాలు పెట్టాలని ఎస్ హెచ్ వి ఎస్ డిమాండ్.

**సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యార్ర మాద కృష్ణారెడ్డి.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 12. (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్రంలో గల అన్ని పోలీస్ స్టేషన్ లలో పెట్టిన మాదిరిగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సి సి కెమెరాలు పెట్టాలనీ సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డా .యర్రమాద కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పనులు జరగడానికి ఇన్ వార్డు ద్వారా దరఖాస్తులు తీసుకోవాలి. దరఖాస్తులు తీసుకునే సమయంలో అట్టి దరఖాస్తులో పూర్తి వివరాలు నమోదు చేశారా? లేదా? దానికి అవసరమైన పత్రాలు జతపరచినారా? లేదా క్షుణ్ణంగా పరిశీలించి , అవసరమైన వారికి తగిన సలహాలు ఇచ్చి దరఖాస్తులను స్వీకరించాలి. స్వీకరించిన దరఖాస్తులను నిర్దేశించిన గడువు రోజుల లోపు పని పూర్తి కావాలి. పని పూర్తి కావడానికి ఎన్ని రోజుల సమయం పడుతుంది అనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. ఔట్ వార్డు ద్వారా ప్రజలకు అందాలి.గడువు లోపల పని పూర్తి కాకపోతే ప్రతి గంటకు సంబంధిత ఉద్యోగి/ ప్రభుత్వ శాఖ తగిన జరిమాన చెల్లించాలి. ఈ విధానంతో సర్వీస్ యాక్ట్ డ్రాఫ్ట్ బిల్లును వెలుగులోకి,చట్టంగా రాకుండా ఉద్యోగ వర్గాలు, నాయకులు తొక్కి పెట్టినట్టుగా ఉంది. గత 5 సంవత్సరాల క్రితం డ్రాఫ్ట్ గా రెడీ చేసిన సర్వీస్ యాక్ట్ బిల్లు జాడ లేదు. అడిగేవాడు లేదు. ప్రభుత్వ కార్యాలయంలలో నేరుగా ఉద్యోగులను కలిసి పైరవీలు చెయ్యడం,, వారి పనికి ఆటంకం కలుగ కుండా, పనుల్లో నిర్లక్ష్యం,జాప్యం జరుగకుండా, ఉద్యోగులు తమ స్థానాల్లో ఉండి సక్రమంగా విధులు నిర్వహించే విధంగా నియంత్రణ జరగాలంటే..., నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తించే వారిపై చర్యలు తీసుకోవడానికి, ప్రతి ఉద్యోగి ప్రజల పనులు చేయడంలో జాప్యం చెయ్యకుండా ఉండడానికి, విధులు నిర్వర్తించే సమయంలో బయట తిరగకుండా ఉండడానికి ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సి సి కెమెరాలు పెట్టాలని సమాచార హక్కు వికా స న మితి డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు వారి పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో జరిగే విషయాలను పరిశీలించే విధంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ మాదిరిగా ప్రతి ప్రభుత్వ శాఖ రాష్ట్ర కార్యాలయంలో వారి పరిధిలోని కార్యాలయాలను, ఉద్యోగుల హాజరును, పని చేయు సమయాన్ని పరిశీలించే విధంగా కమాండ్ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసుకోవాలని. తద్వారా పారదర్శక పాలన. జవాబుదారీతనం పెరగడం, పనులు వేగంగా జరగడం, ఉద్యోగుల పనులు ఆటంకం కలుగకుండా , పైరవీలకు తావు లేకుండా పనులు జరగడానికి వీలు ఉంటుంది. ప్రజా పాలన ప్రజలకు అందుతుంది. నిజాయితీకి నిలువుటద్దం, ప్రజల సేవకోసమే మేము, మా పోరాటం అనే రాజకీయపార్టీలు, పాలనలో ఉన్న పాలకులు, తప్పులు చెయ్యని నిప్పు లాంటి అధికారులు ఈ దిశగా నిర్ణయాలు, ఇంకా మెరుగైన నిర్ణయాలతో పాలన చేస్తామనే దమ్ము వున్న వారు అమలు చేయండి.ప్రతిపక్షాలు, వివిధ రాజకీయ పక్షాలు డిమాండ్ చెయ్యండి. మేము అధికారంలోకి వస్తే చేస్తామని ప్రకటించండి.గ్యారంటీ గా చేస్తామనే వారు ఉంటే ప్రకటించండి. అని సమాచార హక్కు వికాస సమితి ప్రజల పక్షాన అడుగుతోంది.. ఈ డిమాండ్ నచ్చిన వారు షేర్ చెయ్యండి. చీకటిని,అవినీతిని, అక్రమాలను తిడితే పోవు. చిరు దీపం వెలిగిస్తే చీకటి పరార్.అవినీతిని,అక్రమాలకు చెక్ పెట్టాలంటే... కఠిన శిక్షలు ఉండాలి. ప్రతి పౌరుడు ప్రశ్నించాలి. ప్రక్షాళన జరగాలి.

## ఐలాపూర్‌లో హైడ్రా

## భారీ ఆపరేషన్..అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

**-20 ఏళ్ల భూదందాపై చర్యలు..కమిషనర్ రంగనాథ్ వివరణ**




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో హైడ్రా అధికారులు భారీ కూల్చివేతల కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి అక్రమ ఆక్రమణలను తొలగిస్తున్నారు. ఐలాపూర్ తండా, గ్రామ పరిధిలో నివాస గృహాలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ చర్యలు చేపడుతున్నారు. ఐలాపూర్‌కు చెందిన అజీమ్ అక్రమంగా నిర్మించిన ఆరు అంతస్తుల భవనాన్ని హైడ్రా అధికారులు నేలమట్టం చేస్తున్నారు. ఆ భవనంలో ఎవరూ నివాసం ఉండకపోయినా, కొంతమందిని అద్దెకుదించి నివాసంగా చూపించినట్లు అధికారులు గుర్తించారు. భవనంలో ఉన్న వారిని ఖాళీ చేయించి అనంతరం కూల్చివేతలు చేపట్టారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. ఐలాపూర్ ప్రాంతంలోని భూములపై 1998 నుంచే హైకోర్టు స్టేటస్ కో అమలులో ఉందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వ భూములను ఆక్రమించి ముఖీమ్ అనే వ్యక్తి ఫామ్‌హౌస్ నిర్మించుకున్నాడని వెల్లడించారు. 2006లో ప్రారంభమైన ఈ ఫామ్‌హౌస్ ప్రస్తుతం సుమారు 40 ఎకరాలకు విస్తరించిందని చెప్పారు. గత 20 ఏళ్లుగా ముఖీమ్ తన అనుచరులతో కలిసి భూదందాకు పాల్పడుతూ, ప్రభుత్వ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయించి కోట్ల రూపాయలు సంపాదించినట్లు తెలిపారు. పేదలకు 100 గజాల ప్లాట్లను సుమారు రూ.10 లక్షల చొప్పున అమ్మినట్లు వివరించారు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణాలు చేపట్టిన నేపథ్యంలో హైడ్రా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఐలాపూర్‌లో జరుగుతున్న కూల్చివేతలపై ఎలాంటి స్టే లేదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

## కొండాపూర్ ప్రేమ్ నగర్‌లో బీఆర్ఎస్ పాదయాత్ర

## కాంగ్రెస్ "ఆరు గ్యారంటీలు"పై బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు

**-ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం..బీఆర్ఎస్ నేతల ఆరోపణలు**

**-ప్రజా సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం..పాదయాత్రలో ఆగ్రహం వ్యక్తం**



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్‌లో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లాద్దీన్ పటేల్ నాయకత్వంలో నిర్వహించగా, బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ పాదయాత్ర సందర్భంగా స్థానిక ప్రజలతో నేరుగా మమేకమవుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన "ఆరు గ్యారంటీలు" హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ప్రజలకు వివరించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను వెల్లడించారు. ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు తన హామీలను పూర్తిగా విస్మరించి ప్రజలను మోసం చేసిందని, ఇది ప్రజల విశ్వాసానికి చేసిన ద్రోహమని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ముఖ్యంగా పేదలు, మహిళలు, యువత, వృద్ధులకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే ప్రజా సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, సంక్షేమ పథకాల అమలు లోపాలు వంటి సమస్యలపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.

## గణితశాస్త్రంలో అఫ్సర్ అహ్మద్‌కు పీహెచ్.డీ.

## -రెండు గిడ్డంగుల వ్యవస్థపై వినూత్న పరిశోధన



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత, గణాంక శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి అఫ్సర్ అహ్మద్ పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించారు. 'రెండు గిడ్డంగుల వ్యవస్థలో క్షీణించే వస్తువుల నిల్వల ఆప్టిమైజేషన్' అంశంపై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి విడుదల చేసిన ప్రకటనలో ఈ అధ్యయనం పర్యావరణ సుస్థిరతను దృష్టిలో ఉంచుకుని త్వరగా పాడైపోయే వస్తువుల నిల్వల నిర్వహణకు ఆధునిక నమూనాను అందిస్తుందని తెలిపారు. ధర ఆధారిత డిమాండ్, పాక్షిక బ్యాక్‌లాగింగ్, మారే నిల్వ ఖర్చులు వంటి అంశాలను సమన్వయం చేస్తూ, ఈ పరిశోధన సరఫరా గొలుసు నిర్వహణకు ఉపయోగకరమైన ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుందని పేర్కొన్నారు. అఫ్సర్ అహ్మద్‌కు పిహెచ్.డి. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కాలనీ ఆర్చీల ఏర్పాటు అభినందనీయం.

## కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్, టూ టౌన్ ఎస్ఐ సైదులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 12. (లోకల్ గైడ్).నల్లగొండ పట్టణం 20వ వార్డులోని శ్రీ లక్ష్మీ బాలాజీ కాలనీ వాసులు ఏర్పాటు చేసుకున్న ఆర్చీలను స్థానిక కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్ , టూ టౌన్ ఎస్ఐ సైదులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీవాసులు స్వచ్ఛందంగా ఆర్చీలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి కాలనీ కూడా ఇలాంటి ఆర్చీలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రజల భద్రతకు తోడ్పడాలని కోరారు.ఇటీవల అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, దొంగతనాలు జరగకుండా నిరోధించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, తమ ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.భవిష్యత్తులో కాలనీవాసులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా కృషి చేస్తామని కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్ హామీ ఇచ్చారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ బాలాజీ కాలనీ ఎస్ఎల్‌బీసీ ప్రెసిడెంట్ కంచర్ల సుదర్శన్ రెడ్డి, కార్యదర్శి పాలడుగు నాగార్జున, కార్పొరేటర్ అల్లిమల్లికార్జున్ యాదవ్, ఉపాధ్యక్షుడు గిరి లింగయ్య గౌడ్, జాయింట్ సెక్రటరీ మొగిలి విజయ శేఖర్, ట్రెజరర్ వెంకన్న తదితరులతో పాటు కాలనీవాసులు ఇల్లెందుల లక్ష్మీనారాయణ, కంచర్ల శ్రీనివాసరెడ్డి, మాడుగుల గిరి, కోనేటి అజిత, పాలడుగు ప్రభావతి, వెల్లేందుల రాజేశ్వరి, కంచర్ల మంజుల, కంచర్ల అనిత, సౌభాగ్య, లలిత, రజిత, పార్వతి, లక్ష్మీ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య శిబిరం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 12(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జి డబ్ల్యు ఎం సి ) పరిధిలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ శిబిరాన్ని ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా మేయర్ గుండు సుధారాణి , జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నగరాన్ని పరిశుభ్రంగా, అందంగా ఉంచేందుకు మున్సిపల్ కార్మికులు నిరంతరం కష్టపడుతున్నారని కొనియాడారు. వారి సేవలు అమూల్యమైనవని,ప్రజల ఆరోగ్యంతో పాటు సిబ్బంది ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమని స్పష్టం చేశారు. కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు కార్మికులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.నగరంలోని సామాజిక సేవా సంస్థలు, దాతలు తమ స్థాయిలో ముందుకు వచ్చి ప్రజా సేవలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.ఈ సందర్భంగా శిబిరాన్ని నిర్వహిస్తున్న ఫీనిక్స్ ఫౌండేషన్ ,శంకర




కంటి ఆసుపత్రి యాజమాన్యాన్ని ఎమ్మెల్యే నాయిని ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలను ప్రశంసిస్తూ శాలువాతో సత్కరించారు.శిబిరంలో మున్సిపల్ సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి మందులు అందజేయడం, శస్త్రచికిత్స అవసరమైన వారికి తదుపరి చికిత్సకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, నాయకులు కమల్, క్రాంతి,రాజిరెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ రాజేష్, ఆర్పీలు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని మేడిపల్లిలో కళ్యాణ్ జ్యువెలర్స్ నూతన షోరూమ్ ప్రారంభం



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్‌లోని మేడిపల్లిలో ప్రముఖ ఆభరణాల సంస్థ కళ్యాణ్ జ్యువెలర్స్ తన నూతన షోరూమ్‌ను ఏప్రిల్ 12న అత్యంత వైభవంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ వేడుకలో టాలీవుడ్ ప్రముఖ నటి శ్రీలీల పాల్గొని షోరూమ్‌ను ప్రారంభించారు. తెలంగాణ మార్కెట్ పై తమకున్న అపారమైన గౌరవాన్ని చాటుతూ సంప్రదాయం ఆధునికత మేళవించిన అద్భుతమైన ఆభరణాల సేకరణను ఇక్కడ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నటి శ్రీలీల మాట్లాడుతూ నాణ్యత పారదర్శకతకు పెద్దపీట వేసే కళ్యాణ్ జ్యువెలర్స్ బ్రాండ్‌తో భాగస్వామ్యం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా మేడిపల్లి వాసులకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభవాన్ని ఈ షోరూమ్ అందిస్తుందని ఆమె కొనియాడారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తమ నెట్‌వర్క్‌ను విస్తరించడంలో భాగంగా ఈ షోరూమ్ ఒక కీలక మైలురాయి అనివివరించారు.వినియోగదారులను ఆకట్టుకునేలా ఈ ప్రారంభోత్సవం సందర్భంగా భారీ ఆఫర్లను సంస్థ ప్రకటించింది. బంగారం వజ్రాల ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై 50 శాతం వరకు భారీ తగ్గింపును అందిస్తున్నారు. వెండి ఆభరణాలపై 10 శాతం ఫ్లాట్ డిస్కౌంట్ తో పాటు వెండి వస్తువుల తయారీ కూలీపై 25 శాతం రాయితీ కల్పిస్తున్నారు. మార్కెట్లో అత్యంత తక్కువ గోల్డ్ బోర్డ్ రేటును కూడా అందిస్తూ వినియోగదారులకు మేలు చేకూర్చాలని సంస్థ నిర్ణయించింది.ఇక్కడ లభించే ప్రతి ఆభరణం బిఐఎస్ హాల్‌మార్క్ కలిగి ఉండటమే కాకుండా 4-లెవల్ అస్యూరెన్స్ సర్టిఫికేట్‌తో వస్తుంది. ఇది బంగారు స్వచ్ఛత లైఫ్ టైమ్ మెయింటెనెన్స్ పారదర్శకమైన ఎక్స్ఛేంజ్ పాలసీలకు హామీ ఇస్తుంది. ఈ షోరూమ్‌లో వివాహ ఆభరణాల శ్రేణి ముహూరత్ యాంటిక్ ఆభరణాలు, ముద్ర టెంపుల్ జ్యువెలరీ, నిమః వజ్రాల ఆభరణాలు, గ్లో జియా తో పాటు అన్‌కట్ డైమండ్స్ అనోఖీ, నూతన కలెక్షన్ లీల వంటి ప్రముఖ బ్రాండ్లు కొలువుదీరాయి. ఈ అద్భుతమైన ఆభరణాల శ్రేణి వినియోగదారులకు ఒక మధురమైన కొనుగోలు అనుభూతిని మిగుల్చుతుంది.



## వైద్యులు సమాజానికి ప్రధాన స్థంభాలు
## ఎమ్మెల్యే అరికెలపూడి గాంధీ. జగదీశ్వర్ గౌడ్
## " డాక్టర్స్ అండ్ డాక్టర్స్ "నిర్ధారణ కేంద్రం మరియు వైద్యశాల" ను ఘనంగా ప్రారంభించారు.



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి)కేవలం వ్యాధులను చికిత్స చేయడానికే పరిమితం కాకుండా ప్రాణాలను రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ, కష్టకాలంలో ఆశను నింపే మహత్తర సేవలు అందిస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం మదీనాగూడ డివిజన్ పరిధిలోని మదీనాగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "డాక్టర్స్ అండ్ డాక్టర్స్ నిర్ధారణ కేంద్రం మరియు వైద్యశాల" ను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెలపూడి గాంధీ ప్రారంభించి శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తెలిపారు.ప్రజలకు సమీపంలోనే వైద్య సేవలుఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ఆధునిక వైద్య సదుపాయాలు ప్రజలకు సమీపంలో అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా మధ్యతరగతి మరియు పేద కుటుంబాలకు సమీపంలోనే నాణ్యమైన చికిత్స లభించడం ద్వారా వారి ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చని చెప్పారు. ఈ వైద్యశాల ప్రారంభంతో మదీనాగూడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆరోగ్యంపై అవగాహన అవసరంప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ పెట్టాలని, చిన్న చిన్నలక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా పెద్ద వ్యాధులను కూడా నివారించవచ్చని తెలిపారు.ఎమ్మెల్యే గాంధీ వ్యాఖ్యలుఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెలపూడి గాంధీ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశమని అన్నారు. ప్రజలకు దగ్గరలోనే నిర్ధారణ కేంద్రాలు ఏర్పడడం వల్ల తక్షణ చికిత్స అందుబాటులోకి వస్తుందని, దీని ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించవచ్చని తెలిపారు.వైద్య సేవలు విస్తరణకు కృషిఇటువంటి సేవా కార్యక్రమాలు మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని, గ్రామాలు, పట్టణాల్లో మరిన్ని వైద్య కేంద్రాలు ఏర్పడితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కలిసి పని చేయాలని ఆయన సూచించారు.వైద్యుల సేవలు అమూల్యంవైద్యులు సమాజానికి మార్గదర్శకులువారి సేవలు అపూర్వమని నేతలు కొనియాడారు. రోగుల పట్ల కరుణ, సేవాభావంతో పనిచేసే వైద్యులు నిజమైన సేవకులని పేర్కొన్నారు. సమాజంలో ఆరోగ్యవంతమైన వాతావరణం ఏర్పడేందుకు వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ దిశగాకాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందని, ఆరోగ్య రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతఇస్తుందని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు,వైద్య సేవలు అందించేందుకు నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న వారుఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్యశాల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రాంతీయ ప్రజలు కూడా ఈ కేంద్రం ద్వారా మెరుగైన సేవలు పొందగలమని ఆనందం వ్యక్తం చేశారు.ప్రజలకు ఉపయోగపడే సేవలుకొత్తగా ప్రారంభమైన ఈ నిర్ధారణ కేంద్రం ద్వారా రక్త పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు, ఇతర ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. సమయానికి నిర్ధారణ జరిగితేవ్యాధులను నియంత్రించడంసులభమవుతుందని వైద్యులు తెలిపారు.ముగింపు: ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు, పూడి అమర్, విజయ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డ్రాక్టర్ లోక్నాథ్ అరికెలపూడి గాంధీ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.

**అక్రమ తొలగింపులు ఆపాలి. చిన్నపాక లక్ష్మీనారాయణ.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 13. (లోకల్ గైడ్). గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని, కార్మికులను అక్రమంగా తొలగించడాన్ని ఆపాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలలో సుమారు 3500 మంది కార్మికులు గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నారని వీరికి జిల్లా మొత్తంగా మూడు నెలల వేతనాలు, కొన్ని మండలాలలోనీ జిపి లలో ఆరు నెలలు ఏడు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్థిక సంఘం నిధులు వచ్చాయని రెగ్యులర్ గా పంచాయతీకి రావాల్సిన ఆదాయం కూడా ఉందని వాటిలో నుంచి కార్మికులకు వేతనాలకు ఇవ్వొచ్చని పంచాయతీరాజ్ కమిషనర్ నుండి సర్కులర్ వచ్చిన సర్పంచులు కార్యదర్శులు కుమ్మక్కై కార్మికుల వేతనాలు ఇవ్వకుండా పాత బిల్లులు చేసుకుని తింటున్నారని ఆరోపించారు. ఇచ్చేది కొద్దిపాటి వేతనం అది కూడా నెలల తరబడి పెండింగ్ లో ఉండడంతో కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులు ఇబ్బందులు పడుతున్న అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన జిల్లా మండల అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు.పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా సమ్మె చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.వేతనాలు ఇవ్వాలని అడిగితే ఇటీవల గెలిచిన సర్పంచులు తమకు నచ్చని కార్మికులను పనిలోకి రావద్దని తీవ్రమైన వేధింపులు గురి చేస్తున్నారని అన్నారు. తొలగింపులు వేధింపులు జరుగుతున్నాయని డిపిఓ కు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు ఇస్తే ఒక సర్కులర్ ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ డిపిఓ గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇప్పించాలని అక్రమ తొలగింపులు వేధింపులు ఆపే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

## సీఎస్ఈలో ఫాతిమాకు పీహెచ్.డీ.



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి సయ్యదా ఇమ్రానా ఫాతిమా ఖవాజా జకియుల్లా ఖ్వాద్రి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సురక్షిత చిత్ర స్టెగానోగ్రఫీ కోసం ఒక ఉత్పాదక ప్రతికూల నెట్ వర్క్'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. యుగంధర్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. వినూత్న డీప్ లెర్నింగ్ పద్ధతుల ద్వారా సురక్షిత డేటా ప్రసారాన్ని మెరుగుపరచడంపై ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. ప్రస్తుత స్టెగానోగ్రాఫిక్ పద్ధతులలోని కీలక పరిమితులను పరిష్కరిస్తూ, శిక్షణ స్థిరత్వాన్ని పెంచే, ఎంబెడింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరిచే, దాగి ఉన్న సమాచారాన్ని విశ్వసనీయంగా వెలికితీసేలా చూసే పటిష్టమైన జిఏఎన్-ఆధారిత ఫ్రేమ్ వర్కుల శ్రేణిని ఈ అధ్యయనం ప్రతిపాదిస్తుందని వివరించారు.గేమ్ థియరీ, డీప్ కన్వల్యూషనల్ నెట్ వర్కులు, సైకిల్ కన్సిస్టెన్సీ లెర్నింగ్, ఆప్టిమైజేషన్ వ్యూహాలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ పరిశోధన ఇమేజ్ స్టెగానోగ్రఫీ సిస్టమ్ ల భద్రతను, గుర్తించలేనితనాన్ని, ప్రతికూల దాడులు, డేటా నష్టానికి వ్యతిరేకంగా వాటి స్థితిస్థాపకతను గణనీయంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే మెరుగైన దృశ్య నాణ్యత, గుర్తింపును నిరోధించే పటిష్టత, సురక్షితమైన డేటా పునరుద్ధరణ వంటివి ఈ పరిశోధన ఫలితాలలో కనబడుతున్నాయన్నారు. ఇవి మరింత సురక్షితమైన, విశ్వసనీయమైన డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థలకు దోహదపడతాయని తెలిపారు. డాక్టర్ సయ్యదా ఇమ్రానా ఫాతిమా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ.పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జూబ్లీ హిల్స్ రోడ్ నెంబర్ 10 లో మలబార్ గోల్డ్, డైమండ్స్ షోరూమ్ ను ప్రారంభించిన ప్రముఖ సినీనటి కరీనాకపూర్ ఖాన్



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రముఖ బంగారం రిటైల్ బ్రాండ్ మలబార్ గోల్డ్ డా డైమండ్స్ షోరూంను ప్రారంభించిన కరీనాకపూర్ ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ, మలబార్ గోల్డ్ డైమండ్స్ 1993లో ఎంపీ అహమ్మద్ చేత స్థాపించబడిన ప్రపంచ ప్రసిద్ధ భారతీయ ఆభరణాల రిటైల్ బ్రాండ్, ఇది 14 దేశాలలో 445 కంటే ఎక్కువ షో రూమ్ లో కలిగి ఉన్నది స్వచ్ఛత, నాణ్యతకు హామీ ఇస్తూ, ఆధునిక డిజైన్లు మరియు పారదర్శకమైన ధరలతో (16%-26% మేకింగ్ ఛార్జీలు) బంగారు, వజ్రాల ఆభరణాలను విక్రయిస్తుంది. ఇది మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన సంస్థ, మరియు విశ్వసనీయతకు ప్రసిద్ధి చెందిందిఅని మలబార్ గోల్డైమండ్స్ నానిత అండ్ హామీ వీఐఎస్ హాల్మార్క్ బంగారం, ఐజిఐ సర్టిఫైడ్ వజ్రాలు మరియు వాపసు/మార్పిడి విధానాలను అందిస్తుంది. వైవిధ్యమైన డిజైన్ సాంప్రదాయ నుండి ఆధునిక డిజైన్ల వరకు విస్తృతమైన ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. షోరూమ్లలో వీల్ చైర్ యాక్సెస్, పార్కింగ్, మరియు స్నేహపూర్వక సిబ్బంది ఉంటారు. డిజిటల్ ఎండ్ ఆన్లైన్ ఆన్లైన్ షాపింగ్, హోమ్ డెలివరీ, మరియు వివిధ చెల్లింపు పద్ధతులు, గూగుల్ పే (క్రెడిట్ కార్డు) అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ యాజమాన్యానికి సినీనటి కరీనాకపూర్ ఖాన్ అభినందనలు తెలియజేశారు మలబార్ గోల్డ్ ఎండి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు మలబార్ గోల్డ్ ను సందర్శించి ఇక్కడున్న ఆఫర్లను తగ్గట్టుగా కొనుగోలు చేసుకోవాలని తెలియజేశారు. మలబార్ గోల్డ్ డె డైమండ్స్ సాధారణంగా ఉదయం 11 నుండి రాత్రి 9 వరకు తెరిచి ఉంటుంది

## ఇంటర్మీడియట్ ఫలితాలలో వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రభంజనం

- 468 మార్కులతో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం

- ఇంటర్మీడియట్ సెకండియర్ ఫలితాలలో 994 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు




మహబూబ్ నగర్ ఏప్రిల్ 12 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో నేడు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారు ఈ ఫలితాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ భాగంలో భరత్ కృష్ణ 468 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్ సాధించారు అలానే సంజన 467 మార్కులు సాధించారు.మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో సిద్ర ఫాతిమా 438 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్ సాధించారు అలానే కాన్స తబస్సుమ్ 437 మార్కులతో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించారు సెకండ్ ఇయర్ ఎంపీసీ భాగంలో ఆస్పియా తబస్సుమ్ 994 మార్కులు వైశాలి 993 మార్కులు అమీనా మరియమ్ 991 మార్కులు కౌశిక్ 991 మార్కులు బైపిసి విభాగంలో అనువర్సిత 993 మార్కులు ఉమామ్ అనమ్ 991 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికి అధ్యాపకులు అందరూ కూడా ఇన్నోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్ తో నాణ్యమైన బోధన అందించి విజయం సాధించడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు నాగేందర్ సతీష్ రెడ్డి, రఘువరన్ రెడ్డి, నరేష్, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతినందన్ రెడ్డి ఎంసెట్ ఇంచార్జ్ షాకీర్ ఎగ్జామినేషన్ ఇంచార్జ్ చెన్నయ్య,యాకూబ్ రత్నాకర్,హుస్సేన్ మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాలలో శ్రీ సాయి విద్యార్థుల విజయభేరీ







నారాయణపేట ఏప్రిల్ 12(లోకల్ గైడ్ న్యూస్)::ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కోపరేటివ్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడమే కాకుండా మంచి ఉత్తీర్ణత శాతంతో ఉత్తీర్ణులు కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ గారు ఒక ప్రకటనలో విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఫిరోజ్



అంజుమ్ అనే విద్యార్థిని 99 2 మార్కులు నమ్రత 991 మార్కులు, వై. గాయత్రి 990,బైపిసి విభాగంలో సాయి వైష్ణవి 994 మార్కులు, జోయా సహీన్ 980,ఎం ఇ సి విభాగంలో సాయి సింధు 989, వర్ష 981,ఉమ్మే సల్మా 969, సి ఇ సి విభాగం లో కె అక్షర 963,సృజన 957 సాధించారు.అదే విధంగా ప్రథమ సంవత్సరములో ఎంపీసీ విభాగంలో అస్మా టాబస్సుమ్ 466 మార్కులు 470 కి గాను,మౌనిక 464,బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను సారా ఉమైసా బతుల్ 436 మార్కులు, నందీశ్వరి ఫరహనాజ్, అఫీయా ఆఫషన్ లు 434 మార్కులు, ఎం ఇ సి విభాగం లో 500 మార్కులు గాను సాహితీ ప్రియ 489,ఉష అశ్విని 485,మిస్కిన్ గౌతమి 484సి ఇ సి విభాగం లో 500 మార్కులు గాను సాయి కార్తీక్ రెడ్డి 440,గణేష్ 427సాధించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

### గత పదేళ్లు కలిసి ఉన్న ఒక్క రూపాయి వరంగల్ కి తీసుకురాలేదు..

### అవినీతి,అక్రమాలు,భూ కబ్జాలకు పాల్పడితే సహించేది లేదు..



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్12 (లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండప్రజా పాలనలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి 31వ డివిజన్ పరిధిలోని శాయంపేట, సుభాష్ వీధిలో సైడ్ డ్రైన్లు, అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ నేపథ్యం కలిగిన శాయంపేట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత పదేళ్లలో స్థానిక ప్రజలను పట్టించుకోని నాయకులను చూసిన ప్రజలు, ఇప్పుడు అభివృద్ధి పనులు ప్రత్యక్షంగా చూస్తున్నారని పేర్కొన్నారు. గత రెండేళ్లలోనే ఈ ప్రాంతాన్ని దాదాపు 50 సార్లు పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు.ప్రతి కాలనీలో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థలు, కమ్యూనిటీ హాల్స్, పాఠశాలల అభివృద్ధి, దేవాలయాల పునర్నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో కొత్త రోడ్లు నిర్మించడంతో అవి మోడల్ కాలనీలుగా మారాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సహకారం, స్థానిక నాయకత్వ ఐక్యతతో సమిష్టి కృషి ఫలితంగా వరంగల్ నగరం రూపురేఖలు మారుతున్నాయని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధిస్తామని నమ్మకం వ్యక్తం చేశారు.అభివృద్ధి పనుల విషయంలో ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు చేపడుతున్నప్పటికీ, కొందరు ప్రతిపక్ష నాయకులు వాటిని తమ కృషిగా ప్రచారం చేసుకోవడం సరైంది కాదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పదేళ్ల పాటు అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు నిధులు తీసుకురాలేదని ప్రశ్నించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ఎందుకు విఫలమయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వరంగల్ నగరంలో గత ప్రభుత్వాలు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. అదేవిధంగా నగరంలో భూకబ్జా సమస్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు.తమ పార్టీకి చెందిన వారైనా, తమ పేరును ఉపయోగించుకొని అవకతవకలకు పాల్పడిన వారైనా కఠిన చర్యలు తప్పవని, అలాంటి విషయాలను ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, నాయకులు సత్తు రమేష్, వేణు, రాజు, రమేష్ యాదవ్, సురేష్,కృష్ణ,ఇంజినీరింగ్ అధికారులు ఈఈ రవి కుమార్, డీఈ శ్రీకాంత్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన శివారెడ్డి



నారాయణపేట ఏప్రిల్ 12(లోకల్ గైడ్ న్యూస్)::నారాయణపేట మండలం చిన్న జట్రామ్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 5లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఆదివారం గ్రామ సర్పంచ్ నడిమింటి జ్యోతినాగేష్ ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులను నాణ్యంగా చేపట్టాలని సూచించారు.ఈకార్యక్రమంలో చిట్టెం మాధవరెడ్డి,ఉప సర్పంచ్ రమేష్,వార్డు సభ్యులు,పంచాయితీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సై ట్లతో జాగ్రత్తగా ఉండాలి

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఏప్రిల్ 12(లోకల్ గైడ్ న్యూస్)::ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతుల ను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగల మని ఒక ప్రకటన తెలియజే శారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుం దని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుంద ని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు.జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ గారు తెలిపారు.

## ఇంటర్ లో 96 శాతం ఉత్తీర్ణత సాదించిన కేజీబీవి విద్యార్థులు





నారాయణపేట ఏప్రిల్ 12(లోకల్ గైడ్ న్యూస్):: కృష్ణ మండలం కెజిబిపి పాఠశాలలో 2025 - 26 లో 96 శాతం విద్యా ర్థులు ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ వి అంకిత అప్పిరెడ్డిపల్లి 467 ఫస్ట్ ఇయర్ బైపిసిఎల్ ఎన్ లో లక్ష్మి ఖాన్ దొడ్డి 419 మార్కులు సాధించి తాపర్లుగా నిలిచారు.అలాగే సెకండియర్ ఎంపీసీ లో జి నిషిత దేవరకద్ర 968, సెకండ్ బైపిసి కె రాధిక 989 ముడుమాల్ మార్కులతో తాపర్లుగా నిలిచారు. 2026 లో ఇంటర్ పరీక్షల్లో 127 విద్యార్థులు పరీక్షలు రాస్తే 122 విద్యార్థుల ఉత్తీర్ణుల య్యారు.96 శాతం ఉత్తీర్ణత సాధించారు.



## అంగన్వాడీలో పోషక ఆహార కార్యక్రమం



లోకల్ గైడ్ మద్దూర్: ధమగాన్ పూర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్ 2 దగ్గర గురువారం పోషణ పక్వాడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది తరువాత జ్యోతి



ప్రజ్వల కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో అంగన్వాడీ టీచర్లు కళావతి అనసూయ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పిల్లలకు మొబైల్స్ నుండి దూరంగా ఉంచాలని అవగాహన ఇవ్వడం మరియు పిల్లలకు తల్లిపాలు మరియు ఇంట్లో తయారుచేసిన భోజనం మాత్రమే పెట్టాలని బాలింతలకు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచు నవితమరియు ఉప సర్పంచ్ మొగులమ్మ వార్డ్ నెంబర్లు నరేష్ గ్రామం పంచాయతీసెక్రెటరీ అశోక్ పాల్గొనడం జరిగింది

## ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అండగా ఎమ్మెల్యే మదన్ మోహన్.

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నవీన్ గారికి 75,000 ఆర్థిక సహాయం.




లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12:ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ, అవసరమైన వేళల్లో వెంటనే స్పందించే నాయకత్వం ఎలా ఉండాలో మరోసారి నిరూపించారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారు.ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన ఆత్మకూరి నవీన్ కుమార్ గారు అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. సాధారణ కుటుంబానికి చెందిన నవీన్ గారి కుటుంబం ఇప్పటికే వైద్య ఖర్చులతో ఆర్థికంగా చితికిపోయి తీవ్ర ఆందోళనలో పడింది. కుటుంబ సభ్యులు ఆశ్రయించడానికి మార్గం లేక ఎమ్మెల్యే మదన్ మోహన్ గారిని సంప్రదించారు.విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు, ఆలస్యం చేయకుండా ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా 75,000 రూపాయల ఎల్.ఓ.సి మంజూరు చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్థిక సహాయం అందడంతో నవీన్ గారి చికిత్సకు మార్గం సుగమమైంది.ఇలాంటి క్లిష్ట సమయంలో మా కుటుంబానికి దేవుడిలా నిలిచారు అంటూ నవీన్ గారి కుటంబ సభ్యులు భావోద్వేగంతో ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఎమ్మెల్యే గారి తక్షణ స్పందనను ప్రశంసించారు.ప్రజా సేవనే ధ్యేయంగా తీసుకుని, ప్రతి కుటుంబానికి భరోసాగా నిలుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి సేవా భావం నియోజకవర్గంలో విశేషంగా చర్చనీయాంఅని గ్రామస్తులు కార్యకర్తలు మదన్ మోహన్ కుర్తాజ్ఞాలు తెలిపారు

## సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిది

బండారు శంకర్

కామారెడ్డి జిల్లా కార్యదర్శి



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12:కేంద్ర ప్రభుత్వం 2005లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు యువకులు వజ్రాయుధంగా మలుచుకొని మానవ హక్కులను పరిరక్షించు కోవాలని అఖిలభారత సమాచార హక్కు చట్ట రక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పథకాలు వాటి ఖర్చుల వివరాలు బహిర్గతం చేయడంలో ప్రతి అంశం ప్రజలకు తెలిసే విధంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టింది అని వివరించారు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రవేశద్వారం వద్ద సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలి అందులో సంబంధిత అధికారి హోదా ఫోన్ నెంబర్లు స్పష్టంగా పేర్కొనాలి సమాచారం కోసం కార్యాలయ సమాచార అధికారికి 6(1) ప్రకారము దరఖాస్తు పెట్టుకోవాలి 30 రోజులలో సమాచారం అందించని పక్షంలో ఆపిలేట్ అధికారికి అపిల్ చేసుకోవాలి అప్పటికి సమాచారం ఇవ్వకపోతే సమాచార హక్కు రాష్ట్ర కమిషనర్ కు అప్పిలు చేసుకోవచ్చును ఈ చట్టం గురించి తెలియక విద్యార్థులు యువకులు, కార్యాలయాలు చెట్టు తిరుగుతూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఈ ఈ చట్టం అందరికీ తెలిపేందుకు దోమకొండ మండల కేంద్రంలో కార్యాలయం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు చట్టం కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే 9397312396 నంబర్ను సంప్రదించవచ్చునని ఆయన వివరించ రు

## ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ ప్రభంజనం .

బైపీసీ విభాగము లో 995,994 .

ఎంపీసీ విభాగం లో 992 ,991 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 12 . (లోకల్ గైడ్)రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎస్ఆర్ నల్లగొండ పీజేసీ బ్రాంచ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించారు. ఎంపీసి ఫస్ట్ ఇయర్ లో జీలకుంట్ల నమిక , ఆకవరం శివాని విద్యార్థినులు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర ర్యాంకు సాధించారు. అదే విధంగా కొలగట్ల నవనీత కు 466, శీలం నిశాంత్ కు 465, శ్రీ చరణ్ కు 465, కొప్పు కృత్యకు 465, జోగు మధు కిషోర్ 465 మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారు. అదే విధంగా బైపిసి 1స్ ఇయర్ లో పసుపులేటి కీర్తన 440 మార్కులకి గాను 437 మార్కులు సాధించి స్టేట్ అత్యుత్తమ ర్యాంకు సాధించింది. అదే విధంగా కన్నెకంటి శ్రీనిధి 436, వేముల వికాస్ కి 434, మేక సౌమ్య 432 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను నర్సింగ్ సాయి కిరణ్ 995 మార్కులు సాధించి స్టేట్ ర్యాంకు సాధించారు. అలకుంట్ల అనూష కు 994, ఎంపీసీ విభాగంలో ఎర్ర మాద జ్ఞానేశ్వర్ 992 మార్కులు సాధించాడు. వీరమళ్ళ రమ్య 991, కాసర్ల శ్వేతకు 990, గంధమల్ల విష్ణు వర్ధన్988, పువటి సాయి ప్రతాప్ 987 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. విద్యార్థులను ఎస్ ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఏనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్ రెడ్డి సీఈఓ సురేందర్ రెడ్డి, ఎకడమిక్ డీన్ భరత్ రెడ్డి నల్లగొండ జోనల్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ మనోజ్ రెడ్డి అధ్యాపకులు అభినందించారు.

## హిందూ సమ్మేళనానికి భారీ ఎత్తున తరలిరావాలి.

శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులకు ఆహ్వాన పత్రిక అందజేసిన నిర్వాహకులు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 12 (లోకల్ గైడ్ ):హిందూ ఐక్యతను బలోపేతం చేయడం,సాంప్రదాయ విలువలను కాపాడడమే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమ్మేళన కమిటీ అధ్యక్షులు బి. కుమార్ తెలిపారు. ఈ నెల 19వ తేది సాయంత్రం 5:30 గంటలకు రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్‌లోని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సి.చంద్రమౌళి గౌడ్, బండారి బాలకృష్ణ,తెలిపారు.ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులకు హిందూ సమ్మేళన ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు, భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. హిందూ సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, సాంస్కృతిక పరిరక్షణపై అవగాహన కల్పించడం ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగాశ్రీశ్రీశ్రీ శంకర్ స్వామీజీ శ్రీమాణికేశ మహాసంస్థానం దామర్చేడ్,తెలంగాణ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు, బ్రహ్మర్షి రేవల్లి రాజుశర్మ చండీ ఉపాసకులు భక్తిటీవీ కోటి దీపోత్సవ ప్రధాన పురోహితులు,ముఖ్య వక్త డాక్టర్.వేద ప్రకాష్,మహిళ భక్త జి.ప్రసన్నలక్ష్మి,ప్రముఖులు పాల్గొని హిందూ ధర్మ పరిరక్షణ,సంస్కృతి గొప్పతనం,యువత బాధ్యతలపై ప్రసంగాలు చేయనున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.భద్రతా చర్యలు, పార్కింగ్ సదుపాయాలు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించేందుకు నిర్వాహకులు చర్యలు చేపడుతున్నారు. సమ్మేళనం శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నారు.ఈ నేపథ్యంలో బుద్వేల్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు కోరని శ్యామ్,కోరని నరేందర్,దేవులపల్లి భాస్కరరావు, ఓగిరాల హరికిషన్,ఎం. సురేష్,రమేష్,రిపోర్టర్ రామకృష్ణ,రాజేందర్,నర్సింగ్ రావు, దయానంద్,సమ్మేళనం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పీ.ఆర్.టీ.యు భవన్ లో మాజీ ఎమ్మెల్సీ పీ.ఆర్.టీ.యు వ్యవస్థాపకులు దివంగత సామినేని హిమవంతరావు విగ్రహావిష్కరణ చేసిన మంత్రి తుమ్మల




.మంత్రి తుమ్మల కామెంట్స్

ఖమ్మం :లోకల్ గైడ్ :.పీ ఆర్.టి. యు వ్యవస్థాపక సభ్యుడు సామినేని హిమవంతరావు ఖమ్మం జిల్లాలో తనదైన ముద్ర ఉపాధ్యాయుడు గా క్రమశిక్షణకు మారు పేరుతో నిబద్దత నిజాయితీ గా నిలిచారుఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బాటలు వేశారుతెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు గా ఎన్టీఆర్ గారి ఆశయాలకు అనుగుణంగా పని చేసిన నిజాయితీ గల నాయకుడ. ఖమ్మం మార్కెట్ చైర్మన్ గా రైతాంగానికి అండగా నిలిచారు..సామినేని హిమవంతరావు విగ్రహావిష్కరణ చేయడం ఎంతో గౌరవంగా ఉంది.

## తెలంగాణ రాష్ట్ర ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఎస్ఆర్ శ్రీ గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో ఎస్ఆర్ శ్రీ గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు విశిష్టమైన ప్రతిభ కనబరిచారు. పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక, విద్యార్థుల నిరంతర కృషి, తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల ప్రోత్సాహం వల్ల ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

### జూనియర్ ఇంటర్ ఫలితాలు:

ఎంపీసీ, బైపీసీ, ఎంపీఈసీ, సీఈసీ విభాగాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో ఎ. శ్రీ యుక్త (469), డి.-ాయి రోహిత్ (468), బి. సహస్ర (468), మహావీర్ (468), కె. ధృశ్విక (468), పి. జీవిత (468) అగ్రస్థానాల్లో నిలిచారు.బైపీసీ విభాగంలో జె. మహా (439), బి. సింధుబాయి (438), వి. శ్రీవాణి (438) ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఎంపీఈసీ విభాగంలో సవితా కుమారి, దివ్య కచావ్ (496) అత్యధిక మార్కులు సాధించారు.సీఈసీ విభాగంలో ఇ. శివలత, సభబియా ప్రవీణ్ (494) అగ్రస్థానాల్లో నిలిచారు.ఇతర అనేక మంది విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించి సంస్థకు గౌరవం తీసుకువచ్చారు.

### సీనియర్ ఇంటర్ ఫలితాలు:

సీనియర్ ఇంటర్‌లో కూడా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ విభాగంలో కె. రోహిణి, సి.హెచ్. ప్రియరెనా రూత్ (996), ఎమ్. స్నిగ్ధ, కె. శ్రీవల్లి (994) అద్భుత ఫలితాలు సాధించారు.బైపీసీ విభాగంలో జోబియా ఫాతిమా (994) ప్రతిభ చూపింది.ఎంపీఈసీ విభాగంలో పి. వికాస్ కుమార్ (992) మంచి ఫలితం సాధించారు.సీఈసీ విభాగంలో రాశి కుమారి, ఎస్.డి. నజీన్ (981) విశిష్ట మార్కులు సాధించారు.ఇంకా అనేక మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.ఈ సందర్భంగా ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, సూక్ష్మ ప్రణాళికతో బోధన అందించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని సంస్థ నిర్వాహకులు తెలిపారు.సంస్థ డైరెక్టర్ ఎ. సంతోష్ రెడ్డి, డీజీఎం బి. భగవాన్ రెడ్డి, అకాడమిక్ డీన్ కె. శ్రీనివాస్, జోనల్ ఇన్‌చార్జ్ నరేష్ ప్రిన్సిపాల్‌లు, బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## విద్యుత్ ఆర్టిజన్ సమ్మెకు మద్దతు, టి యు సి హెచ్

కామ్రేడ్ కొత్తపల్లి రవికామ్రేడ్ అశోక్‌కామ్రేడ్ ఏ వెంకన్న ఆర్ మధుసూదన్ రెడ్డి




ఖమ్మం :లోకల్ గైడ్ :విద్యుత్ ఆర్టిజన్, కార్మికుల ఐదు రోజుల సమ్మెకు మద్దతుగా ఈరోజు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా,, ఆధ్వర్యంలో ఇల్లెందు కామ్రేడ్ ఎల్లన్న ఎల్లన్న భవనంలో, జరిగిన సమావేశంలో, రాష్ట్ర నాయకులు, కామ్రేడ్, కొత్తపల్లి రవి, కామ్రేడ్ అశోక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఏ వెంకన్న, కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి షేక్ యాకుబ్, షావలి, మాట్లాడారు. కామ్రేడ్ సివై పుల్లయ్య జిల్లా సహకార దర్శి నూపా భాస్కర్, జిల్లా, జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ వై గోపాల్ రావు, నాయకులు కామ్రేడ్,బోస్, ఖమ్మం జిల్లా నాయకులు కామ్రేడ్ లాల్మియా, కామ్రేడ్ కోయల శ్రీను, ఇల్లందు ఏరియా కార్యదర్శి కామ్రేడ్ మల్లెల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు శ్రీరామోజి శేషయ్య, ఏరియా కమిటీ నాయకులు బొల్లి రవి వేముల గురునాథం పాల్గొన్నారు

## బాలికల ఆరోగ్య భవిష్యత్తుకు రక్షణ కవచం హెచ్.పి.వి. వ్యాక్సినేషన్‌లో ఖమ్మం అగ్రగామి

హెచ్.పి.వి. టీకా తీసుకొని గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేద్దాం

సర్వికల్ క్యాన్సర్ నివారణ వాక్సినేషన్ లో ఖమ్మం ముందంజ ప్రజారోగ్య రంగంలో మైలురాయి



ఖమ్మం, ఏప్రిల్ -12: లోకల్ గైడ్ :మహిళల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే వ్యాధుల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి కారణంగా ప్రతి సంవత్సరం అనేక కుటుంబాలు బాధను అనుభవిస్తున్నాయి. హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించడం ద్వారా ఈ ప్రమాదాన్ని ముందుగానే తగ్గించే దిశగా ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమం ప్రజారోగ్య రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. బాలికల ఆరోగ్య రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోంది.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమర్థ నాయకత్వం, నిరంతర పర్యవేక్షణతో ఖమ్మం జిల్లాలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రతి అర్హత కలిగిన బాలికను గుర్తించి, వారికి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం, ప్రతి దశలో పర్యవేక్షణ జరగడం వల్ల కార్యక్రమం విజయవంతమైంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే “జిల్లా ఫస్ట్”గా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందింది.ఏప్రిల్ 10 నాటి నివేదిక ప్రకారం జిల్లాలో ఇప్పటి వరకు 3,040 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం ద్వారా లక్ష్య సాధన దిశగా దృఢంగా అడుగులుపడుతున్నాయి. ఒకే రోజులో 33 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం కూడా ఆరోగ్య శాఖ సిబ్బంది కృషిని ప్రతిబింబిస్తోంది. ప్రతి బాలిక ఆరోగ్య భద్రత కోసం పనిచేసిన సమిష్టి కృషి.హెచ్.పి.వి. వైరస్ వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మాత్రమే కాకుండా మరికొన్ని ప్రమాదకర క్యాన్సర్లు కూడా తగ్గుతాయి. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను మాత్రమే కాకుండా అనల్, వజైనల్, గొంతు క్యాన్సర్ వంటి సుమారు ఆరు రకాల క్యాన్సర్లు నుంచి రక్షణ పొందవచ్చు. చిన్న వయస్సు (14-15 ఏళ్లలో)లోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల శరీరంలో బలమైన యాంటీబాడీలు ఏర్పడి దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి లభిస్తుంది. దీని వల్ల భవిష్యత్‌లో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య శాఖ సమర్థవంతంగా పని చేసింది.ప్రపంచవ్యాప్తంగా అనేకమంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకున్న నేపథ్యంలో, ఇది పూర్తిగా సురక్షితమైనదని వైద్యపరంగా నిరూపితమైంది. ఈ విశ్వాసాన్ని ప్రజల్లో పెంపొందించడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ప్రారంభంలో ఉన్న సందేహాలను తొలగిస్తూ తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫలితంగా తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ బాలికలకు వ్యాక్సిన్ వేయించేందుకు ఆసక్తి చూపించారు. ఈ విశ్వాసమే ఈ కార్యక్రమ విజయానికి బలమైన పునాది అయింది.వ్యాక్సినేషన్ ప్రక్రియలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది. వ్యాక్సిన్ తీసుకునే ముందు భోజనం చేయడం తప్పనిసరి చేయడం, తల్లిదండ్రుల సమక్షంలోనే వ్యాక్సిన్ ఇవ్వడం వంటి నియమాలను ఖచ్చితంగా అమలు చేస్తున్నారు. అలాగే అర్హత ప్రమాణాలను స్పష్టంగా తెలియజేసి, అనర్హులకు వ్యాక్సిన్ ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ విధమైన కట్టుదిట్టమైన నియమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి.ఈ వ్యాక్సిన్ పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉండటం ఒక ముఖ్యమైన అంశం. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లలో, 24 గంటల వైద్య కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బాలికలు కూడా ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఈ సేవలను పొందగలుగుతున్నారు. ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా సమాజ ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కువ మంది వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ భారాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు రక్షణ కల్పించడం సాధ్యమవుతోంది. ఖమ్మం జిల్లా ఈ దిశగా తీసుకున్న చర్యలు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.“నివారణ చికిత్స కంటే మిన్న” అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ ఖమ్మం జిల్లా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. బాలికల ఆరోగ్య భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ప్రతి కుటుంబానికి నమ్మకాన్ని, భరోసాను అందిస్తోంది. తల్లిదండ్రులు తమ ఆడబిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## ఇంటర్ ఫలితాల్లో మండలానికి గర్వకారణంగా నిలిచిన అక్కాచెల్లెళ్లు



చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న బిట్రగుంట సోదరీమణులు తమ అద్భుత ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. మండలానికి చెందిన బిట్రగుంట క్రాంతి కుమార్, ఝాన్సీ దంపతుల కుమార్తెలైన తనుస్య, లాస్యలహరి చదువులో రాణిస్తూ అగ్రస్థానాలు సాధిస్తున్నారు. పెద్ద కుమార్తె తనుస్య ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 986/1000 మార్కులు సాధించి కళాశాల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. గత ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కాలేజ్ టాపర్‌గా నిలిచిన ఆమె, అదే పట్టుదలను కొనసాగిస్తూ మరోసారి ప్రతిభ చాటింది. ఇదే సమయంలో చిన్న కుమార్తె లాస్యలహరి కూడా రికార్డు స్థాయి మార్కులతో ముందుకు దూసుకుపోతోంది. పదవ తరగతిలో 564/600 మార్కులు సాధించి చర్ల మండల టాపర్‌గా నిలిచిన ఆమె, ప్రస్తుతం ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 465/470 మార్కులతో కళాశాల ప్రథమ స్థానాన్ని సాధించింది. ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను పొందుతూ అక్కాచెల్లెళ్లిద్దరూ ఒకరిని మించి ఒకరు రాణించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కుమార్తెల విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తుండగా, పలువురు ప్రముఖులు ఈ సోదరీమణులను అభినందిస్తున్నారు.

## పోటీ పరీక్షలకు సన్నద్ధులయ్యే విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తాం

రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన పాత పోలీస్ స్టేషన్‌ను పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం గ్రంథాలయంగా రూపొందించినట్లు రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి తెలిపారు.కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలోని పాత పోలీస్ స్టేషన్‌ను ఆధునిక సదుపాయాలతో గ్రంథాలయంగా అభివృద్ధి చేసి,పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువత కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ గ్రంథాలయాన్ని ఆదివారం రాష్ట్ర డిజిపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిజిపి



మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు మెరుగైన చదువు వాతావరణం కల్పించడం,పోటీ పరీక్షల్లో విజయాన్ని సాధించేందుకు అవసరమైన వనరులు అందించడమే లక్ష్యంగా ఈ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు,సాధన మెటీరియల్,ప్రస్తుత వ్యవహారాల పుస్తకాలు,వ్యక్తిత్వ వికాసానికి ఉపయోగపడే గ్రంథాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ప్రశాంతమైన చదువు వాతావరణంతో పాటు,యువతకు ఉపయుక్తమైన అన్ని సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి నితికా పంత్,ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్,రెబ్బెన సిఐ సంజయ్,ఎస్ఐ వెంకటకృష్ణ పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో గీతాంజలి విద్యార్థుల విజయ దుందుభి.



B. KAVERI

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 12. (లోకల్ గైడ్) ఇంటర్ ఫలితాలలో నల్లగొండ పట్టణానికి చెందిన గీతాంజలి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు . ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బి .అర్చిత 994. వి .శ్వేత, 993, ఆర్. ప్రశ్శిత 993, బి .శ్రీవిద్య 992, కే .ఉమారాణి992, ఎస్ .సాయి మాధురి 991, నిఖిల్ కుమార్ 991, ఎస్ జగదీష్ 990 మార్కులు సాధించారు బైపిసి విభాగంలో ఆర్. ప్రవళిక 988, కే హీరోనిక రాణి 988, డి .చరణ్ తేజ 987, టి .సింధు 981, ఏం. మంజుల 981, ఎల్ మీనా 980 మార్కులతో విజయ గందుభి మోగించారు. ఇంటర్ పద్మ సంవత్సరం ఎంపీసీలో సిహెచ్. సందీప్ రెడ్డి 466,షేక్ సానియా 466, ఎస్ .తులసి 466, ఎన్. వంశీ ,465 బి. శైలజ 465, బైపీసీలో బి. నవ్య 437 ,కె. అంజలి 436, సిహెచ్ .వరలక్ష్మి 436, ఎన్. అనూష 436, జి. హానీ వర్షిత 435 మార్కులు సాధించి గీతాంజలి మరొకసారి అగ్రగామిగా నిలిపారు. పోతావా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ టీ నరేందర్ రెడ్డి డైరెక్టర్ సిహెచ్ మల్లారెడ్డి ఏ విమోచనారెడ్డి కె రాజేందర్రెడ్డి ఏ జనార్దన్ రెడ్డి ఆధ్యాపక బృందం అభినందించారు.



SRI CHARAN

II - MPC (993)

## ఇంటర్మీడియట్ ఫలితాలలో వి ఆర్ కె జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




(లోకల్ గైడ్)ఆదివారం ప్రకటించినటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో విఆర్కే జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం జరిగి మంచి మార్కులను సాధించడం జరిగింది. ఈ ఫలితాలలో నవోదయ బైపిసి సెకండియర్ 994/1000 ,పి మైథిలి ఎంపీసీ సెకండ్ ఇయర్-993/1000, ఎం అనన్య సీఈసీ సెకండియర్ 982/1000,, ఎం అఖిల ఎం పి హెచ్ డబ్ల్యు ద్వితీయ సంవత్సరంలో 987/1000, నాష్ట్ర జమ ఎంపీసీ మొదటి సంవత్సరం-466/470, శిరీష బైపీసీ మొదటి సంవత్సరం - 436/440,జోబియా తన్వీర్ బైపీసీమొదటి సంవత్సరం- 435/440,మదీనా సీఈసీ -483/500 వీరితోపాటు చాలామంది విద్యార్థులకు 900 కి పైగా మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులకు కళాశాల సీఈవో కరస్పాండెంట్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి అభినందనలు తెలపడం జరిగింది. ఇంతటి ప్రతిభా కనబరచడానికి దోహదం చేసినటువంటి కళాశాల అధ్యాపకులకు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శంకర్, నరేష్ , డీన్ నవీన్ కుమార్, కోఆర్డినేటర్ దత్తాత్రి, శ్రీధర్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ ఒక ఉద్యమంగా సాగించాలి.......

రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి...

డిజిపి బి శివధర్ రెడ్డి





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లైవ్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపట్టాలని రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క పౌరుడు విధిగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి అన్నారు.బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బెల్లంపల్లి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర డిజిపి,ఐజీ చంద్రశేఖర్ రెడ్డి,రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జాయింట్ కలెక్టర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతు రోడ్డు ప్రమాదాల నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా కొనసాగించాలని అన్నారు .ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు ఒక సామాజిక సమస్యగా మారాయని, వాటిపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని,ప్రాణాల కంటే విలువైంది మరొకటి లేదని పేర్కొన్నారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం మాత్రమే కాకుండా సరిగా బిగించుకోవాలని,నాలుగు చక్రాల వాహనదారులు డ్రైవర్‌తో పాటు అందరు సీట్‌బెల్ట్ లు ధరించాలని సూచించారు.అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం,డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం,అధిక వేగం,అధిక లోడింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు.వాహనాలకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు ఎల్లప్పుడు తమ వద్ద కలిగి ఉండాలని తెలిపారు.ప్రత్యేకంగా ఆటో డ్రైవర్లు పాటించాల్సిన నియమాలను వివరించారు.ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరుగుతుందని,ప్రమాదం జరిగితే కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం ఉంటుందని అవగాహన కల్పించారు.అనంతరం డిసిపి మాట్లాడుతు రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాకుండా ప్రభుత్వ సమగ్ర విధానంలో భాగమని తెలిపారు.99రోజుల యాక్సిడెంట్స్ ఫ్రీ డ్రైవ్ లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెవెన్యూ,ట్రాన్స్‌పోర్ట్,ఎక్సైజ్ తదితర శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో రహదారి భద్రత కమిటీలు ఏర్పాటు చేసి,ఎక్కడా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉద్యమ స్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు.మన గ్రామంలో,కాలనీలో ఒక్క ప్రాణం కూడా ప్రమాదంలో కోల్పోకూడదు అనే సంకల్పంతో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన డ్రైవర్లకు డీజీపీ చేతుల మీదుగా కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,మంచిర్యాల ఎసిపి ప్రకాష్,బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు,బెల్లంపల్లి సబ్ డివిజన్ సిఐలు,ఎస్ఐలు,ఆర్ఐలు సుమారు 200మంది పోలీసులు,సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ వినియోగం అవగాహనకై హెల్మెట్ చౌక్ ప్రారంభం....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)అలైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ పట్టణంలోని చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన భారీ హెల్మెట్ ఆకార నిర్మాణం హెల్మెట్ చౌక్ ను రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రోడ్డు ప్రమాదాల నివారణకై,ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే సందేశాన్ని ప్రజల్లో బలంగా చేరవేయాలన్న లక్ష్యంతో ఈ ప్రత్యేక నిర్మాణాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.హెల్మెట్ వినియోగం ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని,ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచేందుకు ఈ హెల్మెట్ చౌక్ ఒక ప్రతీకగా నిలుస్తుందని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తమ భద్రతకు అత్యవసరమని సూచించారు.రోడ్డు నియమాలను పాటించడం ద్వారా మన ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి నితికా పంత్,ఎఎస్పి చిత్తరంజన్,సిఐ బాలాజీ వరప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేటు ఫీజుతో కేయు డిగ్రీ ఫీజు చెల్లించవచ్చు....




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ1,2,3,4,5,6 సెమిస్టర్ల పరీక్ష ఫీజు చెల్లించుటకు 250రూపాయల అపరాధ రుసుముతో ఈనెల13వరకు ఉదయం11గంటల వరకు అవకాశం ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలనుకునే విద్యార్థులు సోమవారం ఉదయం 11గంటల లోపు కళాశాలలోని రూమ్ నెంబర్1లో సంప్రదించాలని సూచించారు.ఈనెల 20నుండి సెమిస్టర్ పరీక్షలు ఉంటాయని,ఇప్పటికే ఫీజు చెల్లింపు గడువు ముగియగా పలువురు ప్రిన్సిపాల్ ల అభ్యర్థన మేరకు యూనివర్సిటీ వారు సోమవారం ఒక్కరోజు ఉదయం 11గంటల వరకు అవకాశం ఇచ్చారని ప్రిన్సిపాల్ తెలిపారు.మరిన్ని వివరాలకు 9959269975 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.

## కన్నుల పండుగగా శ్రీ భావిగి భద్రేశ్వరుని బ్రహ్మోత్సవాలు.

- 3వ రోజు వైభవంగా సాగిన స్వామి వారి పల్లకి సేవా.
- పల్లకి సేవలో ఆలయ కమిటీ సభ్యులు.

భద్రేశ్వరున్ని దర్శనం కోసం భారీగా తరలివచ్చిన భక్తులు.




లోకల్ గైడ్/తాండూర్: తాండూరు పట్టణంలోని భావిగి భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మూడవరోజు కన్నుల పండుగగా కొనసాగాయి. జాతర ఉత్సవాల సందర్భంగా దేవాలయంలో కొలువుదీరిన భద్రేశ్వరుడు నిత్యపూజలందుకుంటున్నాడు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి రోజు పల్లకి సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రత్యేక అలంకరణలో ముస్తాబైన స్వామి వారికి దేవాలయ జాతర ఉత్సవాల కమిటీ అధ్యక్షులు మేడి మహేష్, ఈవో శేఖర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం నుంచి పల్లకి సేవ ఊరేగింపును కొనసాగించారు. విద్యుత్ దీపాలు, టపాసులు వెలుగుల్లో భద్రేశ్వరుడు దేదివ్యమానంగా వెలిగిపోయారు. పల్లకి సేవ ముందు భజన కీర్తనలతో పాటు కళాకారుల నృత్య ప్రదర్శనలు, సంప్రాదాయవిన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆలయం నుంచి ప్రారంభమైన పల్లకి సేవ రాచన్న దేవాలయం వరకు కొనసాగి ,అక్కడి నుంచి తిరిగి ఆలయానికి చేరుకుంది. మరోవైపు జాతర ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవవేడుక ఆదివారం రాత్రి లంకాదాహన వేడుకలను నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా పల్లకి సేవలో పాల్గొన్న భక్తులందరికీ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. భద్రేశ్వరుని కృప తాండూరు భక్తులపై మెండుగా ఉండాలని స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. అంతకుముందు దేవాలయ జాతర ఉత్సవ కమిటి సభ్యులు, మహిళ సమాజం సభ్యులు సునీతా సంపత్ను ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి.

- ఆశయాలు ఉన్నతంగా ఉంటేనే భవిష్యత్తు ప్రకాశవంతం.
- మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి
- సింధూ కళా శాలలో ఉత్సాహంగా ఏ రీల్ ఆఫ్ మెమోరీస్.




లోకల్ గైడ్/తాండూర్: విద్యార్థులే సమాజానికి సుపౌరులు కాబట్టి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని సింధూ డిగ్రీకాలేజీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు..ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. తాండూర్ పట్టణంలోని తులసీ గార్డెన్లో సింధూస్ బయోస్కోప్ - ఏరీల్ ఆఫ్ మెమోరీస్ పేరుతో ఉత్సహంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి, కాలేజీ వ్యవస్థాపకులు వి.రంగారావు. ప్రిన్సిపల్ విజయదేవిలతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నీరజా బాల్రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం కళాశాల వ్యవస్థాపకులు వి. రంగారావు, ప్రిన్సిపల్ విజయాదేవి, పి.అమరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ.. ఉన్నత లక్ష్యాలే భవిష్యత్తును నిర్ణయిస్తాయని అన్నారు. అందుకోసం ఇప్పటినుంచే నిర్దిష్టమైన లక్ష్యాలతో జీవితంలో ముందుకు సాగాలని అభిలాషించారు. మరోవైపు విద్యార్థులు సింధూస్ బయోస్కోప్-ఏ రీల్ ఆఫ్ మెమోరీస్లో భాగంగా నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ప్రదర్శనలతో ఆకట్టు కున్నారు. జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మైమరిచిపోయారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు ట్రోఫీలు, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సామాజిక మార్పు కోసం పోరాడిన మహానేత జ్యోతిరావు పూలే.

- బడుగు బలహీన వర్గాల కోసం పూలే చేసిన కృషి మరువలేనిది.
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ.
- ఘనంగా పూలే 199 వ జయంతి వేడుకలు.



లోకల్ గైడ్/తాండూర్:సమాజంలో కుల, మత, వర్గ, వర్ణభేదం లేకుండా అందరం మనుషులమేనని సామాజిక మార్పు కోసం అహర్నిశలు పోరాడిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అని వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొడికంటి మల్లికార్జున్ మాదిగ పేర్కొన్నారు. శనివారం పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళు లర్పించారు. అనంతరం మల్లికార్జున్ మాదిగ, స్వామి దాస్ మాదిగ మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాడిన యోధుడు విద్య ద్వారానే పేదల అభివృద్ధి సాధ్యమని నమ్మి పేదలకు విద్యను అందించిన సేవ మూర్తులు మహాత్మా జ్యోతి రావు పూలే (సావిత్రి బాయ్ పూలే) అని అన్నారు.మహాత్మా జ్యోతి రావు పూలే, సావిత్రి బాయ్ పూలే ఈ దేశ పేద ప్రజల కోసం స్త్రీల విముక్తి కోసం, అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు.నేడు భారత దేశంలో స్త్రీల అన్ని రంగాల్లో పురుషులతో పాటు రాణిస్తున్నారు అంటే పూలే దంపతులు ఆనాడు చేసిన పోరాటం ద్వారానే అని కొనియాడారు. పూలే దంపతుమ చరిత్రను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం అందరూ మహనీయుల జయంతి వర్ధంతి వేడుకలను జనగాం గ్రామంలో జరుపుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి రమేష్,చెక్కల శివప్ప, కుంటిగల్ల అంతప్ప, చాకలి నర్సులు, చుక్క గోపాల్, బుల్ల మల్లేష్, మక్త నర్సింలు, తోగిర్ష అంజిలప్ప, బుల్ల శ్రీశైలం, నగారం ప్రశాంత్, గానుగు నర్సింలు, మక్త శివ కుమార్, పెయింటర్ మల్లికార్జున్ అరవింద్,పిల్లి వెంకటప్ప,గుమ్మడి నర్సులు, పట్నం రాజేష్, గుమ్మడి చిన్న, గుమ్మడి రాములు,ఇస్సాకు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడిపై దాడి పట్టించుకోని పోలీసులు.



లోకల్ గైడ్/వికారాబాద్: దివ్యాంగుడిపై దాడి చేసి అతని చెయ్యి విరగగొట్టిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు డిమాండ్ చేశారు. వికారాబాద్ మండలం మద్గుల్ చిట్టెంపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు జీడిమళ్ళ లక్ష్మయ్యపై అదే గ్రామానికి చెందిన జీడిమళ్ళ మల్లేశం స్థలం వివాదం నేపథ్యంలో దాడి చేసినట్లు తెలిపారు. లక్ష్మయ్య చేతిలో ఉన్న కర్రను లాక్కొని అదే కర్రతో దాడి చేయడంతో అతని ఎడమ చెయ్యి విరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం బాధితుడు వికారాబాద్‌లోని ఈషా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటనపై బాధితుడు పలుమార్లు వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఈ విషయం తెలుసుకున్న దివ్యాంగ సంఘం నాయకులు ఆసుపత్రిలో లక్ష్మయ్యను పరామర్శించారు. అనంతరం దాడి చేసిన వ్యక్తిపై దివ్యాంగుల హక్కుల చట్టం2016 ప్రకారం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుధీర్, జిల్లా అధ్యక్షుడు చెంద్రయ్య, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు నరేష్, నాయకులు చారి, గణేష్, రాజశేఖర్, హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్న బి జె పి

-పోటు రంగారావు పైన పెట్టిన దేశ ద్రోహం కేసు ఎత్తివేయాలి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 12 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణచివేచే దుశ్చర్యలకు పాల్పడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లిలో కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పై దేశ ద్రోహం కేసు పెట్టి 22వ తేదీన కోర్టుకు హాజరు కావాలని ఎనఐఏ నోటీస్ జారీ చేయడం ప్రశ్నించే గొంతుకలను అణచటమేనన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, నిర్బంధ నిరంకుశ చేస్తుందని, ప్రజల హక్కులపై మాట్లాడే ప్రతిపక్షాలను ముఖ్యంగా వామపక్షాలపై కేసులు, జైళ్ల వంటి నిర్బంధాలు పెడుతుందన్నారు. బిజెపి పాలనలో ప్రజా పక్షాన నిలుస్తున్న అభ్యుదయ వాదులు. కమ్యూనిస్టు, వామపక్ష నాయకులకు భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులు, పేదలకు అండగా ఉండే వారిని మావోయిస్టుల పేరుతో మట్టు పెడుతున్నారన్నారు. ప్రజా సమస్యలే పరిష్కార లక్ష్యంగా పనిచేసే వామపక్ష కమ్యూనిస్టు నాయకులను అర్బన్ నక్సలైట్లుగా చిత్రీకరించి వేరి పడేస్తాం అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బహిరంగంగా ప్రకటించటం సిగ్గుచేటన్నారు. కేంద్రం తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు. దానిలో భాగంగానే మాస్ లైన్ నేత పోటు రంగారావు పై అక్రమ కేసుపై నోటీసు ఇచ్చారని, దానిని తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, భానోత్ బన్సీలాల్, ముక్కా సీతారాములు, తుమోజు రామ్మూర్తి, మద్దెల నాగయ్య, కేశగాని రామ్మూర్తి, దాసరి మల్లయ్య, రవి, శోభన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## యువతను క్రీడల వైపు మళ్ళించడమే మోదీ లక్ష్యం

కొందుర్గులో అట్టహాసంగా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం ప్రారంభం





లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు: కొందుర్గు మండల కేంద్రంలో బిజెపి కొందుర్గు, చౌదరిగూడ మండలాల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, ఎదిర రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు అందే బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఆరోగ్య భరత్ నిర్మాణంలో బాగంగా ప్రధాని శ్రీ నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా క్రీడా సంసద్ ను ప్రారంభించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తించి వారికి ప్రోత్సాహం ఇవ్వాలన్న ఉద్దేశంతో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో లాంటి ఆటలను ఆడించడం జరుగుతుంది. మండల స్థాయిలో గెలిచిన వారు నియోజక వర్గంలో,నియోజకవర్గంలో గెలిచిన వారు పార్లమెంట్ స్థాయిలో ఆడే అవకాశం కలదు. పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్స్, పార్లమెంట్ స్థాయిలో గెలిచిన వారికి ఆర్థిక ప్రోత్సాహకం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కక్కునూరు వెంకటేష్ గుప్తా, సంసద్ ఖేల్ షాద్నగర్ కోఆర్డినేటర్ వంశీ, షాద్నగర్ 9వ వార్డు కౌన్సిలర్ పేట అశోక్, కందూరి మనోహర్ రెడ్డి, బోయ శంకర్, బోయ కురుమయ్య, కొమరబండ శ్రీశైలం, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి నవీన్ మాల, కార్తిక్ యాదవ్, ఎర్ర రవి, గాలి శివ, చింతం సురేష్, కారుకొండ సుధాకర్, రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస్, నర్సింలు, గడమీద రవి, మరియు క్రిడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞత తెలిపిన వచ్చ తండావాసులు



( లోకల్ గైడ్ షాద్ నగర్) జిల్లెడ్ చౌదరి గూడ మండలం లో వచ్య తండ గ్రామపంచాయతీ గల హేమ్లా నాయక్ తాండ లో మంచి నీటి సమస్య ఉన్నదని గౌరవ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి గారి దృష్టి కి తీసికెళ్లిన గ్రామ సర్పంచ్ రవి నాయక్, ఉప సర్పంచ్ కిషన్ నాయక్ లు గ్రామ ప్రజలు యిబ్బంది రావొద్దని వెంబడే సొంత నిధులతొ గ్రామం లో బోర్ పనులు మొదలు పెట్టడం జరిగింది గ్రామ ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ.... మా గ్రామం నీటి సమస్య కు బోర్ వేయడం పట్ల నవీన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాము అని తెలిపారు... ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ రవి నాయక్, ముష్టిపల్లి సర్పంచ్ కన్న జంగయ్య, ఎల్క్ చర్ల సర్పంచ్ సోని శేఖర్,జ్యోతి శ్రీనివాస్,విశ్వనాథ్ పూర్ సర్పంచ్ సుండు శ్రీలత రాములు,ఉప సర్పంచ్ లు కిషన్ నాయక్, గుడిసె బాలరాజ్,కొందుర్గు మండల జడ్పీటీసీ తనయుడు ఏదిరా రామకృష్ణ, నాయకులు దీ. రవీందర్ రెడ్డి మాజీ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు,మాజీ సర్పంచ్ హరినాయక్,మాజీ ఎంపీటీసీ రమేష్, ఏదిరా నర్సింలు, మాన్యా నాయక్, కుమార్,రమేష్,వినోద్ నాయక్, లతీఫ్,రాంచేందర్, లక్ష్మణ్, లక్ష్మమ్మ, చెందర్ నాయక్, గోపాల్ నాయక్, రెడ్యానాయక్, గోపాల్ నాయక్, మోతిల్ నాయక్, విట్టల్ నాయక్, పొమ్య నాయక్, మన్సింగ్ నాయక్, బాబూనాయక్, శ్రీను నాయక్, పాండు నాయక్, రాజు నాయక్, లాలు నాయక్, కృష్ణ నాయక్, కిసాన్, మహేష్ కుమార్, రమేష్ నాయక్, ఎండీ. అజిమ్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటుక బట్టీ కార్మికులకు హీట్ వేవ్ కిట్ల పంపిణీ.



( లోకల్ గైడ్ షాద్ నగర్)తీవ్రమైన ఎండలు మరియు హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో – డొనేట్ కార్ట్ మరియు సిజిఐ సంస్థల మద్దతుతో బుర్గుల, నెరేళ్లచెరువు, ముచ్చొనిగూడ తండా, కడియాల కుంట తండా పరిధిలోని 5 ఇటుక బట్టీల కార్మికులకు హీట్ వేవ్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.కిట్ లో కుటుంబానికి ఒక దోమతేర, కార్మికుల అందరి చెప్పులు, టోపీలు, వాటర్ బాటిల్, చేతి తువల, హైడ్రేషన్ పౌడర్ మరియు పిల్లల అందరికీ బట్టలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డొనేట్ కార్ట్ సంస్థ నుండి శ్రావణి, సి జి ఐ కార్పొరేట్ సంస్థ నుండి 33 మంది వాలంటీర్లు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కార్మికులకు అవగాహన కల్పిస్తూ, కిట్‌లోని వస్తువులను ఎలా ఉపయోగించాలోహీట్ వేవ్ నుండి ఎలా రక్షించుకోవాలోవేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం యొక్క ప్రాముఖ్యత విషయాలపై వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ బృందం సభ్యులు మురళీ కృష్ణ, శంకర్ యాదవ్ డ్యాగా, శ్రీకాంత్, కార్తిక్, ప్రగతి, లావణ్య, శ్రుతి వాలంటీర్లు శ్రీనాథ్, మౌనిక పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సమాజంలోని కార్మిక వర్గాల సంక్షేమానికి తన కట్టుబాటును మరోసారి చాటుకుంది.

# దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి..

అర్హులైన అందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం..

ఆయిల్ ఫాం సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి..

- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు .



సుల్తానాబాద్ ,ఏప్రిల్.12.(లోకల్ గైడ్)ఎలిగేడు మండలం, బురహన్మియపేట గ్రామంలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గుజ్జుల రవళి - విజేందర్ రెడ్డి, బొంగోని రమ సంపత్, గుజ్జుల లావణ్య - ప్రశాంత్ రెడ్డి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన అనంతరం రూ.10 లక్షల నిధులతో అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించిన తెలిపిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు ...తదుపరి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు గ్రామస్తులు ఎమ్మెల్యే విజయరమణ రావు ని ఘనంగా సత్కరించారు...తదుపరి గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎమ్మెల్యే విజయరమణ రావు పాల్గొనడం జరిగింది..అనంతరం నర్సాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు ..ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాటు పేద, మధ్యతరగతి ప్రజలను మభ్యపెట్టి ఇండ్లు ఇవ్వకుండా తీరని అన్యాయం చేసిందన్నారు. వారికి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటి లబ్ధిదారునికి రూ.5 లక్షల సహాయం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఆయన కొనియాడారు. మొదటి విడతగా మంజూరి చేసిన ఇందిరమ్మ ఇండ్లలో నిర్మాణపు పనులు చివరి దశలో ఉన్నాయని చెప్పారు. అర్హులైన అందరికీ మరొక దశలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రైతు బీమా మాదిరిగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి బీమా సదుపాయాన్ని కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇట్టి పథకాన్ని జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. రానున్న శాసనసభ ఎన్నికల నాటికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతానని, ప్రజల ఆశీస్సులతో తాను ఆ ధీమాతో పనిచేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500/- రూపాయలకు గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు 500 బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల మంజూరు, కళ్యాణలక్ష్మి/షాది ముబారక్ చెక్కులు అందించడం జరుగుతుంది అని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ఆర్థిక సహాయం, ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలు అమలులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. దివ్యంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనలు పంపిణితో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చేరవేసేలా ప్రభుత్వ కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించడం జరిగింది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంది అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు కలిగినా కూడా సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు గుర్తు చేశారు. అయిల్ ఫాం సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. వరి పంటకు మాత్రమే పరిమితం కాకుండా రైతులు బీరకాయ, దొండకాయ, కాకరకాయ, చిక్కుడుకాయ వంటి పంటలతో పంట మార్పిడి ద్వారా మంచి లాభాలు సాధిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామల సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శివరాంపల్లిలోని డెకరేషన్ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం.

సుమారు రెండు గంటల పాటు ఎగసిపడిన అగ్నికీలలు.

డెకరేషన్ గోదాంలోని మంటలు పక్కింటికి తాకి లక్షల్లో ఆస్తినష్టం. భారీ అగ్ని ప్రమాదంతో సమీపంలోని జనాలు ఇళ్లను ఖాళీ చేసి భయంతో బయటకు పరుగులు.

డైమండ్ ఫ్లవర్ డెకరేషన్ గోడౌన్లో భద్రపరిచిన సామాగ్రి పూర్తిగా దగ్ధం. ఈ భారీ అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణస్టం జరిగినప్పటికీ లక్షల్లో ఆస్తి సంభవించింది. భారీ అగ్ని ప్రమాదంతో ఆకాశాన్ని కమ్మేసిన దట్టమైన పొగలు. సుమారు రెండు గంటలకు పైగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్, హైడ్రా సిబ్బంది,



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని డెకరేషన్ గోదాంలో ఆదివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ భారీ అగ్ని ప్రమాదంతో నల్లటి పొగ మంచు ఆకాశాన్ని కమ్మేసింది. ఈ గోడాన్ లో పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలకు డెకరేషన్కు ఉపయోగించే సామాగ్రి, ధర్మకోల్, ఫైబర్ ప్లాస్టిక్, ఇతర సామాగ్రీతో పాటు కొంత కెమికల్ డబ్బాలు కూడా నిలువ ఉంచడంతోనే మంటలు భారీ ఎత్తున ఎగిసిపడినట్లు అధికారులు చెబుతున్నారు. ఆకాశాన్ని కమ్మేసేలా దట్టమైన పొగలు ఆకాశాన్ని తాగడంతో చుట్టుపక్కల ఉన్న ఇళ్లలోని ప్రజలు భయంతో బయటికి పరుగులు తిశారు. ఈ ప్రమాదపై స్థానికులు ఇచ్చిన సమాచారంతో కట్నా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్, చందూలాల్ బారాదరి ఫైర్ స్టేషన్ నుంచి ఫైర్ ఇంజన్లు, సిబ్బంది, హైడ్రా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సుమారు రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు నీళ్ల ప్రభుతో ఎంత ప్రయత్నించినా ప్రమాదం తగ్గుముఖం పట్టక పోవడంతో స్థానికుల్లో కొంత ఆందోళన నెలకొంది. ఈ ప్రమాదాన్ని తెలుసుకున్న రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, జయరాజ్ లు సంఘటన స్థలం చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మంటలను అదుపు చేసేందుకు వాళ్ళు సూచనలు చేశారు. అందుకున్న ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ జరిగిందా ? మరీ ఎవరైనా నిప్పు పెట్టారా..? మరే ఇతర కారణాలై ఉంటాయి అని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఏళ్లుగా డెకరేషన్ గోడౌన్ నిర్వహణ- అగ్ని ప్రమాదంపై అనుమానాలు ఎన్నో.... రాజేంద్రనగర్ సర్కిల్ శివరాం పల్లి లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పాత బస్టాండ్ చెందిన ఓ వ్యక్తి డైమండ్ ఫ్లవర్ డెకరేషన్ పేరుతో డెకరేషన్ సెట్టింగ్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ సెట్టింగ్ కు సంబంధించిన సామాగ్రి ప్లైవుడ్, ప్లాస్టిక్, ధర్మకోల్ ఇతర కెమికల్ పదార్థాలను గోడౌన్ లో నిల్వ ఉంచారు. రోజు మాదిరిగా సిబ్బంది శనివారం రాత్రి వరకు గోడౌన్ లో పనిచేసి తాళం వేసి వెళ్లారు. ఆకస్మిత్తుగా ఆదివారం ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో ఈ గోదాంలో నుంచి దట్టమైన పొగలు వ్యాపిస్తూ మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల ప్రజలు ఈ ప్రమాదాన్ని గమనించి ఫైర్ స్టేషన్లకు, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. శివరాంపల్లి కి చెందిన మహేష్ రెడ్డి ఈ గోడౌను పాత బస్తీ కి చెందిన ఓ వ్యక్తి అద్దెకు తీసుకొని సెట్టింగ్ సామాగ్రీ నిల్వ ఉంచి శుభకార్యాలకు సెట్టింగ్ చేస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. కాగా ఈ వ్యాపారానికి ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు. కనీస ఫైర్ సేఫ్టీ చర్యలు కూడా తీసుకోక పోవడంతోనే ఈ భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా ఈ గోడౌను నిర్వహిస్తున్నప్పుడు సంబంధిత అధికారులు ఎందుకు చర్య తీసుకోలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భారీ ఎత్తున ఏర్పాటు చేసిన ఈ గోడౌన్లో కనీస ప్రమాద చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. కనీస ప్రమాద నివారణ చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. కొందరు అవినీతి అధికారులు మామూళ్లు తీసుకొని చూసిచూసి చూడనట్లు వ్యవహరించడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ప్రమాదం జరగడంతో విద్యుత్ శాఖ అధికారులు శివరాంపల్లి లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపి వేశారు. ఈ భారీ ప్రమాదంతో ఎవరికీ ఎలాంటి ప్రాణాస్తం జరగపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. శివరాం పల్లి లో ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఇళ్ల మధ్యన పరిశ్రమలు ఏర్పాటు చేశారని వాటి పైన కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇళ్ల మధ్యన అనుమతి లేని పరిశ్రమలపై విచారించి కఠిన చర్యలు తీసుకుంటాం – రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్. శివరాంపల్లి లో జరిగిన అగ్ని ప్రమాదంపై అన్ని కోణాల్లో పరిశీలించి విచారణ అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్. ఎక్కడైనా ఇళ్ల మధ్యన పరిశ్రమలు కొనసాగిస్తే అనుమతి లేని పరిస్థితి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరు కూడా ఇళ్ల మధ్యన పరిశ్రమలను నెలకొల్పారాధని సూచించారు.






అయితే ఈ గోద ఉన్న ఓ వ్యక్తి తగలబెడతానని ఒక వ్యక్తి గతంలో బెదిరించినట్లు బాధితుడు తెలిపాడని ఎవరా వ్యక్తి అనే కోణంలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన గౌతమి కాలేజీ విద్యార్థులు.



B. KAVERI
I - MPC (468)



J. ANUSHA
II - MPC (992)

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 12, (లోకల్ గైడ్ ) ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో ఆదివారం పట్టణంలోని గౌతమి కాలేజీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు వన్నెతెచ్చారు,ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో కే సుదీక్ష 468 కే హాసిని 468 బుర్రి కావేరి 468 జుహా నూరిన్ 467 నలహిదా తన్వీర్ 467 కే హరిన 467 ఎం ప్రసన్న 467 పి రమ్య 467 డి ప్రవళిక 467 ఏ వర్షా 467 ఎం శివాని 467 యశ్వంత్ రెడ్డి 467 బైపిసి విభాగంలో ఆర్ జ్యోతిక 438 డి రేష్మ దేవి 437 ప్రసన్న 437 గాయత్రి 437 కె హనీషా 437 ఏ స్పందన 437 ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎంపీపీ లో కె అనూష 992 పి శ్రీ చరణ్ 992 ఎన్ తేజస్విని 991 కే .అనుష్క 991 డి, స్పందన 991 ,అర్జున్ 91 పవన్ కుమార్ రెడ్డి 991 ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో వి ప్రణవిక 993 , 992 సుమమా చీరన్ 992 కే సాత్విక 992 కే దీక్షిత 992 ఎస్ నికిత 992 ఎస్ సతీష్ కుమార్ 991 వంటి వరుస మార్కులతో గౌతమీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు కాసర్ల వెంకటరెడ్డి చెల్లా వెంకటరమణ కొమ్మిడి రఘుపాల్ రెడ్డి పుట్టా వెంకటరమణారెడ్డిలో అభినందించారు.

# ప్రతి కార్మికుడు కార్మిక శాఖ అందజేసే గుర్తింపు కార్డులు తీసుకోవాలి-సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమీషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగ్ రావు,

తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కన్నగారి నర్సింహారెడ్డి.



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): ప్రతి కార్మికుడు కార్మిక శాఖ అందజేసే గుర్తింపు కార్డులను పొందాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ పుస్తకాల నర్సింగ్ రావు, ఏఐటియుసి, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కన్య గారి నరసింహారెడ్డి తెలిపారు. రాజేంద్రనగర్ మండలం సమితి ఆధ్వర్యంలో ఆదివారం బుద్వేల్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో లేబర్ కార్డులు, ఈ శ్రమ్ కార్డులను కార్మికులకుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు రాజేంద్రనగర్ మండలంలో వివిధ లేబర్ అడ్డాలో లేబర్ కార్డు లేకుండా చాలా మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని వారందరూ లేబర్ కార్డులను తప్పకతీసుకోవాలని సూచించారు. ఈ కార్డుల వల్ల భవన నిర్మాణ కార్మికులు ఎలా లబ్ధి పొందాలో వారు వివరించారు. రాజేంద్రనగర్, హైదర్గూడా, చింతల్ మెట్, బుద్వేల్ లేబర్ అడ్డాల నుంచి భవన నిర్మాణ కార్మికులకు రాజేంద్రనగర్ మండల సిపిఐ, బిఓసి తరపున 100 మందికి లేబర్ కార్డులు ఇప్పించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జె విజయ ఆనంద్ గౌడ్, మండల కౌన్సిల్ సభ్యులు కృష్ణ, గంగారావు, మధు, నరసింహ, భవన నిర్మాణ కార్మికులు అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ మండల నాయకుడు ఎం ఎన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# స్టేట్ టాప్ ర్యాంక్స్ తో రెజోనెన్స్ విజయఢంకా.

రెజోనెన్స్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి...వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్12(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ,తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం విడుదలైన ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాల్లో హన్మకొండలోని రెజోనెన్స్ విద్యాసంస్థలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరంకు చెందిన పొన్నాల వరుణ్ 468, కంపెల్లి తనుశ్రీ 468, దొనికెల సహస్ర 468 మార్కులు సాధించి ఏకంగా స్టేట్ సెకండ్ ర్యాంక్స్



సొంతంచేసుకున్నారు.అదేవిధంగా బైపీసీ మొదటి సంవత్సరం ఈ భాగంలో గుమ్మడవెల్లి మహతి 438, బంక వైష్ణవి 437, సఫియా కౌసర్ 437 మార్కులు సాధించారు.ఎంపీసీ రెండవ సంవత్సరం విభాగంలో జి. సాయికీర్తన 995, నారోజు హార్షల్ 994, దండె వర్ష 994, మార్కులతోను, బైపీసీ విభాగంలో గంద్ర శ్రీజ 991, సుఫయా తబస్సుమ్ 989 మార్కులు సాధించారు.రెజోనెన్స్ విద్యాసంస్థలు జె.ఈ.ఈ. మరియు నీట్ లాంటి జాతీయస్థాయి పోటీపరీక్షల్లో అత్యంత విలువైన ర్యాంకులతో పాటు రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యా ఫలితాల్లోనూ తమదే పైచేయి అని నిరూపించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో రెజోనెన్స్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి మాట్లాడుతూ స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఎంతో క్లిష్టమైన జాతీయ స్థాయి జె.ఈ. ఈ, నీట్ పోటీపరీక్షల్లో చాలా గొప్ప ర్యాంకులు సాధిస్తూ ఐఐటి లలోను, ఎన్ ఐ టి లలోను, మెడికల్ కాలేజీలలోను సీట్లు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తపరిచారు.ఇదే స్ఫూర్తితో రాబోయే జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన జే.ఈ.ఈ అడ్వాన్స్ డ్ అండ్ నీట్ పోటీ పరీక్షలు మరియు టీఎస్ఈఏపిసిఈటి ఇంకా ఇతర పోటీ పరీక్షలలో అత్యంత విలువైన టాప్ ర్యాంక్స్ సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్స్ లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి. సీఏఓ లెక్కల రమ్యారాజిరెడ్డి, అకాడమిక్ డీన్ బి.యస్. గోపాలరావు,అన్ని బ్రాంచిల ప్రిన్సిపల్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఎస్సీ ఎస్టీ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎంపిక




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 12. లోకల్ గైడ్. ఎస్సీ ఎస్టీ పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఆదివారం స్థానిక రెంసీ గెస్ట్ హౌస్ లో జరిగిన ఐదవ వార్షికోత్సవ సమావేశంలో ఘనంగా జరుపుకున్నారు,జిల్లా అధ్యక్షులుగా స్వర్ణలత సెక్రటరీగా గూగుల్ శంకర్ నాయక్, కోశాధికారిగా కే మారయాలను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అంతకుముందు మహనీయుల జయంతి కార్యక్రమం సందర్భంగా మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా చలపతిగిరి కొడంగల్ యాదయ్య. గోవర్ధన్. నల్గొండ పరిధిలో పోస్ట్మాస్టర్ లు అంకులయ్య. తోడేటి వీర స్వామి ప్రసాద్. అరుణ కుమారి సుదర్శన్, నాగేష్. గ్రామీణ తపాలా ఉద్యోగుల నాయకులు బెల్లం రామస్వామి రామస్వామి వెంకటయ్య యాదయ్య లక్ష్మీనరసింహ. కే కవిత తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాలలో మోషన్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం

మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్12(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో మోషన్ కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించి ప్రభంజనం సృష్టించారని మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. బైపిసి మొదటి సంవత్సరంలో పెంట్కార్ లిఖిత 440 మార్క్ లకు గాను 438 మార్కులు లు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థిని నీ, తల్లిదండ్రులను వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఈ సందర్భంగా అభినందించారు. ఎంపీపీ రెండవ సం.లో బిట్ల హాసని 994 మార్కులు , తీర్థల అశ్విత 993, పల్లిక శ్రీ వర్ధత 992, దేవాన్స్ చౌహాన్ 992, ఇమ్మడి శరణ్య 991 మార్కులు,ఎంపీపీ మొదటి సం.లో కంచ అశ్వర్య 466, బొమ్మిడి రక్షిత 465,దొంత సంజన 465 మార్కులు వీరితో పాటు అనేక మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ మారపెల్లి సమ్మయ్య, కోటా అధ్యాపకులు అనూప్ కపూర్, పాఠక్, సీనియర్ అధ్యాపకులు సరోత్తంరెడ్డి, బిక్షపతి గౌడ్ , శ్రీనివాస్ ఆఫీస్ స్టాఫ్ మండల రాజు, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, శనిగరపు సుమన్, మౌనిక, కడారి అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహనీయుల వారోత్సవాలు




బెల్లంపల్లి (లోకల్ గైడ్)పూలె పెరియార్ అంబెడ్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో బెల్లంపల్లి మహనీయుల విగ్రహాల వద్ద మహనీయులు మహాత్మా జ్యోతిరావ్ పూలె,బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ ల జయంతి వారోత్సవాలు ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూలె పెరియార్ ఆలోచన వేదిక అధ్యక్షులు గొడిసెల శ్రీహరి,రంగ ప్రశాంత్,గొడిసెల స్వామి,దుబాసి రవి,అక్కు కృష్ణ,జి చంద్రమౌళి,ఎల్పుల కనకయ్య,ఉంద్రాల రవి,బొంకురి రామచేందర్,కుశ్నపెల్లి రాజలింగు,సుద్దాల నర్సయ్య,కన్నూరి సమ్మయ్య పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి గృహప్రవేశానికి హాజరైన లోకల్ గైడ్ సీఎం డి చిలకమర్రి రామిరెడ్డి.



జిల్లేడు చౌదరి గూడెం, ( లోకల్ గైడ్ ): జిల్లెడు చౌదరి గూడెం మండలం మాజీ జెడ్పిటిసి మచ్చ సుధాకర్ గృహప్రవేశం ఆదివారం ఎంతో ఘనంగా జరిగింది. ఈ గృహప్రవేశానికి లోకల్ గైడ్ దినపత్రిక సిఎండి చిలకమర్రి రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి వెంకటేష్ యాదవ్ లు పాల్గొని మత్స్య సుధాకర్ కు పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదం స్వీకరించి అభినందించారు.

# సిద్దిపేటలో బీజేపీ, కాంగ్రెస్ నేతల బీఆర్ఎస్‌లో చేరిక కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 12:సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి. హరీశ్ రావు సమక్షంలో బీజేపీ జిల్లా పార్టీ కార్యదర్శి దొంతుల సురేష్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు పాషా సహా పలువురు నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ప్రజలకు స్పష్టమైన అవగాహన వచ్చిందని, కొత్తగా ఏ పథకం తీసుకురాలేదని, కానీ కే. చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన పథకాలను మాత్రం ఒక్కొక్కటిగా నిలిపివేస్తున్నారని ఆరోపించారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్, బీసీ బంధు, మైనార్టీ బంధు, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు నిలిచిపోయాయని తెలిపారు.ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి కేరళకు వెళ్లి తప్పించుకుంటున్నారని, ప్రజలకు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని, అవ్వాతాతలకు రూ.4000 పెన్షన్ హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు.కల్యాణలక్ష్మి పథకంలో బంగారం ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, రైతులు, పేదలను మోసం చేశారని ఆరోపించారు. మిషన్ భగీరథ పథకాన్ని కూడా సక్రమంగా నిర్వహించలేకపోతున్నారని, ప్రజలకు సరైన తాగునీరు అందడం లేదని తెలిపారు.ప్రభుత్వం పేదల ఇళ్లను



కూల్చివేస్తోందని, కొత్త ఇళ్లు నిర్మించడంలో విఫలమైందని విమర్శించారు. అమీన్‌పూర్‌లో నోటీసులు లేకుండా పేదల ఇళ్లు కూల్చివేసి వారిని రోడ్డున పడేశారని అన్నారు.సిద్దిపేట అభివృద్ధిపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, వెటర్నరీ కాలేజీ, రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను రద్దు చేసిందని, కోమటి చెరువు వద్ద శిల్పారామం పనులు నిలిపివేసిందని ఆరోపించారు. అలాగే 1000 పడకల ఆసుపత్రి పనులు పూర్తి చేయడంలో కూడా ప్రభుత్వం విఫలమైందన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాయమాటలు నమ్మవద్దని, బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఇంటర్ ఫలితాలో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

ఆత్మకూరు మండలవనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ ఫలితాలలో రెండో సంవత్సరం జనరల్ విద్యార్థులు 77 మంది హాజరు కాగా48 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినారు. 62% శాతం పాస్ పర్సంటేజ్ మరియు మొదటి సంవత్సరంలో 134 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు పాస్ పర్సంటేజ్ 31%, ఎంపీసీ రెండో సంవత్సరంలో డి జగదీష్ 864/1000, బైపిసి రెండో సంవత్సరంలో 923/1000, సి ఈ సి రెండో సంవత్సరంలో టీ పల్లవి 941/1000, హెచ్ఈసి రెండో సంవత్సరంలో మమత 789/1000 అదేవిధంగా మొదటి సంవత్సరంలో ఎంపీసీ బి అనిత 383/470, సి ఈ సి లో ఎన్ చరణ్ 431/500, ఎచ్ ఈ సి లో గోవర్ధన్ 351/500 కళాశాల టాపర్లుగా నిలిచారు అదేవిధంగా ఒకేషనల్ రెండో సంవత్సరంలో 43 మంది విద్యార్థులకు కాను 35% మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు పాస్ పర్సంటేజ్ 81%, ఒకేషనల్ మొదటి సంవత్సరంలో 76 మంది విద్యార్థులు హాజరుకాగా 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. పాస్ పర్సంటేజ్ 55% ఓ ఎ గ్రూప్ రెండో సంవత్సరంలోనుంచి పి ఉషారాణి జిల్లా టాపర్ గా 980/1000, ఎ ఈ టీ గ్రూప్ నుంచి రాజేష్ కుమార్ 938/1000, సి టీ గ్రూప్ నుంచి బి రోహిత్ 870/1000, ఒకేషనల్ మొదటి సంవత్సరంలో ఓ ఎ గ్రూప్ నుంచి జిల్లా టాపర్గా డి అనూష 489/500, ఎ ఈ టీ గ్రూప్ నుంచి సత్యానంద్ 445/500, సి టీ గ్రూప్ నుంచి వి శివ 374/500 కళాశాల టాపర్లుగా నిలిచారు వీరిని ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య మరియు ఆత్మకూరు కళాశాల ప్రిన్సిపాల్ సైదులు మరియు సీనియర్ లెక్చరర్స్ భాగ్యవర్ధన్ రెడ్డి, విశ్వేశ్వర్ మరియు మిగతా లెక్చరర్స్ అందరూ విద్యార్థులను అభినందించారు.

# చరిత్ర తిరగ రాసిన ఖానాపూర్ విద్యార్థిని

మంథని, మంథని మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన సందవేన పోషన్న కుమార్తె, మన గ్రామ ఆడబిడ్డ సందవేన మనోజ్ఞ మంథని మండలంలోని బైపిసి మొదటి సంవత్సరంలో 440కి 436 మార్కు సాధించింది విద్యతోని కష్టపడితే కచ్చితంగా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటాం చదువుకునేందుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన మనోజ్ఞ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాం.

# రాష్ట్ర స్థాయిలో అవార్డులు కైవసం చేసుకున్న అక్షర హైస్కూల్ విద్యార్థులు మెట్ పల్లి

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఏప్రిల్ 12 .:మెట్‌పల్లి పట్టణంలోని అక్షర హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని పాఠశాలకు, పట్టణానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు.వివరాలు ఇలా ఉన్నాయి ఇన్‌స్పైర్ ఐఐటీ & నీట్ ఫౌండేషన్ వారు 2025-26 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన రాష్ట్ర స్థాయి గ్రాండ్ టెస్ట్‌లో అక్షర హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ స్కోర్‌లను సాధించారు. ఇందులో భాగంగా:3వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు స్టేట్ లెవల్ ఒలింపియాడ్‌లో టాపర్లుగా నిలిచారు.6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు ఐఐటీ & నీట్ గ్రాండ్ టెస్ట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు.ఘనంగా సన్మానం:వరంగల్‌లోని లి"కాళోజీ కళాక్షేత్రం"లో ఇన్‌స్పైర్ ఐఐటీ & నీట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు లి"స్టేట్ లెవల్ ఇన్‌స్పైర్ ఐఐటీ ఎక్సలెన్స్ అవార్డుల"ను అందజేశారు. పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులను ప్రశంసా పత్రాలు, మెడల్స్‌తో ఘనంగా సన్మానించారు.కరస్పాండెంట్‌కు ప్రత్యేక పురస్కారం:విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిని ఉన్నత శిఖరాలకు చేరుస్తున్నందుకు గాను అక్షర స్కూల్ కరస్పాండెంట్ శ్రీ కొత్తూరి శ్రీనివాస్ గారిని "స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్" అవార్డుతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర స్థాయి విద్యావేత్తలు, ఇన్‌స్పైర్ ఐఐటీ ఫౌండేషన్ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

# శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వర్ణగిరిలో గిరి ప్రదక్షిణ

యాదాద్రి స్వర్ణ గిరి :భక్తుల సౌకర్యార్థం దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు. ఘనంగా స్వర్ణగిరిషుని దివ్య విమాన రథోత్సవం.తెలంగాణ ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో ఆదివారం రోజు శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని ఉదయం 6 గంటల 30 నిమిషాలకు స్వర్ణగిరి క్షేత్రంలోని స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు గిరి ప్రదక్షణ యొక్క విశిష్టతను విచ్చేసిన భక్తులకు వివరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి సుమారు 250 మంది భక్తులు పాల్గొని స్వామివారి గోవింద నామాలను స్మరిస్తూ గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోని దివ్యాను భూతిని పొందారు. సాయంత్రం 6:30 నిమిషాలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య విమాన రథోత్సవానికి ఆలయ ఈవో అమర్నాథ్ , ఆలయ సిపిఆర్ఓ సాయిబాబా , సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ కొబ్బరికాయలు కొట్టి రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి రథాన్ని లాగి మహతానందాన్ని పొంది ఆనంద పరవశులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గిరి ప్రదక్షణ చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మంచి నీరు , మజ్జిగను పంపిణీ చేశారు. అలాగే వచ్చేది వేసవికాలం దృశ భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లను ఏర్పాటు చేయడంతో పాటు చంటిపిల్ల తల్లులకు ఫీడింగ్ రూమ్స్ , ఆలయ ప్రాంగణం చుట్టూ భక్తులకు కాళ్ల మంటలు రాకుండా చల్లగా ఉండే విధంగా పెయింట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# మంథనిలో ఆగని అక్రమ మట్టి దందా

**- ఆదివారాల్లో తనిఖీలు లేక మాఫియా దందా జోరు**

**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్**

మంథని,)మంథని ప్రాంతంలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా ఆగకుండా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఆదివారాల్లో రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మట్టి మాఫియా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోంది. గత కొన్ని రోజులుగా మంథని పరిసర అటవీ ప్రాంతాల నుంచి గుట్టుచప్పుడు కాకుండా ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నప్పటికీ, సంబంధిత అధికారుల నుంచి తగిన చర్యలు కనిపించడం లేదు. పత్రికల్లో వార్తలు వచ్చినా తనిఖీలు, పర్యవేక్షణ లేకపోవడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆదివారాల్లో తనిఖీలు లేకపోవడాన్ని అదనుగా తీసుకుని ట్రాక్టర్ల ద్వారా మట్టి రవాణా కొనసాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులు, కుంటలు, కొండలు, గుట్టల నుంచి మట్టిని తవ్వి తరలిస్తున్నట్లు సమాచారం. అధికారుల దృష్టికి ఈ విషయం వచ్చినా ట్రాక్టర్లు, జేసీబీలను గుర్తించి సీజ్ చేయకపోవడం నిర్లక్ష్యాన్ని చూపుతోంది. మంథని ప్రాంతంలో అక్రమ మట్టి రవాణాను అరికట్టడంలో రెవెన్యూ అధికారులు విఫలమవుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశాడు.

# ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలి.

**పుడమి ఫౌండేషన్ రెండవ దశ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం.**

**మహనీయుల బాటలో నడిచినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుంది.**

**........... చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జిల్లా చైర్మన్ అశోక్ కుమార్**

:మహాత్మ జ్యోతిబాపూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఫౌండేషన్ చైర్మన్ జె వెంకటపతి రాజు మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు నిలవండి అని అన్నారు. రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి నారాయణపేట జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అశోక్ సార్ ఈ శిబిరానికి రూబెన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ రక్తదానం శిబిరాన్ని ఉద్దేశించి అశోక్ సార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జ్యోతిబాపూలే డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని కోరారు. అలాగే రక్తదానం చేయడం వల్ల మనం ఒకరి ప్రాణాలు కాపాడిన వాళ్ళశీ అవుతామణి, ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన కూడా మీ ఫౌండేషన్ కు అభినందనలు తెలియజేశారు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలలో కూడా పుడమి ఫౌండేషన్ చురుకుగా ఉంటూ విద్యా వ్యవసాయంలో కూడా రైతులకు నూతన మేలుకువలు సలహాలు సూచనలు చేయడంలో ఫౌండేషన్ ముందుకెళ్లాలని ఆశించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఒకటో వార్డ్ కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి మరియు తెలంగాణ ఉద్యమకారుడు నీలప్ప అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, భూట్టో, బాలరాజ్, అప్రోజ్,బి వెంకటేష్,బాబు,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బి.సురేష్, రాజేష్. బీరప్ప. తరుణ్. నవీన్. తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక రాష్ట్ర రిటైర్డ్ డీజీపీ పుట్టపాగ రవీంద్రనాథ్ ని కలిసిన కొల్లాపూర్ పట్టణ 10వ వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్

కొల్లాపూర్ పట్టణంలో నివాసముంటున్న పెంట్లవెల్లి మండల టెక్నికల్ అసిస్టెంట్ సంకటి రవీందర్ ఇంటికి మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్ర నాథ్ కుమారుడు రిటైర్డ్ డీజీపీ రవీంద్రనాథ్ వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించిన బోరెల్లి మహేష్ .పుట్టపాగ మహేంద్రనాథ్ చేసిన సేవల గురించి వారితో ఈ సందర్భంగా చర్చించడం జరిగింది. గురుకుల పాఠశాలలు స్థాపించిన మహనీయుడు మహేంద్రనాథ్ ఐఏఎస్ అధికారి ఎస్సార్ మరియు పుట్టపాగ మహేంద్రనాథ్ కలిసిగురుకుల

## ఐకాన్ అవార్డు అందుకున్న గార్లపాటి...



సత్తుపల్లి ఆర్సి / ఏప్రిల్ 12:గ్రంధ పాలకునిగా పని చేసిన కాలంలోను ఉద్యోగ విరమణ అనంతరం తాను చేసిన సాహిత్య సేవకు గుర్తింపుగా గార్లపాటి రామకృష్ణ తెలుగు బుక్ ఆఫ్ ఐకాన్ అవార్డు-2026 అందుకొన్నారు. శుక్రవారం రాత్రి హైదరాబాదు లోని త్యాగరాయ గాన సభలో జరిగిన వేడుకలో గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ తరపున ఈ అవార్డు అందుకున్నారు.పద్మశ్రీ అవార్డీ డాక్టర్ వేలు ఆనంద చారి,కళాబ్రహ్మ శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు,అడిషనల్ ట్రాఫిక్ డిసిపి రాందాస్ తెజావత్,తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అధినేత డాక్టర్ చింతపట్ల వెంకటా చారి చేతుల మీదుగా గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ తరపున ఈ అవార్డును స్వీకరించారు.కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు మాట్లాడుతూ మాతృభాష పరి రక్షణ కొరకు,ముఖ్యంగా విద్యార్థుల కొరకు ట్రస్ట్ తరపున చేస్తున్న కార్యక్రమాలే రామకృష్ణ ఈ అవార్డు ఎంపికకు మూల కారణమయ్యాయని అన్నారు.రామకృష్ణ తోపాటు ఈ కార్యక్రమంలో గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ బాధ్యులు బి.మధుసూదన రాజు,సృజన నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, సంతోష్ పాల్గొన్నారు. రామకృష్ణకు ఈ సందర్భంగా సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు,బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి,విశ్రాంత ఉద్యోగ సంఘ ప్రతినిధులు అయ్యదేవరశేషగిరి,మాదిరాజు మాలతి,కేశవరెడ్డి,ప్రకాశరావు,పి.వి.యస్.మల్లికార్జునరావు,తెలుగు ఉపాధ్యాయినులు రమాదేవి,పద్మజ,సత్యనారాయణరెడ్డిలతో పాటు రియాజ్ అభినందనలు తెలిపారు.

## పనికెల లాలయ్యను పరామర్శించిన టిఇపిఏ వ్యవస్థాపకుడు దార మధు



కాల్వశ్రీరాంపూర్ 12 ఏప్రిల్ : పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఇద్దులాపూర్ గ్రామానికి చెందిన మాల సంఘం మాజీ అధ్యక్షుడు పనికెల లాలయ్యకు ఇటీవల ఆరోగ్య సమస్యల కారణంగా ఆపరేషన్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న టిఇపిఏ తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు దార మధు ఆదివారం ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని పరామర్శించాడు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాడు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకుడు చీదురు నరేందర్, మాజీ అధ్యక్షుడు కూతురు రాజేందర్, సభ్యులు దార రవి, మామిడి అశోక్ పాల్గొన్నారు.

## ఇంటర్ లో మెరుపు మెరిసిన కసిరెడ్డి పూజిత



మానకొండూర్ ఏప్రిల్ 12 (ప్రతి నిది ) పొలంలో కష్టపడే రైతు కుటుంబంలో పుట్టిన పూజిత చదువుతో తన భవిష్యత్తును మార్చుకుంటుంది, మానకొండూరు మండలం పచ్చునూర్ గ్రామానికి చెందిన, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి మమత ల కూతురు,పూజిత , రైతు కుటుంబంలో జన్మించి, ఇంటర్మీడియట్లో 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి కాలేజీలో ఫస్ట్ స్థానం సంపాదించారు,7,8,9,10,ప్రభుత్వ,జెడ్పిహెచ్ఎస్ పచ్చునూర్ స్కూల్లో చదివి, టెన్త్ లో 9.3జీపీ,మార్కులు వచ్చిన, పూజిత నిరాశని స్పృహలకు లోనైన, తల్లిదండ్రుల, ప్రోత్సాహం, మరియు ఆత్మీయుల సలహాలతో, కష్టపడి ఇంటర్మీడియట్లో, కాలేజీ క్యాంపస్ లో మొదటి స్థానంలో మార్కులుసాధించడం పట్ల, పూజిత తల్లిదండ్రులు మరియు ప్రాథమిక పాఠశాల పచ్చునూర్ ప్రధానోపాధ్యాయులు, మిత్రులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ పూజితను తను సాధించిన మార్కులను దృష్టికి తీసుకురాగా పూజిత స్పందిస్తూ టెన్త్ లోనే, తనకు 10 జిబి రావాలని, కష్టపడి చదివి దృష్టి చదువుపైనే సారించిన తనకు మార్కుల శాతం తక్కువ రావడం బాధ అనిపించింది, అయినా, ఇంటర్మీడియట్లో, తమ తల్లిదండ్రుల సూచనలతో ప్రత్యేక దృష్టి సారించి కాలేజీలో మొదటి స్థానంలో నిలవడం, సంతోషాన్నిచ్చిందని పూజిత తెలియజేశారు

## ప్రైవేట్ కాలేజీలకు సవాల్‌గా నిలిచిన మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఫలితాలు

**- ఎంపీసీలో 987 మార్కులతో శ్రీజ, 975 మార్కులతో శ్రీనిధి ప్రభంజనం**



మంథని, ఏప్రిల్ 12 : 2026 ఇంటర్ ఫలితాల్లో ప్రైవేట్ కాలేజీలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సత్తా చాటాయి. ఉత్తీర్ణత శాతం తగ్గినా, అత్యధిక మార్కులు సాధిస్తూ మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సీనియర్, జూనియర్ విభాగాల్లో మంచి మార్కులు సాధించి కళాశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో గుండోజు శ్రీజ 1000 మార్కులకు 987 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. పెంద్యాల శ్రీనిధి 975 మార్కులు సాధించింది. బీపీసీ విభాగంలో శనిగరం సుదీష్ణ 1000 మార్కులకు 961 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వేముల మహిత 470 మార్కులకు 464 మార్కులు సాధించగా, తోట హాసిని 458 మార్కులు సాధించింది. బీపీసీ విభాగంలో కొడూరి శివాని 440 మార్కులకు 434 మార్కులు, నాగుల లక్ష్మీ ప్రసన్న 430 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో గన్నవరం సమవర్ధిని 500 మార్కులకు 421 మార్కులు సాధించగా, హెచ్ఈసీ విభాగంలో బోయిని శ్రీ లాలిత్య 500 మార్కులకు 478 మార్కులు సాధించింది. ఈ ఫలితాలపై కళాశాల ప్రిన్సిపాల్ బాలోజీ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, అధ్యాపకుల సహకారం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను సూచించారు.

## సంగారెడ్డి బైపాస్ రోడ్ లో 5 చోట్ల జంక్షన్ లు ఏర్పాటు

**జంక్షన్ లు ఆకర్షణీయంగా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చి దిద్దండి**

**ఐబి జంక్షన్, ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ సర్కిల్ జంక్షన్ లో పర్యటించి హెచ్ఎండిఏ అధికారులకు సూచనలు చేసిన జగ్గారెడ్డి**



సంగారెడ్డి పట్టణంఏప్రిల్ 12 లోని బైపాస్ రోడ్ విస్తరణ పనులు వేగవంతం అవుతున్నాయి. రూ. 13 కోట్లతో చేపడుతున్న ఈ బై పాస్ రోడ్ లో ఐదు చోట్ల జంక్షన్ లు ఏర్పాటు చేయాలని హెచ్ ఎం డి ఏ అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో ఐబి గెస్ట్ హౌస్ మొదలుకుని బసవేశ్వర చౌక్ వరకు ఐదు చోట్ల జంక్షన్ లు ఏర్పాటు కానున్నాయి హెచ్ ఎం డి ఏ అధికారులతో కలిసి జంక్షన్ లు ఏర్పాటయ్యే ఐబి చౌరస్తా ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ చౌరస్తా ను పరిశీలించారు. జంక్షన్ లు ఏవిధంగా ఏర్పాటు చేయాలి, జంక్షన్ ల లో సుందరీకరణ పనులు చేయాలని, జంక్షన్ ల ను ఆకర్షణీయం గా తీర్చిదిద్దాలని హెచ్ ఎం డి ఏ అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచెలా జంక్షన్ ల డిజైన్ లు ఉండాలని కన్సల్టెన్సీ ప్రతినిధుల ను ఆదేశించారు. జంక్షన్ లు ఏర్పాటు విషయం లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా చూడాలని హెచ్ ఎం డి ఏ అధికారులకు సూచించారు. రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని, సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి కావాలని అధికారులకు జగ్గారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ , హెచ్ ఎం డి ఏ ఇంజనీర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# లంచగొండ్ల లంకెబండి దేశాన్ని కొరుక్కుంటున్న అవినీతి రాక్షస సంస్కృతి

**ప్రజాసేవ పేరుతో పగలు దోపిడీడ**
**ఉద్యోగస్తులు నాయకులు బ్రోకర్ల దుర్మార్గ**
**కుమ్మక్కు కఠిన శిక్షలు లేకపోతే**
**ప్రజాస్వామ్యానికి శవపేటిక**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏప్రిల్ 12 :దేశాన్ని కాపాడాల్సిన వ్యవస్థలే కుళ్లిపోతే, అది కేవలం పరిపాలన వైఫల్యం కాదుదేశ భవిష్యత్తుపై దాడి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వ్యాపిస్తున్న అవినీతి వ్యాధి, లంచగొండ్ల పెత్తనం, ప్రజాసేవ ముసుగులో జరుగుతున్న దోపిడీఇవన్నీ కలిసి ప్రజాస్వామ్యాన్ని లోపల నుంచి గిలకొడుతున్న భయంకర శక్తులుగా మారాయి. తీవ్రవాదుల కంటే ప్రమాదకరంగా మారిన ఈ అవినీతి ముఠాలు, ప్రజల నమ్మకాన్ని క్రమంగా హరించి దేశాన్ని నిస్సహాయ స్థితిలోకి నెట్టేస్తున్నాయి.ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల హక్కుల ఆలయాలుగా ఉండాల్సింది పోయి, ఇప్పుడు అవి లంచగొండ్ల బజార్లుగా మారిపోయాయి. ఒక సాధారణ పని చేయించుకోవాలంటే అధికారుల గడప తట్టడం కాదుముందుగా బ్రోకర్ల దారిలో నడవాల్సిందే అనే దుస్థితి నెలకొంది. మధ్యవర్తులు, ఏజెంట్లు, దళారులుఇవాళ వీళ్లు అధికార యంత్రాంగంలో అంతర్భాగంగా మారిపోయారు. లంచం లేకుండా పని జరగదనే దృఢమైన నమ్మకం ప్రజల్లో పెరిగిపోవడం, ఈ వ్యవస్థ ఎంత దిగజారిందో స్పష్టంగా చూపిస్తోంది.ఈ అవినీతి వలయంలో ఉన్న ప్రతి ఒక్కరూ దేశానికి శత్రువులే అన్న భావన ప్రజల్లో బలపడుతోంది. ప్రజల హక్కులను తాకట్టు పెట్టి స్వార్థం కోసం దేశాన్ని అమ్మే ఈ వర్గం, నైతిక విలువలన్నింటినీ తుంచేసి అత్యంత నీచ స్థాయికి దిగజారింది. ప్రజాసేవ అనే పవిత్ర బాధ్యతను వ్యాపారంగా మార్చిన ఈ దుర్మార్గులు సమాజాన్ని నశింపజేసే ప్రమాదకర శక్తులుగా తయారయ్యారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించకపోతే పరిస్థితి మరింత అదుపు తప్పే ప్రమాదం ఉంది. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో 24/7 సీసీ కెమెరా పర్యవేక్షణను తప్పనిసరి చేయాలి. నిజాయితీగల అధికారుల ఆధ్వర్యంలో నిరంతర తనిఖీలు నిర్వహించి, అవినీతి మూలాలను నిర్మూలించాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి లావాదేవీని పారదర్శకంగా మార్చాల్సిన అత్యవసరం ఉంది.ఇక న్యాయ వ్యవస్థ కూడా నిర్లక్ష్యం చేయలేని స్థాయికి ఈ సమస్య చేరుకుంది. కోర్టుల ఆదేశాలను తుంచేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విధులను నిర్లక్ష్యం చేసే వారిని వెంటనే తొలగించి, శాశ్వతంగా ప్రజాసేవకు అనర్హులుగా ప్రకటించాలి. కఠిన శిక్షల ద్వారానే ఈ అవినీతి రాక్షసాన్ని అదుపులోకి తీసుకురాగలమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అసలు అధిపతులు. కానీ, ప్రస్తుతం అదే ప్రజలు అధికారుల కరుణకు బానిసలుగా మారడం అత్యంత దురదృష్టకరం. ఈ పరిస్థితిని మార్చాలంటే ప్రజలలో అవగాహన పెరగాలి, అవినీతి వ్యతిరేకంగా గళమెత్తాలి. సమాచార హక్కు చట్టం వంటి సాధనాలను సమర్థంగా వినియోగించి, ప్రతి పౌరుడు తన హక్కును సాధించాల్సిన అవసరం ఉంది.ఇది హెచ్చరిక కాదుఇది చివరి అలారం. ఇప్పటికైనా మేలుకోకపోతే, ఈ అవినీతి రాక్షసం దేశాన్ని పూర్తిగా మింగేస్తుంది. లంచగొండ్లపై యుద్ధం ప్రకటించే సమయం ఆసన్నమైంది. ప్రభుత్వం, న్యాయవ్యవస్థ, ప్రజలు కలిసి కట్టుగా పోరాడితేనే దేశాన్ని ఈ చెడు శక్తుల నుండి కాపాడగలుగుతాం.

# మంచిర్యాల డిపిఓ కార్యాలయంపై ఆర్టీఐ అగ్నివర్షం అధికారుల

**గుండెల్లో దడ!పదేళ్ల పాలనపై 100 కఠిన ప్రశ్నలుడ ఫైళ్లలో దాచిన నిజాలు బహిర్గతమవుతాయా**




మంచిర్యాల జిల్లా ఏప్రిల్ 12 :మంచిర్యాల జిల్లాలో పరిపాలనా వ్యవస్థను కుదిపేసేలా సమాచారం హక్కు చట్టం కింద దాఖలైన భారీ వినతి ఇప్పుడు డిపిఓ కార్యాలయాన్ని నిద్రపోనీయడం లేదు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కార్యాలయంలోని సమాచార అధికారిని లక్ష్యంగా చేసుకుని సమర్పించిన ఈ వినతి, 2015 నుండి 2026 వరకు జరిగిన ప్రతి నిర్ణయాన్ని అణువణువుగా బయటకు లాగాలని డిమాండ్ చేస్తోంది.ఇది సాధారణ సమాచారం కోసం కాదుపదేళ్ల పాలనలో దాచిన ఫైళ్లను చీల్చి, అసలు వాస్తవాలను బహిర్గతం చేయించే కఠిన దాడిగా మారింది.బదిలీల బాంబు పేలుడు ఎవరి ఆదేశాలు? ఎందుకు బదిలీలు?మండలాల వారీగా మండల అభివృద్ధి అధికారులు, కార్యాలయ ఉన్నత సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శుల బదిలీలపై పూర్తి వివరాలు ఇవ్వాలని గట్టిగా నిలదీశారు.ప్రతి బదిలీకి సంబంధించిన ఉత్తర్వులు, కారణాలు, ఆమోదించిన అధికారులు, అనుసరించిన నియమాలుఏ ఒక్క అంశం దాచిపెట్టకుండా బయటపెట్టాలని డిమాండ్ చేయడం అధికార వర్గాల్లో గుబులు రేపుతోంది.పదోన్నతి పేరిట జరిగిందా? శిక్షగా మారిందా? లేక ఒత్తిళ్ల ఫలితమా? అన్న ప్రశ్నలు ఇప్పుడు అధికారుల మెడపై కత్తిలా వేలాడుతున్నాయి.నిధుల లెక్కలపై గట్టిగా గుద్దిన దెబ్బ ఒక్క పైసా కూడా తప్పించుకోదుప్రతి మండలం, ప్రతి గ్రామపంచాయతీకి కేటాయించిన నిధులు ఎక్కడికి వెళ్లాయి? ఎలా ఖర్చయ్యాయి? అన్న ప్రశ్నలతో వినతి మండిపడుతోంది.వార్షిక నివేదికలు, లెక్కల తనిఖీలు, ఖర్చుల కారణాలు, ఫైల్ గమనికలు ఇవన్నీ ఇవ్వాలని స్పష్టంగా డిమాండ్ చేయడంతో, ఫైళ్లలో దాచిన వివరాలు బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.విద్య, ఆరోగ్యం, గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల పేరుతో ఖర్చైన ప్రతి రూపాయి ఇప్పుడు విచారణకు లోనవుతోంది.దుర్వినియోగం జరిగిందా? ఫిర్యాదులు వచ్చాయా? వాటిపై చర్యలు తీసుకున్నారా? అన్న ప్రశ్నలు అధికారుల్ని చెమటలు పట్టిస్తున్నాయి.మండల అభివృద్ధి అధికారులపై కఠిన విచారణ పనితీరు బట్టబయలుప్రతి మండల అభివృద్ధి అధికారుడి పనితీరును చీల్చిచెండాడేలా వివరాలు కోరడం ఈ వినతిలో ప్రధానాంశంగా నిలిచింది.పనితీరు నివేదికలు, నిర్ణయాలు, వాటి వెనుక కారణాలు, ఫిర్యాదులు, శిక్షలు, సేవా రికార్డులు, హాజరు వివరాలు, విచారణలుఏ ఒక్క అంశం మినహాయింపు లేదు.సమావేశాల వివరాలు, జారీ చేసిన ఉత్తర్వులు, సిబ్బంది వివరాలుశ్రీశ్రీ బయటకు తీయాలని గట్టిగా ఒత్తిడి పెరుగుతోంది.కార్యాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులపై కూడా అదే దాడికార్యాలయ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శుల పనితీరు, నిర్ణయాలు, బాధ్యతలు, ఫిర్యాదులు, పదోన్నతులు, విచారణలుఇలా 100 ప్రశ్నలతో అధికార వ్యవస్థను కుదిపేస్తున్నారు.ఇది సమాచారం సేకరణ కాదుపూర్తి పరిపాలనా వ్యవస్థను ప్రజల ముందు నిలబెట్టి జవాబుదారీగా మార్చే బహిరంగ విచారణగా మారింది.డిపిఓ కార్యాలయంలో కలకలం ఫైళ్లు తెరుచుకుంటాయాఈ వినతి డిపిఓ కార్యాలయంలో భయాందోళనలను రేపుతోంది. పదేళ్ల ఫైళ్లు ఇప్పుడు వెలుగులోకి రావాల్సి ఉండటంతో, ఎవరి నిర్ణయం ఎలా ఉందో బహిర్గతం కానుంది.లోపాలు బయటపడతాయా? అవకతవకలు వెలుగులోకి వస్తాయా? అన్నది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారిందిఅగ్ని పరీక్షలో మంచిర్యాల పరిపాలన నిజాలు బయటపడితే భూకంపం ఖాయంఈ సమాచారం హక్కు వినతి ఇప్పుడు మంచిర్యాల పరిపాలనకు అగ్ని పరీక్షగా మారింది.సమాధానాలు నిజాయితీగా వస్తేపదేళ్ల పాలనలో దాచిన రహస్యాలు ఒక్కసారిగా పేలిపడే అవకాశం ఉంది.లేకపోతేడ మరింత పెద్ద పోరాటానికి ఇది నాంది కావచ్చు.ఇప్పుడంతా ఒక్క ప్రశ్నేడిపిఓ కార్యాలయం నిజాలను బయటపెడుతుందా? లేక ఫైళ్లలోనే దాచిపెడుతుందా?

# కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్టిఐ సమాచారం గల్లంతు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారా?

**సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1)(బి)**
**అమలు ఎక్కడ? ఆర్టీఐ దరఖాస్తును**
**తిరస్కరించిన అధికారులపై ఆగ్రహం**

కాగజ్ నగర్ ఏప్రిల్ 12 :కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ కార్యాలయం మరోసారి వివాదాల కేంద్రంగా మారింది. సమాచారం హక్కు చట్టం కింద సమర్పించిన దరఖాస్తుకు సముచిత సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా సెక్షన్ 4(1)(బి) కింద ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన కీలక సమాచారం ఎక్కడ గల్లంతైందన్న ప్రశ్న ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఆర్టీఐ దరఖాస్తుపై అధికారుల నిర్లక్ష్యండ "ప్రశ్నలు కావు" అంటూ తిరస్కారంకొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల మండలం టాటి నగర్ గ్రామానికి చెందిన ఒక ఆర్టీఐ కార్యకర్త ఈ నెల 13-03-2026న కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వివిధ అంశాలపై సమాచారం కోరుతూ దరఖాస్తు సమర్పించారు. ముఖ్యంగా ఆరవ అంశంలో సమాచారం హక్కు చట్టం 2005లోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం వెల్లడించాల్సిన 17 అంశాలపై ధృవీకరించిన ప్రతులు ఇవ్వాలని కోరారు.అయితే, కార్యాలయంలోని సమాచారం హక్కు విభాగం అధికారులు ఆశ్చర్యకరంగా స్పందించారు. పాయింట్లు 1 నుండి 12 వరకు "ప్రశ్నలు కావు" అనే కారణంతో సమాచారం ఇవ్వలేమని పేర్కొంటూ దరఖాస్తును తిరస్కరించారు. ఇది చట్టపరంగా సరైనదా? లేక అవగాహన లోపమా? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా నిలిచింది.చట్టంపై అవగాహన లేకుండా వ్యవహారం ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు సమాచార హక్కు చట్టం ప్రకారం సెక్షన్ 4(1)(బి) కింద ప్రభుత్వ కార్యాలయాలు స్వయంగా సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత కలిగి ఉంటాయి. కానీ




కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆ చట్టం అమలు లేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది."ప్రశ్నలు కావు" అనే సాకుతో సమాచారం ఇవ్వకుండా తప్పించుకోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేస్తోందని ప్రజలు మండిపడుతున్నారు.భూ బాధిత రైతుల ఫిర్యాదులు కూడా అడ్డగింతలోడ న్యాయం ఎక్కడ?ఇంకా సంచలన విషయం ఏమిటంటే, భూ సమస్యలపై బాధిత రైతులు సమర్పించిన ఫిర్యాదుల ప్రతులను కూడా కార్యాలయంలోనే నిలిపివేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఫిర్యాదులు స్వీకరించి చర్యలు తీసుకోవాల్సిన స్థానిక అధికారులు వాటిని పక్కన పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు వాపోతున్నారు."న్యాయం కోసం కార్యాలయానికి వెళ్లినా ఫలితం లేదుడ కానీ నెలనెలా జీతాలు మాత్రం తీసుకుంటున్నారు" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బదిలీ చేయాలన్న డిమాండ్డ బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్న ప్రజలుసమాచార హక్కు చట్టంపై అవగాహన లేకుండా వ్యవహరిస్తున్న అధికారులను వెంటనే ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా, భూ బాధితుల ఫిర్యాదులను పట్టించుకోని కింద స్థాయి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ప్రశ్నలు పెరుగుతున్నాయిడ సమాధానాలు ఎప్పుడు?కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సమాచారం హక్కు చట్టం అమలు కాకపోతే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుంది? అధికారుల బాధ్యత ఎక్కడ? అనే ప్రశ్నలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి.చట్టాన్ని పాటించని కార్యాలయండ బాధ్యత ఎవరికి?ఈ ఘటనతో కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ కార్యాలయం పనితీరుపై పెద్ద ఎత్తున అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇకపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? లేక ఈ వ్యవహారం కూడా మామూలుగా మిగిలిపోతుందా? అన్నది వేచి చూడాల్సిందే.ప్రజల హక్కులను తుంగలో తొక్కే ఈ ధోరణి కొనసాగితేడ ఆగ్రహం మరింత ఉద్ధృతం కావడం ఖాయం!

## బైపీసీలో 1000కి 990



జోగులాంబ గద్వాల ఏప్రిల్ 12 ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాలు వెలబడిన తర్వాత ప్రైవేటు సంస్థల కళాశాల హోవ అంతా ఇంతా కాదు అత్యధిక మార్కులు మావే అంటూ ఆర్భాటాలు చేస్తుంటాయి. అయితే ఈ ఏడాది ప్రభుత్వ కళాశాలల సైతం ప్రైవేటు సంస్థలకు దీటుగా ఫలితాలు రాబడ్డాయి. వడ్డేపల్లి మున్సిపాలిటీలో శాంతినగర్ జమ్మలమడుగు కాలనీకి చెందిన ఝాన్సీ జడ్చర్ల గురుకుల పాఠశాలలో బైపిసి చదువుతూ 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి కళాశాలకు టాపర్ గా నిలిచింది ఝాన్సీ . వీరి తల్లిదండ్రులు శాంతినగర్ లో ఎగ్గు చపాతి బండి నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. తమ కష్టానికి తగిన ఫలితం లభించినందుకు ఝాన్సీ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. వాట్సాప్ గ్రూప్ లలో ఝాన్సీ కి అభినందనలు తెలియజేశారు.

## జిల్లా టాపర్లుగా ఎల్ ఎన్ ఆర్



(జోగులాంబ గద్వాల ఏప్రిల్ 12 . ఇంటర్ ఫలితాలలో శాంతినగర్ లక్ష్మీనారాయణ రెడ్డి జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థులు జిల్లా టాపర్లు గా నిలిచారు. ప్రథమ సంవత్సరం సీఈసీ లో ఎస్ కె వలి 454 ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బి. మనోహర్ 944 మార్కులు సాధించి జిల్లా టాపర్లుగా నిలిచినట్లు కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి తెలిపారు

## ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగుతాయి : నెతన్యాహు



అలెప్పో: ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగుతాయని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అన్నారు. ఇంకా చేయాల్సింది చాలా ఉందని నెతన్యాహు ఒక వీడియో సందేశంలో తెలిపారు. ప్రత్యక్ష శాంతి చర్చలు ప్రారంభించేందుకు లెబనాన్ ఇటీవలి వారాల్లో వివిధ పక్షాలతో సంప్రదింపులు జరిపిందని కూడా నెతన్యాహు వెల్లడించారు. పోరాటం ఇంకా ముగియలేదని బెంజమిన్ నెతన్యాహు శనివారం రాత్రి అన్నారు. "వారు మమ్మల్ని ఉక్కిరిబిక్కిరి చేయాలనుకున్నారు, ఇప్పుడు మేము వారిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాము," అని ఇరాన్ మరియు దాని మిత్రదేశాల ప్రకటనలను ఉద్దేశిస్తూ నెతన్యాహు వ్యాఖ్యానించారు. ఇరాన్ వద్ద ఉన్న సుసంపన్నం చేసిన యురేనియంను తొలగించాలని కూడా నెతన్యాహు డిమాండ్ చేశారు. చర్చలకు ముందస్తు షరతుగా హిజ్బుల్లాను నిరాయుధపరచాలని, ఈ ఒప్పందం తరతరాలుగా నిలిచి ఉండే నిజమైన శాంతి ఒప్పందంగా ఉండాలని డిమాండ్ చేశారు.

## యుపిలో 2.04 కోట్ల ఓట్లు తొలగింపు



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (ఎస్ఐఆర్.2.0) ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాల్లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్‌లో 2.04 కోట్ల పేర్లు తొలగించడంతో రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 13.39 కోట్లకు తగ్గింది. ఇది సవరింపు ప్రక్రియకు ముందు ఉన్న 15.44 కోట్లతో పోలిస్తే సుమారు 13.24% తగ్గుదలగా నమోదైంది. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జరిగిన ఎస్ఐఆర్ రెండో దశలో మొత్తం 5.38 కోట్లకు పైగా ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయి. ఇది మొత్తం ఓటర్లలో 10.56% తగ్గుదలగా నిలిచింది. ఉత్తర ప్రదేశ్‌లోనే అత్యధికంగా 2.04 కోట్ల తొలగింపులు జరగగా, పశ్చిమ బెంగాల్‌లో సుమారు 91 లక్షల పేర్లు తొలగించబడ్డాయి. శాతం పరంగా చూస్తే అండమాన్ ఁ నికోబార్ దీవుల్లో 16.9% తగ్గుదలతో అగ్రస్థానం ఉండగా, ఉత్తర ప్రదేశ్ మరియు గుజరాత్ రాష్ట్రాల్లో సుమారు 13% తగ్గుదల నమోదైంది. ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో వరుసగా 12% మరియు 11.5% తొలగింపులు నమోదయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఇది 11.7% కాగా, కేరళలో కేవలం 2.7% మాత్రమే తగ్గుదల కనిపించింది. ఎస్ఐఆర్ 2.0 ప్రకారం ఈ తొలగింపులకు ప్రధాన కారణాలుగా 1.46 కోట్ల మంది ఓటర్లు మరణించినట్లు గుర్తించడం, 4.6 కోట్లకు పైగా నివాసం మారడం, 44 లక్షల మంది ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాల్లో నమోదు కావడం వంటి అంశాలు పేర్కొన్నారు. తొలగింపుల్లో అధిక భాగం పట్టణ ప్రాంతాల్లోనే నమోదవగా, గైర్హాజరు, నివాసం మారిన, మరణించిన (ఏఎస్డీ) వర్గాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నారు. ఉత్తర ప్రదేశ్ తుది జాబితాలో ప్రస్తుతం 13.39 కోట్ల మంది ఓటర్లు ఉండగా, అందులో 7.3 కోట్ల మంది పురుషులు, 6.09 కోట్ల మంది మహిళలు, 4,206 మంది తృతీయ లింగ ఓటర్లు ఉన్నారు. అలాగే 18--19 ఏళ్ల వయస్సు గల 17 లక్షల కొత్త ఓటర్లు జాబితాలో చేరారు. జనవరిలో విడుదలైన ముసాయిదా జాబితాలో 2.89 కోట్ల పేర్లు తొలగించడంతో భారీ తగ్గుదల కనిపించినప్పటికీ, ప్రజల అభ్యంతరాలు, ఫిర్యాదుల మేరకు 84.28 లక్షల పేర్లు తిరిగి చేర్చడంతో తుది తగ్గుదల కొంత తగ్గింది. అయితే సాంకేతిక సమస్యలు కూడా వెలుగుచూశాయి. సుమారు 1.04 కోట్ల మంది ఓటర్ల వివరాలు పాత జాబితాలతో సరిపోలకపోవడం, 2.22 కోట్ల కేసుల్లో పత్రాల తనిఖీలో తార్కిక వ్యత్యాసాలు గుర్తించడం జరిగింది. పశ్చిమ బెంగాల్‌లో 2002 నాటి జాబితాలతో అనుసంధానం లేకపోవడం వల్ల సుమారు 27 లక్షల మంది ఓటర్లు అగమ్యగోచరంగా ఉన్నారు. ఈ ప్రక్రియ దేశవ్యాప్తంగా వివాదాస్పదంగా మారింది. రెండో దశపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో మైక్రో అబ్జర్వర్లు, ధృవీకరణ ప్రక్రియలతో ఇది మరింత సంక్లిష్టమైంది. ఉత్తర ప్రదేశ్‌లో ప్రక్రియ పూర్తి చేయడంలో ఆలస్యం జరిగి, క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, విచారణలు పూర్తి కాకముందే గడువులు నాలుగు సార్లు పొడిగించాల్సి వచ్చింది. మొత్తం మీద, భారీ స్థాయిలో ఓటర్ల తొలగింపులు, సాంకేతిక లోపాలు, న్యాయపరమైన వివాదాలు ఎన్నికల ప్రక్రియపై చర్చలకు దారితీశాయి.

## బీజేపీ ఎంపీలకు 'త్రీ-లైన్' విప్ జారీ



ఢిల్లీ: ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో బీజేపి (దీజీూ) తన ఎంపీలకు 'త్రీ-లైన్ విప్' జారీ చేసింది. ఈ సమావేశాల సమయంలో పార్టీ ఎంపీలందరూ తప్పనిసరిగా పార్లమెంట్‌కు హాజరుకావాలని ఆదేశించింది. ప్రభుత్వం కొన్ని కీలకమైన బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించుకునే అవకాశం ఉన్నందున, సభ్యులందరూ సభకు హాజరై ప్రభుత్వానికి మద్దతు తెలపాలని పార్టీ చీఫ్ విప్ స్పష్టం చేశారు. కేంద్ర మంత్రులతో సహా ఎంపీలందరూ ఈ మూడు రోజుల పాటు సభలోనే ఉండాలని.. ఈ సమయంలో ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని, హాజరు కచ్చితంగా ఉండాలని విప్ స్పష్టం చేసింది. ఈ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించనుంది. ముఖ్యంగా, రిజర్వేషన్ల అమలు కాలపరిమితికి సంబంధించి కీలక సవరణలు చేసే యోచనలో ప్రభుత్వం ఉంది. 2023 నాటి 'నారీ శక్తి వందన్ అధినియం' ప్రకారం.. మహిళా రిజర్వేషన్లు తదుపరి జనాభా గణన మరియు నియోజకవర్గాల పునర్విభజన (డెలిమిటేషన్) తర్వాతే అమలు కావాల్సి ఉంది. అయితే, జనాభా గణనలో జాప్యం జరుగుతున్నందున 2011 జనాభా లెక్కల ఆధారంగానే ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. మరోవైపు, ప్రధాని మోదీకి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే లేఖ రాశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాతే మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే బిల్లు తీసుకొస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన, ఇతర అంశాలపై స్పష్టత లేకుండా, ఈ చారిత్రాత్మక చట్టంపై అర్థవంతమైన చర్చ జరపడం అసాధ్యమని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు.

## దిగ్గజ 'స్వరరాణి' ఆశా భోంస్లే మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



తాడేపల్లి: దిగ్గజ 'స్వరరాణి' ఆశా భోంస్లే మృతిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆశా భోంస్లే బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆశా అద్భుతమైన కంఠం ప్రతి ఇంటిలోనూ ప్రతిధ్వనించాయి. ఆశా భోంస్లే కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి 'ఓం శాంతి!' అని పేర్కొన్నారు. ప్రముఖ గాయని ఆశా భోంస్లే (92) ఆదివారం కన్నుమూశారు. ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

# రూ.1,856 కోట్ల నిఘా డ్రోన్ కనిపించుట లేదు

## హార్మూజ్‌పై సీక్రెట్ ఆపరేషన్ సందర్భంగా అదృశ్యం అమెరికాకు మరో భారీ ఎదురుదెబ్బ



ఇరాన్‌పై యుద్ధంలో అమెరికాకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. నావికాదళానికి చెందిన అత్యంత ఖరీదైన నిఘా డ్రోన్‌ను అగ్రరాజ్యం కోల్పోయినట్టు సమాచారం. గురువారం హార్మూజ్ జలసంధి సమీపంలో గగనతలంలో సీక్రెట్ మిషన్ సందర్భంగా ఉదంతం చోటుచేసుకున్నట్టు తెలుస్తోంది. ఎంక్యూ--4సీ ట్రైటాన్‌గా పిలిచే ఈ డ్రోన్ ఖరీదు ఏకంగా 20 కోట్ల డాలర్లు (రూ.1,856 కోట్లు) కావడం గమనార్హం. రాడార్ల నుంచి హఠాత్తుగా అదృశ్యం కావడం సంచలనాత్మకంగా మారింది. ప్రస్తుతానికి కనిపించడం లేదు. ఎంక్యూ-4సీ ప్రమాదవశాత్తూ డ్రోన్ కూలిపోయిందా? లేక ఇరాన్ సైన్యం కూల్చివేసిందా? అనేది నిర్ధారణ కాలేదు. ఈ నిఘా డ్రోన్‌ను 2018లో అమెరికా సైన్యంలో ప్రవేశపెట్టారు. యుద్ధంలో కోల్పోవడం ఇదే మొదటిసారి. పశ్చిమాసియా యుద్ధంలో అమెరికా ఇప్పటికే భారీగా నష్టపోయింది. ఎఫ్--15ఇ, ఎ--10 వంటి ఆధునిక యుద్ధ విమానాలు నేలకూలాయి. ఎంక్యూ--4సీను



కోల్పోవడంతో ఆ నష్టం మరింత పెరుగుతోంది. తొమ్మిది ఎంక్యూ--9 రీపర్ డ్రోన్లను కూడా అమెరికా నష్టపోయింది. మొత్తానికి పశ్చిమాసియా యుద్ధం అమెరికాకు అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిపోయింది.

### డ్రోన్ నుంచి అత్యవసర సంకేతం

ఎంక్యూ-4సీ డ్రోన్ ఆచూకీ కోసం అమెరికా సైన్యం గాలిస్తున్నప్పటికీ ఆశించిన ఫలితం కనిపించడం లేదు. హార్మూజ్ జలసంధిపై మూడు గంటల మిషన్ తర్వాత ఈ డ్రోన్ ఇటలీ దేశం సిగోనెల్లాలోని తన స్థావరానికి తిరిగి వస్తుండగా కనిపించకుండా పోయింది. అదృశ్యమయ్యే ముందు అత్యంత వేగంగా కిందికి దిగినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ డేటా చూపుతోంది. కేవలం కొన్ని సెకండ్ల వ్యవధిలోనే 50 వేల అడుగుల ఎత్తు నుంచి 10 వేల అడుగుల ఎత్తుకు దిగినట్లు చెబుతోంది. అత్యంత అధునాతనమైన మానవరహిత నిఘా డ్రోన్లలో ఒకటైన ఎంక్యూ-4సీ ట్రైటాన్ తొలుత సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించి ఆకస్మికంగా ఇరాన్ వైపు మళ్లింది. రాడార్ నుంచి అదృశ్యమయ్యే ముందు 7700 అనే కోడ్‌ను పంపించింది. ఇది ఒక అత్యవసర సంకేతం. అయితే, ఆ అత్యవసర పరిస్థితి ఏమిటన్నదానిపై ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. అసలు హార్మూజ్ గగనతలంలోకి నిఘా డ్రోన్ ఎందుకు వెళ్లిందన్నది తెలియరాలేదు. పర్షియల్ గల్ఫ్ చుట్టుపక్కల పర్యవేక్షణ కోసం అమెరికా నావికాదళం గత నెల రోజులుగా ఎంక్యూ-4సీ ట్రైటాన్‌ను ఉపయోగిస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందానికి ఒకరోజు ముందు ఈ నెల 7వ తేదీన ఈ డ్రోన్ ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్‌పై చక్కర్లు కొట్టిందని చెబుతున్నారు. గతవారం ఎఫ్--15ఇ ఫైటర్ జెట్‌ను ఇరాన్ కూల్చివేసిన తర్వాత సహాయక చర్యల్లో డ్రోన్ పాలుపంచుకుంది. ఇది సాధారణ డ్రోన్ కాదు. సుదీర్ఘ కాలంపాటు సముద్ర నిఘా, పర్యవేక్షణ కోసం రూపొందించారు. 24 గంటలపాటు గాల్లో ఆగకుండా ఎగరగలదు. అమెరికా సైన్యానికి తురుపుముక్క లాంటి డ్రోన్ అదృశ్యం కావడం, ఇప్పటికీ ఆచూకీ లేకపోవడం మిస్టరీగా మారింది.

# బెంగాలీలను మైనార్టీలు కానివ్వం

**అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి అమలు చేస్తాం**

**బుజ్జగింపు రాజకీయాలను అంతం చేస్తాం..**

**ఓటు బ్యాంకు రాజకీయాలను సహించే ప్రసక్తే లేదు**

**చొరబాటుదార్లు తట్టాబుట్టా సర్దుకొని వెళ్లిపోవాల్సిందే**

**ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ స్పష్టీకరణ**



జాంగీపూర్/కత్వా/కుష్మాండీ: పశ్చిమ బెంగాల్‌లో బుజ్జగింపు రాజకీయాలను అంతం చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి అమలు చేస్తామని, బెంగాల్ ప్రజలను సొంత రాష్ట్రంలో మైనార్టీలు కానివ్వబోమని తేల్చిచెప్పారు. శనివారం బెంగాల్‌లోని జాంగీపూర్, కత్వా, కుష్మాండీలో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ అసెంబ్లీ ఎన్నికలను బెంగాల్ గుర్తింపు, భవిష్యత్తు పరిరక్షణ కోసం జరుగుతున్న యుద్ధంగా అభివర్ణించారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని, చొరబాటుదార్లకు మద్దతు ఇస్తోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే చొరబాటుదార్లను బయటకు పంపిస్తామని పునరుద్ఘాటించారు. జాతీయ భద్రతే తమకు ముఖ్యమని తేల్చిచెప్పారు. అక్రమ వలసల కారణంగా బెంగాల్‌లో చాలా ప్రాంతాల్లో జనాభా నిష్పత్తి మారిపోయిందని ఆందోళన వ్యక్తంచేశారు. 'మా, మాటీ, మనుష్'నినాదాన్ని తృణమూల్ కాంగ్రెస్ వదిలేసిందని, అధికారం నిలబెట్టుకోవడానికి చొరబాటుదార్లపై ఆధారపడుతోందని ధ్వజమెత్తారు. వారి ఓట్లతో వారి కోసం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నదే తృణమూల్ కాంగ్రెస్ ఉద్దేశమని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలను ఇకపై సహించే ప్రసక్తే లేదన్నారు. ప్రజలంతా ఏకమై ప్రభుత్వాన్ని మార్చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు వేసే ప్రతి ఓటు బీజేపీకి ఆశీర్వాదంగా మారాలని చెప్పారు. ప్రధానమంత్రి ప్రసంగం ఆయన మాటల్లోనే..

### కమ్యూనిస్టులకు కార్బన్ కాపీగా తృణమూల్

"బెంగాల్‌లో మార్పు తీసుకొస్తాం. రాష్ట్రాన్ని కాపాడుతాం. మార్పును ఎవరూ అడ్డుకోలేరు. బెంగాల్‌లో అహంకారం ప్రదర్శించిన ఎంతోమంది అడ్రస్ లేకుండాపోయారు. బ్రిటిష్ పాలకులతోపాటు కాంగ్రెస్, వామపక్షాలు గతంలో ఏమైందో చూశాం. ఇప్పుడు అదే పరిస్థితి తృణమూల్ కాంగ్రెస్‌కు ఎదురవుతుంది. బెంగాల్‌లో శ్రీరామనవమి వేడుకల్లో హింస జరిగితే మమతా బెనర్జీ ప్రభుత్వం నిందితులను కాపాడింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తప్పదని తేలడంతో తృణమూల్ కాంగ్రెస్ నాయకులు అది సహించలేక తప్పుడు వీడియోలు, అబద్ధాలను పోస్టు చేస్తున్నారు. అస్సాం, పుదుచ్చేరిలోనూ ఇలాంటి కుతంత్రాలు సాగించారు. అబద్ధాలను నమ్మొద్దని ప్రజలను కోరుతున్నా. ఎన్నికల్లో ఉత్సాహంగా పాలుపంచుకోవాలి. బీజేపీని గెలిపించుకోవాలి. మా, మాటీ, మనుష్ నినాదంతో అధికారంలోకి వచ్చిన తృణమూల్ కాంగ్రెస్ చివరకు కమ్యూనిస్టు పార్టీలకు కార్బన్ కాపీగా మారిపోయింది. కమ్యూనిస్టు శక్తులు, సిండికేట్లు తృణమూల్ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయి. కమ్యూనిస్టుల పాలనలో జరిగినట్లుగానే వేధింపులు, అరాచకాలు, అవినీతి అక్రమాలు కొనసాగుతున్నాయి. వామపక్ష కార్యకర్తలు ఓట్ల కోసం ప్రజలను బెదిరించేవారు. నేడు టీఎంసీ రౌడీలు సైతం అదే పని చేస్తున్నారు. అక్రమ ఆయుధా లు, డ్రగ్స్, పశువుల అక్రమ రవాణా, కట్ మనీ, కమీషన్లు.. ఇలా అన్నింటినీ తృణమూల్ కాంగ్రెస్ కాంట్రాక్టు తీసుకుంది. బీజేపీ అధికారంలోకి వచ్చాక అవినీతిపరులను కచ్చితంగా శిక్షిస్తాం. ప్రజలను వేధించినవారి కోసం జైలు తలుపులు తెరుచుకుంటాయి" అని అన్నారు.

### శరణార్థులకు భారత పౌరసత్వం

"బీజేపీ అధికారంలోకి రాగానే మతువా, నామశూద్ర వర్గాలతోపాటు ఇతర శరణార్థులకు సీఏఏ కింద భారత పౌరసత్వం కల్పించే ప్రక్రియను వేగవంతం చేస్తాం. చొరబాటుదార్లు తట్టాబుట్టా సర్దుకొని వెళ్లిపోవాల్సిందే. వారు వెనక్కి వెళ్లిపోవాల్సిన సమయం వచ్చింది. చొరబాటుదార్లను కాపాడేవారికి కూడా శిక్ష తప్పదు. బెంగాల్‌లో మా నినాదం సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ ఒక్కటే కాదు. మరొకటి కూడా ఉంది. అదే సబ్‌కా హిసాబ్. ప్రతి అరాచకవాదిని, అవినీతిపరుడిని శిక్షిస్తాం. శరణార్థులకు రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుంది. అలాగే బీజేపీ పాలనలో బెంగాల్‌ను ఉన్నత శిఖరాలకు చేరుస్తాం. ఓటింగ్‌లో మహిళల భాగస్వామ్యం అధికంగా ఉన్నచోట బీజేపీ విజయం సాధిస్తోంది. బెంగాల్‌లోనూ మహిళల ఓట్లతో అధికారంలోకి రాబోతున్నాం. ప్రజలంతా కలిసి తృణమూల్ కాంగ్రెస్ పాలనను అంతం చేయాలి. బీజేపీ పాలన వచ్చాక.. తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, సిండికేట్ల అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తాం. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. బెంగాల్‌లో అమలవుతున్న పథకాలను కొనసాగిస్తాం. వాటిని ఆపబోం"అని మోదీ స్పష్టం చేశారు.

### మహిళల భద్రతే మా ధ్యేయం

"మహిళల భద్రతకు బీజేపీ సర్కార్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో మహిళలపై లెక్కలేనన్ని నేరాలు జరిగాయి. వారిని దారుణంగా వేధించారు. మా ప్రభుత్వం వచ్చాక నేరగాళ్లను కఠినంగా శిక్షిస్తాం. పాత కేసులను మళ్లీ తెరుస్తాం. ఇది మోదీ గ్యారంటీ. మహిళల భద్రతే మా ధ్యేయం. తృణమూల్ ప్రభుత్వం ఫుట్‌బాల్ ఆటను కూడా సిండికేట్లకు అప్పగించింది. గత డిసెంబర్‌లో అర్జెంటీనా ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీ కోల్‌కతా పర్యటన సందర్భంగా గందరగోళం జరిగింది. ఆ సిగ్గుచేటైన చిత్రాలను ప్రపంచమంతా చూసింది. బెంగాల్‌లో ప్రభుత్వం అంటే సిండికేట్, సిండికేట్ అంటే ప్రభుత్వం అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. చట్టవిరుద్ధమైన పాలనకు పర్యాయపదం తృణమూల్ సర్కార్. మమతా బెనర్జీ పార్టీకి సిద్ధాంతాలు, విలువులు లేవు. అందుకే అది ఇతర రాష్ట్రాల్లో అడుగుపెట్టలేకపోయింది"అని మోదీ అన్నారు.

# 'తొలగింపుల' జాతర!

పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 23న జరగబోయే తొలి దశ పోలింగ్‌కు సంబంధించి తాజాగా 27 లక్షల 17 వేలమంది ఓటర్లు జాబితాల నుంచి కనుమరుగైనట్టు సోమవారం అర్ధరాత్రి దాటాక ఎన్నికల సంఘం (ఈసీ) విడుదల చేసిన తుది జాబితా వెల్లడిస్తోంది. దీంతో ఇప్పటివరకూ జాబితాల్లో పేర్లు లేనివారి సంఖ్య దాదాపు 91 లక్షలకు చేరింది. రెండో దశకు సంబంధించి తొలగింపులు కూడా కలుపుకొంటే ఇది కోటికన్నా ఎక్కువే ఉండొచ్చు. న్యాయ నిర్ణయ పరిధి (అజ్యుడికేషన్) ప్రక్రియ గత నెలలో మొదలయ్యాక ఈసీ విడుదల చేసిన అనుబంధ జాబితా ఇది. సహజంగానే ముస్లిం మెజారిటీ ఉన్న ముర్షీదాబాద్‌లో అత్యధికుల పేర్లు తొలగించారు. అక్కడ అజ్యుడికేషన్ పరిధిలోకెళ్లిన 11,01,145 మందిలో 4,55,137 మంది అనర్హులుగా తేలారు. 'స్వచ్ఛమైన' జాబితాతోనే ఎన్నికలు నిర్వహించాలన్న దృఢ నిశ్చయంతోనే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)కు శ్రీకారం చుట్టామని బిహార్‌లో ఏరివేతలు మొదలెట్టినప్పుడే ఈసీ చెప్పింది. ఉద్దేశం మంచిదే కావొచ్చు. కానీ బిహార్ అనుభవం తర్వాతైనా ఆ ప్రక్రియకు పట్టే సమయంపై అంచనా ఉండాలి. అది లేకపోబట్టే లక్షలాదిమంది ఓటర్లు ఈసారి ఓటింగ్‌కు దూరం కాబోతున్నారు. వారి అప్పీళ్లపై ట్రిబ్యునళ్ల విచారణ జరుగు తోంది. వారిలో విశ్వసనీయమైన ఓటర్లుగా నిర్ధారణయ్యేవారు కూడా ఉండొచ్చు. కానీ 2031 అసెంబ్లీ ఎన్నికలకు తప్ప వారు ఓట్లేయటం సాధ్యపడదు. న్యాయ నిర్ణయ ప్రక్రియకు సమయం పడుతుంది గనుక అంతవరకూ ఓటర్ల జాబితాలను ఆపటం సాధ్యపడదని సోమవారం సుప్రీంకోర్టు చెప్పటంతో అలాంటి ఓటర్లకు ప్రస్తుతానికి తలుపులు మూసుకుపోయాయి. ఈ నెల 23న పోలింగ్ జరగబోయే 152 నియోజక వర్గాలకు సంబంధించిన ఓటర్ల తుది జాబితా సోమవారం విడుదలైంది. 29న రెండో దశలో 142 నియోజకవర్గాల్లో జరగబోయే పోలింగ్‌కు సంబంధించిన జాబితా బుధవారం అర్ధరాత్రి విడుదలవుతుంది. వ్యవధి తక్కువున్న తరుణంలో సుదీర్ఘ సమయం పట్టే ఇంత పెద్ద ప్రక్రియను ఒక అంచనా లేకుండా ఈసీ చేపట్టడాన్ని ధర్మాసనం తప్పుబట్టకపోవచ్చు గానీ, సాధారణ పౌరుల దృష్టిలో ఈసీది దోషమే అవుతుంది. ఎందుకంటే వారు బాధితులు. నిజానికి బిహార్ 'సర్' బెంగాల్‌తో పోలిస్తే ఎంతో మెరుగు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే తొలగింపులు పూర్తికావటం వల్ల ఫామ్--6 ద్వారా తిరిగి జాబితాలోకెక్కడానికి చాలామందికి అవకాశం వచ్చింది. బెంగాల్‌లో ఆ అదృష్టం దక్కలేదు. తమ పేరుందనుకునే లోగానే ఎవరో ఫామ్--7 కింద ఫిర్యాదు చేశారన్న కారణంతో ఓటర్లకు తాఖీదులు పోయాయి. పనులన్నీ మానుకుని కార్యాలయాల చుట్టూ తిరిగి అవసరమైన పత్రాలు తీసుకెళ్లినా సమస్య పరిష్కారం అనుమానమే.




నిబంధనల ప్రకారం 2002 రికార్డులతో లింక్ లేని (అన్‌మ్యాప్డ్) సంగతి బయటపడినా, పేర్లలో అక్షర క్రమంలో స్వల్ప తేడాలొచ్చినా అనర్హులుగా జమవేయటం పెను సమస్యగా మారింది. తాజా జాబితాలో పేర్లు లేని వారిలో అనేకులు అడిగిన పత్రాలన్నీ ఇచ్చినా ఫలితం లేకపోయిందని బావురు మంటున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పెద్దయెత్తున అందజేసే ఫామ్--7 పత్రాలను తీసుకుని, వాటి ఆధారంగా తొలగింపులు చేపడుతున్నారన్న ఆరోపణలు వాస్తవం అనటానికి ఒక బీజేపీ నాయకురాలి పేరిట దాఖలైన ఫిర్యాదులే తార్కాణం. ఆ సంగతే తనకు తెలియదని ఆమె చెప్పటం గమనించదగ్గ అంశం. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారి సమస్య ఎన్నికల్లో ఓటేయలేకపోవటం మాత్రమే అయితే ఎవరూ పెద్దగా పట్టించుకునేవారు కాదు. రెండేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన దొంగ ఓటర్ల జాతర మాదిరి ఉదంతాల్లో తప్ప చాలా సందర్భాల్లో పోలింగ్ 65 శాతానికి మించదు. కానీ ఈ 'సర్' వల్ల గల్లంతైన వారికి భవిష్యత్తులో కష్టాలు చుట్టుముడతాయి. వారి పౌరసత్వమే సంశయాస్పదంగా మారి దేశం నుంచి గెంటేసే ప్రమాదం ఏర్పడుతుంది. బెంగాల్‌లో పార్టీల మధ్య ఉన్న కలహాలు సాధారణ ఓటర్ల భవితవ్యాన్ని అగమ్యగోచరం చేస్తున్నాయి. ఈసీ సక్రమంగా వ్యవహ రించివుంటే, ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ఈ ప్రక్రియ పూర్తయ్యేలా ఏర్పాట్లు చేసుకుంటే సమస్యలు తలెత్తేవి కాదు. ఆ సంస్థ చేతగానితనం సామాన్యుల బతుకుల్ని అయోమయంలోకి నెట్టింది.

# 'విజయానికి వాళ్లే కారణం.. సంజూ కాదు'



ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ హ్యాట్రిక్ ఓటముల తర్వాత తొలి విజయాన్ని నమోదు చేసింది. మ్యాచ్ విజయంలో సంజూ శాంసన్, ఆయుష్ మాత్రేలు కీలకపాత్ర పోషించారు. అయితే సీఎస్‌కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మాత్రం బౌలర్ల వల్లే తమ జట్టు విజయం సాధించిందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం రుతురాజ్ మాట్లాడుతూ.. 'ఎట్టకేలకు సీజన్‌లో తొలి విజయం సాధించడం, సంతోషంతో మాట్లాడేందుకు మీ ముందుకు రావడం జరిగింది. ఇవాళ మేము ఆడిన తీరు చాలా గొప్పగా అనిపించింది. చెపాక్ స్టేడియంలో మేము ఎప్పుడు మొదట బ్యాటింగ్ చేసినా 200 నుంచి 210 స్కోరు చేయాలని అనుకునేవాళ్లం. కానీ స్లో పిచ్ కారణంగా ఆ స్కోరు చేయడం కాస్త కష్టంగా అనిపించేది. గత మ్యాచ్‌లతో పోలిస్తే అన్ని విషయాల్లో మెరుగయ్యాం. ఈరోజు సంజూ శాంసన్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ప్రత్యర్థిపై విరుచుకుపడ్డాడు. ఆయుష్ కూడా అద్భుతంగా రాణించాడు. కానీ ఇవాళ బౌలింగ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాలి. కచ్చితంగా ఈరోజు మ్యాచ్ గెలుపులో బౌలింగ్ పాత్రే కీలకం. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడం, ప్రణాళికలకు తగ్గట్టు బౌలింగ్ చేయడం మా విజయానికి కలిసొచ్చింది. మా బౌలర్ల కృషిని చూసి గర్వపడుతున్నా. నిజానికి మా బౌలింగ్ లైనప్‌లో 'ఎక్స్-ఫ్యాక్టర్' బౌలర్ లేకపోయి ఉండవచ్చు. కానీ ప్రతి మ్యాచ్‌లోనూ ఎంత ప్రభావవంతంగా ఉండాలి, ముందస్తుగా ఎలా ఆలోచించాలి, అదనపు బౌండరీలను ఎలా ఆపాలి అనే విషయాలపై మేం చర్చించుకుంటూనే ఉన్నాం. తొలి మూడు మ్యాచ్‌ల్లో మేము విజయానికి చేరువగా వచ్చినప్పటికీ ఒకటి రెండు ఓవర్లలో 20-25 పరుగులు సమర్పించుకోవడం గెలుపును దూరం చేశాయి. పవర్‌ప్లేలో మేం కొంచెం వెనకంజలో నిలిచినప్పటికీ ఆ తర్వాత అద్భుతంగా పుంజుకున్నాం. చెన్నై ఫ్యాన్స్ ఎప్పుడూ మాకు అండగా ఉంటారు. మేం ఎక్కడికి వెళ్లినా వారి మద్దతు, సందేశాలు మమ్మల్ని ఉత్సాహపరుస్తాయి. దేశంలో ఈ ప్రాంతం ప్రత్యేకం. ఇక్కడి ప్రజలు క్రికెట్‌ను ఆస్వాదిస్తూనే ఫ్రాంచైజీని అమితంగా ప్రేమిస్తుంటారు.' అని చెప్పుకొచ్చాడు. మ్యాచ్ విషయానికొస్తే తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. శాంసన్ సెంచరీ, శివమ్ దూబే అజేయ అర్ధసెంచరీతో రాణించారు. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 189 పరుగులకు ఆలౌటైంది.

# పంజాబ్ ప్రతాపం

### భారీ స్కోర్ల మ్యాచ్‌లో సన్‌రైజర్స్ పరాజయం
### అదరగొట్టిన ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్ , శ్రేయస్ అయ్యర్
### అభిషేక్ శర్మ మెరుపులు వృథా



న్యూ చండీగఢ్: ఐపీఎల్ 19వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుసగా రెండో పరాజయం మూట గట్టుకుంది. బ్యాటింగ్‌లో ఆశించిన స్కోరు చేయలేకపోయిన రైజర్స్... పేలవ బౌలింగ్‌తో మూల్యం చెల్లించుకుంది. శనివారం 'డబుల్ హెడర్'లో భాగంగా జరిగిన తొలి పోరులో సన్‌రైజర్స్ 6 వికెట్ల తేడాతో పంజాబ్ కింగ్స్ చేతిలో ఓడింది. మొదట హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (28 బంతుల్లో 74; 5 ఫోర్లు, 8 సిక్స్‌లు) దంచికొట్టగా... ట్రావిస్ హెడ్ (23 బంతుల్లో 38; 5 ఫోర్లు, 1 సిక్స్), క్లాసెన్ (33 బంతుల్లో 39; 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. లక్ష్యఛేదనలో పంజాబ్ కింగ్స్ 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 223 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య (20 బంతుల్లో 57; 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్ (25 బంతుల్లో 51; 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) మెరుపు హాఫ్ సెంచరీలు సాధించగా... 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' శ్రేయస్ అయ్యర్ (33 బంతుల్లో 69 నాటౌట్; 5 ఫోర్లు, 5 సిక్స్‌లు) అజేయ అర్ధశతకంతో జట్టును గెలిపించాడు.

### పవర్‌ప్లేలో 105 పరుగులు

రైజర్స్ ఇన్నింగ్స్ ప్రారంభమైన తీరు చూస్తే ఈ మ్యాచ్‌లో 300 పరుగుల రికార్డు స్కోరు ఖాయనిపించింది. తొలి రెండు ఓవర్లలో మూడు ఫోర్లు కొట్టిన అభిషేక్.. అర్ష్ దీప్ వేసిన మూడో ఓవర్‌లో 4, 4, 6, 6తో మొత్తం 24 పరుగులు రాబట్టాడు. యాన్సెన్ వేసిన తదుపరి ఓవర్‌లో హెడ్ 4, 6, 4 కొట్టగా... వైశాక్ వేసిన ఐదో ఓవర్‌లో అభిషేక్ నాలుగు సిక్స్‌లతో విజృంభించాడు. ఈ క్రమంలో అభిషేక్ 18 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. తదుపరి ఓవర్‌లో హెడ్ 'హ్యాట్రిక్' ఫోర్లు బాదగా... అభిషేక్ ఓ సిక్స్ కొట్టాడు. దీంతో ఆరు ఓవర్ల పవర్ ప్లే ముగిసేసరికి రైజర్స్ వికెట్ కోల్పోకుండా 105 పరుగులతో నిలిచింది. ఆ తర్వాత ఇన్నింగ్స్ గాడితప్పింది. శశాంక్ ఒకే ఓవర్‌లో హెడ్, అభిషేక్‌లను పెవిలియన్‌కు చేర్చగా... కెప్టెన్ ఇషాన్ కిషన్ (17 బంతుల్లో 27; 3 ఫోర్లు, 1 సిక్స్) ఓ మాదిరిగా ఆడినా... మరో ఎండ్‌లో క్లాసెన్ ధాటి కనబర్చలేకపోయాడు. అనికేత్ (18) అనూహ్యంగా రనౌట్ కాగా... నితీశ్ రెడ్డికి (0 నాటౌట్)ఒక్క బంతి మాత్రమే ఆడే అవకాశం దక్కింది. పవర్‌ప్లే తర్వాత 14 ఓవర్లలో హైదరాబాద్ 114 పరుగులే చేసి 6 వికెట్లు కోల్పోయింది.

### ధనాధన్ ఆరంభం

సన్‌రైజర్స్ ఓపెనర్లను మరిపించే స్థాయిలో పంజాబ్ ఇన్నింగ్స్ ఆరంభమైంది. ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ ప్రతి బంతిని బాదడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపించారు. ఆర్య తొలి ఓవర్‌లో 4, 6, 4 కొట్టగా... తర్వాతి రెండు ఓవర్‌లలో ప్రభ్‌సిమ్రన్ రెండేసి ఫోర్లు, రెండేసి సిక్స్‌లు బాదాడు. ఈ జంట ఏ బౌలర్‌ను వదలకుండా విరుచుకుపడటంతో... పవర్‌ప్లే ముగిసేసరికి పంజాబ్ వికెట్ కోల్పోకుండా 93 పరుగులు చేసింది. ఈ క్రమంలో హర్షల్ పటేల్ ఓవర్‌లో వరుసగా 6, 6, 4, 4 కొట్టిన ఆర్య 16 బంతుల్లోనే హాఫ్‌సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కాసేపటికి ప్రభ్‌సిమ్రన్ 24 బంతుల్లో ఈ ఫీట్ అందుకున్నాడు. వీరిద్దరు అవుటయ్యాక ఇన్నింగ్స్‌ను నడిపించే బాధ్యత శ్రేయస్ తీసుకున్నాడు. ఆచితూచి ఆడుతూ ముందుకు సాగిన అయ్యర్ 24 బంతుల్లో 'ఫిఫ్టీ' కొట్టడంతో పాటు జట్టును విజయతీరాలకు చేర్చాడు.

### స్కోరు వివరాలు

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి) అర్ష్ దీప్ (బి) శశాంక్ 74; హెడ్ (సి) బార్ట్‌లెట్ (బి) శశాంక్ 38; ఇషాన్ (సి) యాన్సెన్ (బి) అర్ష్ దీప్ 27; క్లాసెన్ (సి) కూపర్ (బి) బార్ట్‌లెట్ 39; అనికేత్ (రనౌట్) 18; సలీల్ (సి) బార్ట్‌లెట్ (బి) అర్ష్ దీప్ 9; నితీశ్ రెడ్డి (నాటౌట్) 0; హర్ష్ దూబే (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 13; మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 219.

వికెట్ల పతనం: 1-120, 2-122, 3-169, 4-195, 5-214, 6-218.

బౌలింగ్: అర్ష్ దీప్ 4-0-50-2; బార్ట్‌లెట్ 4-0-42-1; యాన్సెన్ 4-0-40-0; వైశాక్ 2-0-33-0; శశాంక్ 3-0-20-2; చాహల్ 3-0-33-0.

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: ఆర్య (సి) నితీశ్ రెడ్డి (బి) శివాంగ్ 57; ప్రభ్‌సిమ్రన్ (సి) క్లాసెన్ (బి) శివాంగ్ 51; కూపర్ (సి) అభిషేక్ (బి) శివాంగ్ 11; శ్రేయస్ అయ్యర్ (నాటౌట్) 69; నేహల్ వధేరా (బి) హర్ష్ 14; శశాంక్ (నాటౌట్) 16; ఎక్స్‌ట్రాలు 5; మొత్తం (18.5 ఓవర్లలో 4 వికెట్లకు) 223.

వికెట్ల పతనం: 1-99, 2-117, 3-128, 4-197.

బౌలింగ్: హర్ష్ దూబే 4-0- 38-1; జైదేవ్ ఉనాద్కట్ 3-0-40-0; ఇషాన్ మలింగ 3--0--46--0; హర్షల్ 2-0-39-0; శివాంగ్ కుమార్ 4-0-33-3; నితీశ్ రెడ్డి 2-0-20-0; అభిషేక్ 0.5-0-7-0.

# వేసవిలో దేశంలోని పలు రాష్ట్రాల్లో చాలా మంది తాగే సహజసిద్ధమైన పానీయాలు ఇవి.. ఎలా తయారు చేయాలంటే..?

వేసవి తీవ్రత పెరిగినప్పుడల్లా వేసవి పానీయాలను గుర్తు చేసుకుంటారు. చల్లదనం కోసం ఐస్ లాటేలు, కృత్రిమ రంగులతో ఉన్న సోడా డ్రింక్స్ కాదు, నేల నుంచే వచ్చిన సహజ పానీయాలే ఉత్తమం. పచ్చి మామిడి, పుదీనా కలిపిన పానీయం నుంచి జీలకర్ర, కరివేపాకుతో చేసిన మజ్జిగ వరకు.. ప్రతి ప్రాంతానికీ ప్రత్యేకమైన వేసవి పానీయాలు ఉన్నాయి. ఇవి ఆయుర్వేద సూత్రాలపై ఆధారపడి, స్థానిక వాతావరణానికి అనుగుణంగా రూపుదిద్దుకుని తరతరాలుగా లభిస్తున్నాయి. దేశంలో వేసవి కాలంలో ఎక్కువగా తయారు చేసే అత్యంత ప్రాచుర్యం పొందిన కొన్ని వేసవి పానీయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఆమ్ పన్నా, జల్జీరా, ఠండాయి..

ఆమ్ పన్నాను ఉత్తర భారత్ లో ఎక్కువగా తయారు చేస్తారు. పచ్చి మామిడితో చేసే ఈ పానీయం వేసవిలో అత్యంత ప్రాచుర్యం పొందింది. ఇది పుల్లగా, చల్లగా ఉండి శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ ను అందిస్తుంది. ఎండ దెబ్బ నుంచి రక్షణ కలిగించడంలో ఇది సహాయపడుతుంది. జల్జీరాను రాజస్థాన్, ఉత్తర భారత్ లో ఎక్కువగా తయారు చేస్తారు. జీలకర్ర, చింతపండు, పుదీనా కలిపి తయారు చేసే ఈ పానీయం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. భోజనం ముందు తాగితే ఆకలి పెరుగుతుంది, వేసవిలో శరీరానికి చల్లదనం ఇస్తుంది. అలాగే రాజస్థాన్, యూపీల్లో ఠండాయిని ఎక్కువగా తయారు చేస్తారు. పాలు, బాదం, సుగంధ ద్రవ్యాలతో తయారయ్యే ఠండాయి శరీరానికి చల్లదనం ఇవ్వడమే కాకుండా పోషకాలను కూడా అందిస్తుంది. ముఖ్యంగా పండుగల సమయంలో ఎక్కువగా తీసుకుంటారు.

సత్తు షర్బత్, కోకమ్ షర్బత్, మజ్జిగ..



సత్తు షర్బత్ బిహార్, యూపీల్లో ఎక్కువగా తయారు చేసే పానీయం. సత్తు (వేపిన శనగ పిండి)తో చేసే ఈ పానీయం ప్రోటీన్, ఫైబర్ అధికంగా కలిగి ఉంటుంది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచి, ఎక్కువసేపు ఆకలి లేకుండా ఉంచుతుంది. అదే విధంగా మహారాష్ట్ర, గోవాల్లో కోకమ్ షర్బత్ ను ఎక్కువగా తయారు చేస్తారు. కోకమ్ పండుతో చేసే ఈ పానీయం గులాబీ రంగులో ఉండి, జీర్ణాశయంలో వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియకు కూడా మంచిది. ఇక దేశవ్యాప్తంగా చేసే పానీయాల్లో మజ్జిగ / చాస్ ఒకటి. మజ్జిగ భారతదేశంలో ప్రతి ప్రాంతంలో కనిపించే సాధారణ పానీయం. ఇది ప్రోబయోటిక్ గుణాలు కలిగి ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీలకర్ర, అల్లం వంటి పదార్థాలతో కలిపితే ఇంకా ప్రయోజనకరంగా ఉంటుంది.

బేల్ షర్బత్, నన్నారి షర్బత్, సోల్కడీనీ..

వేసవిలో ఎక్కువగా తయారు చేసే పానీయాల్లో బేల్ షర్బత్ కూడా ఒకటి. దీనిని తూర్పు భారత్ లో ఎక్కువగా తయారు చేస్తూ ఉంటారు. బేల్ పండుతో చేసే ఈ పానీయం సహజంగా తీపిగా ఉండి శరీరాన్ని చల్లబరుస్తుంది. వేసవిలో ఇది శక్తినిస్తుంది. నన్నారి షర్బత్ ను దక్షిణ భారత్ లో తయారు చేస్తూ ఉంటారు. నన్నారి వేరు నుంచి తయారయ్యే ఈ పానీయం శరీరానికి చల్లదనం ఇచ్చి, చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. కొంకణ్ ప్రాంతంలో సోల్కడీనీ ఎక్కువగా తయారు చేస్తారు. కొబ్బరి పాలు, కోకమ్ కలిపి చేసే ఈ పానీయాన్ని భోజనం తర్వాత తీసుకుంటే జీర్ణక్రియకు సహాయపడుతుంది. శరీరానికి తక్షణ చల్లదనం ఇస్తుంది. నుంగు షర్బత్ ను తమిళనాడు, కేరళలో తయారు చేస్తూ ఉంటారు. తాటి ముంజలు (ఐస్ ఆపిల్)తో చేసే ఈ పానీయం సహజంగా తీపిగా ఉండి వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. ఇలా దేశంలోని ఈ సంప్రదాయ వేసవి పానీయాలు కేవలం దాహం తీర్చడానికే కాదు, శరీరాన్ని లోపల నుంచి చల్లబరచడానికి కూడా ఉపయోగపడతాయి. ప్రాసెస్డ్ డ్రింక్స్ కంటే ఇవి ఆరోగ్యకరమైన ఎంపికలు. ఎండ ఎక్కువగా అనిపించినప్పుడు ఈ సహజ పానీయాలను తాగడం మంచిది.

# ఏయే డ్రైఫ్రూట్స్‌ను అసలు రోజులో ఏ సమయంలో తీసుకుంటే మేలు చేస్తాయి..?

డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని సాధారణంగా భావిస్తారు. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. క్రమం తప్పకుండా వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటం, కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉండటం, రోజంతా శక్తి నిల్వ ఉండటం వంటి ప్రయోజనాలు లభిస్తాయి. అయితే డ్రైఫ్రూట్స్‌ను ఎప్పుడు తింటామనే విషయం కూడా వాటి ప్రయోజనాలపై ప్రభావం చూపుతుందని, డ్రైఫ్రూట్స్‌ను సరైన సమయంలో తీసుకోవడం వల్ల శరీరానికి ఎక్కువ ప్రయోజనం అందుతుందని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్ ను ఏయే సమయంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

### బాదంపప్పు, జీడిపప్పు..

ముందుగా బాదం గురించి చెప్పాలంటే, ఉదయం ఖాళీ కడుపుతో తినడం ఉత్తమ సమయంగా నిపుణులు సూచించారు. నానబెట్టిన బాదం తింటే మెటాబాలిజం వేగం పెరుగుతుంది. ఇవి శరీరానికి స్థిరమైన శక్తిని అందించడంతో పాటు ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి. అలాగే ఎక్కువసేపు ఆకలి లేకుండా ఉంచుతాయి. వాల్‌నట్స్‌ను సాయంత్రం సమయంలో తినడం మంచిది. ఇవి పోషకాలు శరీరంలో సులభంగా శోషించేందుకు సహాయపడతాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు, మెలటోనిన్ కలిగి ఉండటం వల్ల మెదడు పనితీరును మెరుగుపరచడంతోపాటు నిద్ర నాణ్యతను పెంచుతాయి. జీడిపప్పును మధ్యాహ్నం స్నాక్‌గా తీసుకోవడం ఉత్తమం. ఇవి మెగ్నీషియం, మంచి కొవ్వులు కలిగి ఉండి శరీరానికి దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయి. అయితే రాత్రి సమయంలో వీటిని తినడం మంచిది కాదని, అధిక కొవ్వు, ప్రోటీన్ ఉండటం వల్ల జీర్ణక్రియ నెమ్మదించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



### పిస్తా..

ఇక పిస్తా విషయానికి వస్తే, ఆరోగ్య లక్ష్యాలపై ఆధారపడి వీటిని తీసుకునే సమయం మారవచ్చు. సాధారణంగా పగటి సమయంలో స్నాక్‌గా తీసుకోవడం మంచిది. ఇవి ప్రోటీన్, ఫైబర్ సమృద్ధిగా ఉండి శక్తిని నిల్వ ఉంచడంలో సహాయపడతాయి.సరైన డ్రైఫ్రూట్స్‌ను సరైన సమయంలో తీసుకోవడం వల్ల శరీరానికి అనేక లాభాలు కలుగుతాయి. శక్తి స్థాయిలు మెరుగుపడటం, జీర్ణక్రియ బాగుపడటం, అవసరం లేని ఆకలి తగ్గడం, నిద్ర నాణ్యత పెరగడం, రోజంతా సమతుల్యమైన ఆహారపు అలవాట్లు ఏర్పడడం వంటి ప్రయోజనాలు అందుతాయి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే ఏం తింటామన్నది మాత్రమే కాదు, ఎప్పుడు తింటామన్నది కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. చిన్న మార్పులు చేస్తే శరీరం ఇచ్చే ఫలితాల్లో పెద్ద తేడా కనిపిస్తుందని వారు సూచిస్తున్నారు.

# రఫేల్ డీల్.. 'స్వదేశీ' అస్త్రాలకు పెద్దపీట!



భారత వాయుసేన(ఐఏఎఫ్)లో సుమారు రూ.3.25 లక్షల కోట్ల వ్యయంతో కొనుగోలు చేయనున్న 114 రఫేల్ మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎంఆర్‌ఎఫ్ఏ) ఒప్పందంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిబంధనను చేర్చబోతోంది. ఈ యుద్ధ విమానాల్లో భారతీయ క్షిపణులు, ఆయుధ వ్యవస్థలను ఏకీకృతం చేసేందుకు వీలుగా 'ఇంటర్‌ఫేస్ కంట్రోల్ డాక్యుమెంట్' (ఐసీడీ)ను ఒప్పందంలో అంతర్భాగం చేయాలని భారత్ నిర్ణయించుకుంది.

ఏమిటీ ఐసీడీ? దీని ప్రాముఖ్యత ఏంటి?

సాధారణంగా ఏ దేశమైనా ఇతర దేశాల నుంచి యుద్ధ విమానాలను కొనుగోలు చేసినప్పుడు ఆ విమానాల తయారీ సంస్థలు తమ సొంత క్షిపణులను మాత్రమే వాడుకునేలా సాఫ్ట్‌వేర్ కట్టడి చేస్తాయి. అయితే, రాబోయే 114 రాఫెల్ విమానాల విషయంలో భారత్ భిన్నమైన వ్యూహాన్ని అనుసరిస్తోంది. తుది ఒప్పందంలో ఐసీడీలో మార్పులు చేయడంతో భారత రక్షణ పరిశోధన సంస్థ (డీఆర్‌డీఓ) అభివృద్ధి చేసిన అత్యాధునిక క్షిపణులు రఫేల్ వ్యవస్థతో అనుసంధానం కావడానికి మార్గం సుగమం అవుతుంది. దీనివల్ల భవిష్యత్తులో మనం ఫ్రాన్స్ నుంచి ఖరీదైన క్షిపణులను కొనాల్సిన అవసరం లేకుండా దేశీయ టెక్నాలజీతో గాలిలో నుంచి గాలిలోకి ప్రయోగించే క్షిపణులను, ఇతర స్వదేశీ బాంబులను ఈ విమానాల ద్వారా ప్రయోగించవచ్చు.

మేక్ ఇన్ ఇండియాకు ఊతం

ఫిబ్రవరి 12న డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డీఏసీ) ఈ భారీ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది. వచ్చే నెలలో డసో ఏవియేషన్ సంస్థకు 'రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్' (ఆర్‌ఎఫ్‌పీ) జారీ కానుంది. మొత్తం 114 విమానాలలో 18 విమానాలు నేరుగా ఫ్రాన్స్ నుంచి సిద్ధంగా వస్తాయి. మిగిలిన 96 విమానాలు 25 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో భారత్‌లోనే తయారవుతాయి. ఇది దేశీయ రక్షణ రంగ తయారీలో ఒక కీలక మైలురాయిగా నిలవనుంది.

సోర్స్ కోడ్ వివాదంపై స్పష్టత

సోర్స్ కోడ్ బదిలీ విషయంలో వస్తున్న అపోహలను రక్షణ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు కొట్టిపారేశారు. ఏవియానిక్స్, రాడార్, ఫ్లైట్ కంట్రోల్ వంటి కీలక విధులను నియంత్రించే సోర్స్ కోడ్‌ను పంచుకోకపోవడం అంతర్జాతీయ రక్షణ రంగంలో ఒక ప్రామాణిక పద్ధతి. భారత్‌కు అత్యంత సన్నిహిత దేశాలైన రష్యా (Su-30 MKI విషయంలో), అమెరికా కూడా తమ సోర్స్ కోడ్‌లను ఎవరికీ పంచుకోవు. అయినప్పటికీ, ఐసీడీ ద్వారా సాఫ్ట్‌వేర్ అనుసంధానత లభిస్తుంది కాబట్టి, సోర్స్ కోడ్ లేకపోయినా మన ఆయుధాలను వాడుకోవడానికి ఎటువంటి ఆటంకం ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

# టెక్ స్టార్టప్‌ల్లోకి పెట్టుబడులు తగ్గాయ్..




న్యూఢిల్లీ: దేశీ టెక్నాలజీ అంకుర సంస్థల నిధుల సమీకరణ గత ఆర్థిక సంవత్సరంలో 11.7 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో నమోదైన 14.3 బిలియన్ డాలర్లతో పోలిస్తే 18 శాతం క్షీణించింది. అయితే, 2023--24లో సమీకరించిన 9.7 బిలియన్ డాలర్లతో పోలిస్తే పెరిగింది. మార్కెట్ ఇంటెలిజెన్స్ సంస్థ 'ట్రాక్షన్' ఇండియా టెక్ వార్షిక ఫండింగ్ నివేదికలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 2025--26 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా నిధులను దక్కించుకున్న స్టార్టప్‌లపరంగా అంతర్జాతీయంగా అమెరికా, బ్రిటన్, చైనా తర్వాత భారత్ నాలుగో స్థానంలో నిల్చింది. జర్మనీ, ఫ్రాన్స్‌కన్నా ముందుంది. తాజా గణాంకాల ప్రకారం సీడ్ స్థాయి స్టార్టప్‌లలో పెట్టుబడులు 1.5 బిలియన్ డాలర్ల నుంచి 15 శాతం క్షీణించి 1.3 బిలియన్ డాలర్లకు తగ్గాయి. వ్యాపారాలను విస్తరించే ప్రణాళికల్లో ఉన్న ఎర్లీ స్టేజ్ అంకురాల్లోకి ఫండింగ్ 3.6 బిలియన్ డాలర్ల నుంచి 33 శాతం ఎగిసి 4.8 డాలర్లకు పెరిగింది. లేట్ స్టేజ్ స్టార్టప్‌లకు నిధులు 9.2 బిలియన్ డాలర్ల నుంచి 38 శాతం క్షీణించి 5.6 బిలియన్ డాలర్లకు పడిపోయాయి.

### నివేదికలో మరిన్ని వివరాలు..

2025--26లో 100 మిలియన్ డాలర్ల పైబడిన ఫండింగ్ లావాదేవీలు 13 నమోదయ్యాయి. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో ఇవి 23గా, 2023--24లో 13గా నమోదయ్యాయి. నిధులను ఆకర్షించడంలో ఫిన్‌టెక్, రిటైల్ టాప్ రంగాలుగా నిల్చాయి. ప్రధానంగా ఎంటర్‌ప్రైజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్స్, ఫిన్‌టెక్ కంపెనీలకు భారీ స్థాయిలో నిధులను లభించాయి. నెక్స్‌ట్రాలోకి 710 మిలియన్ డాలర్ల పీఈ పెట్టుబడులు, నెయిసాలోకి 600 మిలియన్ డాలర్లు, ఐనాక్స్ క్లీన్ ఎనర్జీలోకి 344 మిలియన్ డాలర్లు వచ్చాయి. ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్స్‌లోకి దాదాపు అంతక్రితం ఆర్థిక సంవత్సరం స్థాయిలోనే 3.6 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఫిన్‌టెక్ సంస్థలు 14 శాతం అధికంగా 2.4 బిలియన్ డాలర్లు దక్కించుకున్నాయి. రిటైల్ స్టార్టప్‌లలోకి పెట్టుబడులు 32 శాతం క్షీణించి 3.5 బిలియన్ డాలర్ల నుంచి 2.4 బిలియన్ డాలర్లకు తగ్గాయి. ఐపీవోలపరంగా టెక్ సంస్థల ఇష్యూలు 52 శాతం పెరిగి 47కి చేరాయి. లెన్స్‌కార్ట్, గ్రో, మీషోలాంటి బడా ఐపీవోలు వీటిలో ఉన్నాయి. 2024--25లో 4 అంకురాలు యూనికార్న్ హోదా (1 బిలియన్ డాలర్ల పైగా వేల్యుయేషన్) దక్కించుకోగా, 2025--26లో ఇది 50 శాతం పెరిగి 6 స్టార్టప్‌లకు చేరింది.

## ఉత్తమ ప్రదర్శన కనబరిచిన కేజీబీవీ విద్యార్థులు.

- ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ఫలితాలు.

- 987 మార్కులతో కళాశాల టాపర్గా నిలిచిన సెకండ్ ఇయర్ విద్యార్థినీ కీర్తన.

- 482 మార్కులతో కళాశాల టాఫర్గా నిలిచిన ఫస్ట్ ఇయర్ విద్యార్థినీ భార్గవి.




లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండలం మారేపల్లి గేటు సమీపంలో గల కేజీబీవీ కళాశాల విద్యార్థినిలు ఆదివారం వెలువడిన ఫలితాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి అందరి దృష్టిని ఆకర్షించారు. సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన ఈ బాలికలు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలను సాధించారు. దీంట్లో భాగంగా ఎస్. జ్యోతి ఫస్ట్ ఇయర్ (సీఈసీ) లో మొత్తం 500 మార్కులకు గాను 465 మార్కులు సాధించారు. అదేవిధంగా మమత 455 మార్కులు, ఎం పి హెచ్ పి ఫస్ట్ ఇయర్ విద్యార్థిని భార్గవి 500 మార్కులకు గాను 482 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచింది. ఈ క్రమంలో సెకండ్ టాఫర్గా మాధురి నిలిచారు. ఇదిలా ఉంటే గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలు విశేషంగా రాణించడం గమనార్హం.ఉపాధ్యాయులు అందించిన సూచనలను పాటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను రెండు చేతుల అందిపుచ్చుకొని విద్యార్థినుల కృషి విజయానికి కారణమయ్యాయి. ఉత్తమ ఫలితాల పట్ల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, "మా పిల్లలు ఇంతటి ఫలితాలు సాధించడం గర్వకారణం" అని తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి ఇద్దరు వ్యక్తులు మృతి.



లోకల్ గైడ్/కొట్పల్లి:మండలంలోని నాసాన్‌పల్లి చెరువులో చేపల వేటకు వెళ్లిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషాద ఘటన కొట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి..బర్వాద్ గ్రామానికి చెందిన చాకలి మల్లయ్య, దోమ పాండు,చేపలు పట్టడానికి చెరువుకు వెళ్లగా, అనుమానాస్పద పరిస్థితుల్లో నీటిలో మునిగి మృతి చెందారు.చెరువులో ఇద్దరి మృతదేహాలు కనిపించడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. కొందరు రైతులు చెరువులో విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేసి నీటిని పంటపోలాలకు తరలిస్తున్న నేపథ్యంలో, విద్యుత్ షాక్‌కు గురై ఉండవచ్చని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## తోర్మామిడిలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం.



లోకల్ గైడ్/బంట్వారం మండలం తోర్మామిడి గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.10 లక్షల వ్యయంతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం సర్పంచ్ సంజీవయ్య, ఉప సర్పంచ్ స్వప్న ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామానికి రూ.10 లక్షలు మంజూరు చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థినుల ప్రభంజనం

హర్షం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపల్ టి సంగీత సిబ్బంది



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో అశ్వారావుపేటలోని తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు రికార్డు స్థాయి మార్కులతో సంచలనం సృష్టించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలను సాధించి, రాష్ట్ర స్థాయి ర్యాంకులతో తమ ప్రతిభను చాటుకున్నారు.రాష్ట్ర స్థాయిలో మెరిసిన ఆణిముత్యాలుఈ ఫలితాల్లో కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి కళాశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు:ఎస్. ఉష బైపిసి ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి 4వ ర్యాంకును కైవసం చేసుకుంది. ఆర్. అపర్ణ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి 6వ ర్యాంకును దక్కించుకుంది.విభాగాల వారీగా టాపర్లుద్వితీయ మరియు ప్రథమ సంవత్సరం విద్యార్థినులు పోటాపోటీగా మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో అపర్ణ (991) ప్రథమ స్థానంలో నిలవగా, వి. శ్రావ్య (983) ద్వితీయ స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం బైపిసి లో ఉష (992) ప్రథమ స్థానంలో నిలవగా, పి. వాణి (985) ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎం. సంజన (461/470) ప్రథమ, ఆర్. నవ్య (458/470) ద్వితీయ స్థానం సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో ఎం. వర్షిత (436/440) ప్రథమ, బి. షైమని (420/440) ద్వితీయ స్థానంలో నిలిచారు.మెరుగైన ఉత్తీర్ణత శాతం మొత్తం ఫలితాలను విశ్లేషిస్తే, ద్వితీయ సంవత్సరంలో 92 శాతం, ప్రథమ సంవత్సరంలో 82 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో 18 మంది విద్యార్థినులు 900 పైచిలుకు మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరంలో 21 మంది విద్యార్థులు 400 పైచిలుకు మార్కులు సాధించడం విశేషం.అభినందనల జల్లువిద్యార్థినుల అద్భుత ప్రతిభపై పట్టణ ప్రముఖులు, విద్యావేత్తలు ప్రశంసలు కురిపిస్తున్నారు. కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల విజయానికి నిరంతరం కృషి చేసిన ప్రిన్సిపాల్ టి. సంగీత ను, అధ్యాపక బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి.




## అంగరంగ వైభవంగా రథోత్సవ వేడుక.

- జాతరలో పోటెత్తిన భక్తులు.

- కన్నుల పండుగగా కలశ దారణ

స్వామివారిని దర్శించుకున్న అధికారులు, నాయకులు.

- పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య రతోత్సవ వేడుక.




లోకల్ గైడ్/ తాండూర్:తాండూరు పట్టణంలోని భావిగి భద్రేశ్వర దేవాలయ పరిసర ప్రాంతం భక్తజన సంద్రంగా మారింది. జాతర ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన రథోత్సవ వేడుకలు శనివారం అంగరంగా వైభవంగా కొనసాగింది. దేవాలయ ఈఓ శేఖర్ గౌడ్, జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మేడి మహేష్, కమిటీసభ్యుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి రథోత్సవానికి కుంబంను అలంకరిం చారు. సాయంత్రం రథోత్సవంపై కలశధారణ చేశారు. అంతకుముందు స్వామివారి పల్లకి సేవ పురవీదుల్లో ఊరేగింపు శోబాయామానంగా కొనసాగింది. జాతర ఉత్సవాల సందర్భంగా తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య దేవాలయంలో భద్రేశ్వర స్వామినిదర్శించుకున్నారు. ఆయనతో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా స్వామి వారికి పూజలు నిర్వహించారు. స్వామి వారికి పూజల అనంతరం రథోత్సవ వేడుకల ఏర్పాట్ల ను పరిశీలించారు. సాయంత్రం వేళ రథోత్సవానికి సంప్రదాయాలను పాటిస్తూ కలశ దారణ కార్యక్రమం నిర్వహించారు. వేద మంత్రోచ్చరణల మధ్య రథోత్సవంపైకి కలశదారణ చేశారు. ఈ మహద్ఘటాన్ని తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. మరోవైపు జాతరలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సలతో పాటు సుమారు 200 మంది సిబ్బందితో బందోబస్తు, సీసీ కెమెరాలతో నిఘా చర్యలు చేపట్టారు. రాత్రి వేళ భావిగి భద్రేశ్వర రథోత్సవ ఊరేగింపు కొనసాగింది.కలశ పూజలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. దేవాలయంలో స్వామి వారిని దర్శిం చుకుని కలశ పూజకు హాజరయ్యారు. దేవాలయ కమిటి, భక్తులు, నేతలతో కలిసి కలశ పూజలు చేశారు. ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, పలువురు నేతలు, అధికారులు కూడా వేడుకలో పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో తొర్రూరు విద్యార్థి గడల రాంచరణ్ కు రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు



తొర్రూరు(లోకల్ గైడ్ ) ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్ష ఫలితాల్లో తొర్రూరు కు చెందిన గడల రామ్ చరణ్ బైపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో నాలుగవ ర్యాంకు సాధించాడు. హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రామ్ చరణ్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాల్లో బైపీసీ విభాగంలో మొత్తం 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బైపీసీ విభాగంలో నాలుగవ ర్యాంకు దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో గడల రామ్ చరణ్ 470 మార్కులకు గాను 438 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఇంటర్ ఫలితాల్లో హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయ దుందుభి మోగించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎం అంజలి అనే విద్యార్థిని 994 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే జి కీర్తన అనే విద్యార్థిని 991 మార్కులు సాధించింది. ఇంటర్ పదవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఏ శ్రావణి అనే విద్యార్థిని 466 మార్కులు, వి తిరుపతి అనే విద్యార్థి 465 మార్కులు, ఈ తరుణ్ అనే విద్యార్థి 461 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం ప్రతిభ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కెఎల్ఎన్ ఆచార్య, కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభ కళాశాల ప్రత్యేకతను మరోసారి విద్యాలోకానికి చాటిచెప్పిన తమ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 12.( లోకల్ గైడ్).ఇంటర్ ఫలితాలలో నల్గొండ పట్టణానికి చెందిన శ్రీ వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలోఏం దివ్యా 993, బి .మీనాక్షి 981, సెకండ్ ఇయర్ బైపిసి విభాగంలో ఎం రేణుక 980,టి. వైష్ణవి 977, ఇంటర్ ధర్మ సంవత్సరం ఎంపీసీ విభాగంలో పి. క్రాంతి శ్రీ 465, ఎం .శివాని 464, పి. ప్రణీత 461, ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో కే .నవ్య 430, డి .నమీ నిరూపమా నా 427 మార్కులు సాధించారు అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ తోట శ్రీనివాసరావు ఆధ్యాత్మిక బృందం రఘు సైదులు కృష్ణ రాంబాబు రామలింగయ్య సన్మానించారు. ఇంతటి ఘనవిజయం సాధించడానికి విచ్చేసిన అధ్యాపక బృందానికి విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు యాజమాన్యం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి నీ బూత్ స్థాయి నుంచి పటిష్టం చేయాలి

రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ



నారాయణపేట ఏప్రిల్ 12.( లోకల్ గైడ్):బిజెపిని బూత్ స్థాయి నుండి పటిష్టం చేయాలని బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయి ప్రజలకు అందేలా పని చేసి రాష్ట్రంలో బిజెపి అధికారమే లక్ష్యంగా పని చేయాలని పిలుపు నిచ్చారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో పండిత్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ మహా ప్రశిక్షణ అభియాన్ 2026 నా రెండు రోజుల కార్యశాల సమావేశం జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ గారి ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పగడకుల శ్రీనివాస్, ముఖ్య వక్తలు, మున్సిపల్ చైర్మన్ శ్వేతా యాదవ్ , వైస్ ఛైర్మన్ మంజులా జి ఆర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి , పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, సర్పంచ్, ఉపసర్పంచ్, రాష్ట్ర, జిల్లా, నాయకులు, బూత్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఇంటర్ ఫలితాల్లో ప్రగతి ప్రభంజనం.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 12.( లోకల్ గైడ్)ఆదివారం నాడు ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో పట్టణంలోని ప్రగతి కాలేజీ ప్రభంజనం సృష్టించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను పిచన్విత 994 ఎం శ్రీవల్లి 994 ఎం శ్రీ సాయి తులసి 993 ఎం శృతి 993 ఎస్ దుర్గాభవాని 993 ఎస్ మునిదీప్ 993 బి రవిత్రనేని 993 బి కాంచన 993 ఇదేవిధంగా 26 మంది విద్యార్థులు 991 మార్కులు 30 మంది విద్యార్థులు 990 మార్కులు సాధించారు బైపిసి విభాగంలో శివాని 993 ఎం అక్షిత 991 సాధించారు అలాగే మొదటి సంవత్సరంలో ఎంపీ సీబీ భాగంలో 470 మార్కులకు గాను సిహెచ్ హరీష్ 468 ఎం చరన్ 468 ఆర్ శృతి 468 పి శ్రీనిధి 428 బి చరణ్ 468 ఈ గీతిక 468 ఎం కీర్తి 468 మేఘన 468 స్నేహ 468 తేజశ్రీ 468 భవాని 468 మార్కులతో రాక్షస్థాయిలో ప్రథమ శ్రేణిలో నిలిచారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ చందా కృష్ణమూర్తి డైరెక్టర్లు నరేందర్ బాబు శశిధర్ రావు చందా శ్రీనివాస్ పైల రమేష్ రెడ్డి అధ్యాపక బృందం అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో వికేడివిఎస్ రాజు జూనియర్ కళాశాల విజయదుందుభి

.... ప్రిన్సిపాల్ వెలుగోటి శేషుబాబు




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో అశ్వారావుపేటలోని ప్రఖ్యాత వి.కె.డి.వి.ఎస్ రాజు జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి ర్యాంకులతో కళాశాల కీర్తిని మరోసారి చాటిచెప్పారు. నాణ్యమైన విద్యతో పాటు అత్యంత క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన ఈ కళాశాల, ఈ ఏడాది ఫలితాల్లోనూ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది.రాష్ట్ర స్థాయిలో మెరిసిన మేటి విద్యార్థులుద్వితీయ మరియు ప్రథమ సంవత్సరం ఫలితాల్లో విద్యార్థులు రికార్డు స్థాయి మార్కులతో సంచలనం సృష్టించారు:ద్వితీయ సంవత్సరంలోతోట గీతాంజలి ఎంపీసీ 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించి అత్యున్నత ప్రతిభ కనబరిచింది. బెండలం సాయి శరణ్య ఎంపీసీ లో 993 మార్కులతో విజయకేతనం ఎగురవేసింది. అజ్మీర రజిత బైపీసీలో 993 మార్కులతో సత్తా చాటింది. మట్టే శుభశ్రీ నిష్మిత బైపీసీలో 993 మార్కులు సాధించి కళాశాల పేరును నిలబెట్టింది.ప్రథమ సంవత్సరంలో శెట్టిపల్లి మోక్షిత ఎంపీసీలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. మల్లిశెట్టి ధన తేజశ్రీ బైపీసీలో 440 మార్కులకు గాను 438 మార్కులతో టాపర్‌గా నిలిచింది.అభినందనల జల్లుఈ అద్భుత విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ వెలుగోటి శేషుబాబు గారు స్పందిస్తూ విద్యార్థుల కఠోర శ్రమ, అధ్యాపకుల అంకితభావం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఉన్నతమైన బోధనా పద్ధతులతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ప్రిన్సిపాల్ శేషుబాబును, అధ్యాపక బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు మరియు విద్యావేత్తలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. అశ్వారావుపేటలో విద్యారంగంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును వి.కె.డి.వి.ఎస్ రాజు జూనియర్ కళాశాల మరోసారి సుస్థిరం చేసుకుంది.

## బొడ్రాయి, ముత్యాలమ్మ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ హీరాలాల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 12 : కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామం డీ బీ సెంటర్ ఏరియా లోని బొడ్రాయి 3 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమం లో భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు , ప్రతి పనిలో అందరికి విజయం చేకూర్చేలా , అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు వీ. గాంధీ , జర్పుల సంధ్య , సందీప్ , గిరిప్రసాద్ , వీరన్న , నాగేష్ , ధగడ్ సాయి ,రవి , కళ్యాణ్ , మహిళలు తార , అరుణ , హిరణి , తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల కొత్తగడి విద్యార్థినుల ప్రభంజనం

హర్షం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపల్ సాయిలత సిబ్బంది




వికారాబాద్ లోకల్ గైడ్ :ఇంటర్మీడియట్ ఫలితాల్లో వికారాబాద్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల కొత్తగడి విద్యార్థినులు రికార్డు స్థాయి మార్కులతో సంచలనం సృష్టించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలను సాధించి, రాష్ట్ర స్థాయి ర్యాంకులతో తమ ప్రతిభను చాటుకున్నారు.జిల్లా స్థాయిలో మెరిసిన ఆణిముత్యాలుఈ ఫలితాల్లో కళాశాలకు చెందిన విద్యార్థినులు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి కళాశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేశారు:స్పందన ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించి జిల్లా సిహెచ్ వాసవి బైపిసి 984, స్థాయి ర్యాంకును కైవసం నవనీత ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు గాను 973 మార్కులు సాధించి, జిల్లా స్థాయి ర్యాంకును దక్కించుకుంది.అభినందనల జల్లువిద్యార్థినుల అద్భుత ప్రతిభపై పట్టణ ప్రముఖులు, విద్యావేత్తలు ప్రశంసలు కురిపిస్తున్నారు. కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల విజయానికి నిరంతరం కృషి చేసిన ప్రిన్సిపాల్ సాయిలత ను,అధ్యాపక బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\